Registered No 1118

విడివ 6 అణా

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 28 ☆ మదరాసు 18-11-41 మంగళవారము MADRAS, TUESDAY NOVEMBER 18 1941 ★ No. 226

315142

బ్లడ్ - విటా

శ్రేష్ఠమైన టానిక్
రక్తము శుద్ధపరచును



వెలలు:
8 ఔన్సులబుడ్డి రూ. 1-8-0
16 ఔన్సుల బుడ్డి రూ. 2-12-0

అధ్యక్ష మధురబాబూస్
మెడికల్ రీసర్చి లేబొరేటరీ,
పి. 28, సెంట్రల్ అవెన్యూ,
కలకత్తా.

కెమిస్టులు, డ్రగ్గిస్టు లందరివద్దను దొరకును.
మద్రాసు ప్రెసిడెన్సీ, హైదరాబాదు, మైసూరు, తిరువాన్కూరు, కొచ్చిన్, పుదుక్కోట, స్వదేశ సంస్థానములను, సోల్ రిప్రజంటేటివ్‌లు.
కె. రాంసన్ అండ్ కో., (1916), మద్రాసు.
పోస్టు బాక్సు నెం. 535, మద్రాసు.
సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
ది సౌత్ ఇండియా కార్పొరేషన్, (మద్రాసు), లిమిటెడ్.
80, కాంబుదాస్ స్ట్రీట్, మద్రాసు.

బహిష్టు వికారణమువల్ల నైన ఆగిపోయిన గర్భము మున్నగువాటికి "ఋతుప్రవర్తిని" గవర్నమెంటు రిజిస్టర్డు, నిరపాయకరమైనది, ఒకరోజులో చక్కపరచును, రు. 2/- "వర్షిణి" సంతానసిద్ధికొరకు తొలిచూలి కొరకు వాడ రు. 1/8-. శాశ్వతమునకు రు. 3/- Kaviraj R. N. Chakravarty, 24, Debendra Ghosh Road. Bhowanipore. Calcutta, Phone South 308

WANTED

WANTED 30 PAID AGENTS throughout Ongole, Kandukoor and Kanigiri Taluks, on Rs. 30-2½-50 under our Branch Manager Mr. A. Suryanarayana Sarma, Valluru Village, Valluru B. P. O. Ongole Taluk, Guntur Dist. Apply to the Indian Investment Trust Limited, Ottapalam.

అద్భుతమైన 2 వ వారము
శ్రీదుర్గాకళామందిరము
బెజవాడ.
13-11-41 గురువారం
మొదలు

కస్తూరీవారి కొత్త తెలుగు టాకీ
అపవాదు
"రాజ్యం". మిస్ పూర్ణిమ, ప్రకాశరావు, రఘురామయ్యగారు, నటించిన ఫిల్ము.

ప్రకటన

పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరు తాలూకా నిడదక్కలగ్రామంతాలూకు లోగడ శ్రీ కొవ్వూరి బసిరెడ్డిగారి రైసు మిల్లు అనుపేరుతో వ్యవహరింపబడుచున్న రివిజనుసర్వే జిరాయతీ 286/1 యు 0-43 ట్లు; జిరాయితీ 286/2 యు 1-30 ట్లు; యీనాం 286/3 యు 8-62 ట్లు సదరు మూడుప్రతుల ప్రదేశమున్నూ అందులోగల రైసుమిల్లు, యింజను బాయిలరువగైరా యావత్తు మినహరీయున్ను మరిన్నీ అందులోగల డాబాయిల్లు, ధాన్యపు కొట్లు, యితర అన్నిబాపతుల కట్టడములు, కాంపౌండుగోడ కోళేరుసహాయున్నూ, నా క్లయింటున్నూ ఆరబిల్లి కాపురస్తులున్నూ ప్రస్తుతం బర్మాయిలాకా రంగూనులోనున్న శ్రీ వెలగల ధనరెడ్డిగారు రు 36000/-లకు కొవ్వూరి భాస్కరరెడ్డిగారి భార్య అన్న పూర్ణమ్మగారివల్లనున్నూ, కర్రి కృష్ణారెడ్డి గారి భార్య బుచ్చి శీతయ్యమ్మగారివల్ల నున్నూ ఖరీదుచేసి 2-9-1941 సంవత్సరం తేదీని అగ్రిమెంటును వ్రాయించుకుని క్రియాస్తిని స్వాధీనపరచుకుని క్రియప్రతిఫలం మింజుమలె అగ్రిమెంటు సమయమందు రు 5000 లున్నూ దరిమిలాను రు 21000 లున్ను వెరశి రు 26000 లు చెల్లించియున్నారు. శేషించిన క్రియసొమ్ముకూడా చెల్లించి క్రియ దస్తావేజు వ్రాయించుకొనుచున్నారు కాబట్టి యిందునుగురించి ఎవరికి ఏవిధమగు అక్షేపణలు ఉన్నప్పటికిన్ని యీప్రచురణ తేదీ లగాయతు 10 రోజులలోపుగా నాకు రిజిష్టరీ పోస్టుద్వారా తెలియపరచవలెను. లేనిచో సదరాస్తి నిష్పేచీఆస్తి అని యెంచుకుని నాక్లయింటు క్రియ దస్తావేజును వ్రాయించుకొనుచున్నారు.

బలిజేపల్లి వెంకటసుబ్బారావు,
బి. యే. బి. యల్. ప్లీడరు,
తణుకు, 16-11-41.

సునాయాస వజిల్సు,
నెం. 4, రాజమండ్రి.
గ్యారంటీ!! ప్రత్యేక బహుమానాలు. గ్యారంటీ!!
రు. 65 రుసుమును పంపువారికి రు. 100 గ్యారంటీగా ఇవ్వబడును.
,, 35 ,, ,, ,, 50 ,, ,,
రు 65 లకు 420 అచ్చుహుపస్లు రు 35 లకు 210 అచ్చుహుపస్లు పంపబడును. 20-11-41 ముగింపు తేదీలోగా బాటిని పూరించి పంపవలెను. రుసుమును ముందుగా పంపి మీ పేరును మాపట్ట రిజిష్టరు చేయించుకొనవలెను. ఇవి నాకు గెలిచే 1, 2, 3 తరగతుల వైర్లిలంకూడా యివ్వబడును. ఇవన్నియు 18—11—41 తేదీనుండి ఇవ్వబడును. 3-వ పజిలునందు రు 5280 లను 54 గురికి ప్రత్యేక బహుమానాలు పంపకమాయెను. 7—11—41 తేదీ "ఆంధ్రపత్రిక"ను చూడుడు. త్వరగా రుసుమును పంపుకొనువారి పేర్లు రిజిష్టరుచేసుకోబడును. ఇట్టి గ్యారంటీలాభము మీ కెచ్చటను దొరకదు.
ప్రొప్రైటరు:—సునాయాస వజిల్సు (ఏ. డి.),
మెయిన్‌రోడ్, రాజమండ్రి.

MIRACLES OF MESMERISM
This Introductory Book Sent Free.
It explains the secrets of Mesmerism, Hypnotism, Will-power, Thought-force, etc., and reveals many interesting and amazing facts about these mental sciences, and describes in detail with photographic illustrations how wonderful things can be done with these powers. It also tells you how you can learn these things practically from us by post at very low charges. If you wish to develop your inner powers and influence and control others so as to follow your wishes, or to gain health and happiness, write to-day for this marvellous book now sent FREE.
PROF. M. S. RAO.
Bara Bazaar (31-A), - CALCUTTA.

ఇండియన్ బ్యాంకు,
లిమిటెడ్.
మద్రాసులోను, మద్రాసు రాజధానిలో వున్న వారి బ్రాంచీలయందును, యిప్పుడు యీ క్రింద తెల్పిన వడ్డీ రేట్ల ప్రకారం ఫిక్సెడ్ డిపాజిట్లను తీసుకొనుచున్నారు.
ఒక్క సంవత్సరమునకు... నూటికి సంవత్సరమునకు 2½
రెండుసంవత్సరములకు... నూటికి సంవత్సరమునకు 2¾

Godrej Shaving Cream
గోద్రెజ్
'తాళపుచెవి' మార్కు
టాయిలెట్టు నెంబరు 1, నెంబరు 2, సబ్బులు.
భారతదేశపు అపరిమిత విలువ గల వనమూలిక తైలములచే చేయబడి, శతాబ్దములాదిగా ప్రసిద్ధిచెందిన అమూల్యమయినట్టియు, క్రిమి సంహారకమయినట్టియు, సౌందర్యము నొసగూర్చునట్టియు ఇతర వస్తువులను కలిగియున్నవి. ఎంత కరుకు శరీర చర్మమునకైనా వాటి పరిమళ సౌభాగ్యము గల నురుగు, గులాబి రెక్కల మృదుత్వము నొసగూర్చ గలవు ఈ క్షణమే ఆసబ్బు రుద్దుకొని సౌఖ్యము, ఆనందము ననుభవింపుడు.
గోద్రెజ్ నెం.1, నెం.2, వత్నిసాండల్, లిండా (వేప), ఖస్ (వట్టివేరు), ఫామిలీ, టర్కిష్ బాత్, షేవింగ్ సబ్బు.
నూటికి నూరుపాళ్లు జంతువులక్రొవ్వు లేనిదని, స్వచ్ఛమైన దని గ్యారంటీ ఇయ్యబడ్డది.
శరీరారోగ్యము, సౌందర్యమునకు అనువైన సబ్బు. విలువగల పెద్దబిళ్ల అపరిమితమైన సువాసనగలది.
Godrej శుభదినము మూలధనము మేనేజిమెంటు మనవాళ్లు PRODUCT
గోద్రెజ్ సోప్స్, లిమిటెడ్.
164, బ్రాడ్వే, మద్రాసు.
(బొంబాయి, కలకత్తా, హైదరాబాదు—దక్కను)

'బహుమానపు పెట్టె'

నాలుగు రకరకముల మేలిసబ్బులుగల ఈ బహుమానపు పెట్టె వెల ఒక రూపాయి మాత్రమే. ఈ సబ్బులయొక్క రమ్యమైన రంగులు, ఉత్తేజగుణములు, ఘుమఘుమలాడు సువాసనము బహుమానమిచ్చుటకు మిగుల తగియున్నవి. నేడు మీయింటను మీరే పరీక్షించినూడుడు.

రోజాపుష్పలేహ్యం
మధురమయినది. మలబద్ధము, అజీర్ణము, గర్భవాయువు, మూలవ్యాధి మొలి వాటిని హరించి కాలవిశేచనమును చక్కగా కలిగించును. 15 తులడబ్బి రు 0-10-0 వి.పి. చార్జి రు 0-7-0.
పి. శి. ఏ. అండు కంపెని, No. 2.
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

మీ అదృష్టము
ఏదయినా పుష్పము పేరు, మీపేరు, అడ్రసు వ్రాసి మాకు కార్డుపంపినచో మీకు రాబోవు 12 నెలల ఫలితములను రు 1-9-0 లకు వీ. పి. గా పంపుదుము. అందు వ్యాపారమున లాభనష్టములు, ప్రమోషను, బదిలీ, పుట్టుక, వివాహము, సుఖము, జాడ్యములు, గ్రహపీడనకు చేయవలసిన ప్రతిక్రియలు మొదలైన విషయములుండును. (2-44)
Prof. Bengal Mesmrism House,
(A. P. M.) Jullundur City.

రు. 10,000 బహుమతి
జలంధర్ సిటీలో బంగారం తులము 1-కి రు. 2/8/-
ఎవరైనా సరే ఈ దిగువ వ్రాసేదాన్ని అబద్ధమని రుజువుపరిస్తే వారికి రు. 10,000 లు బహుమతి



ఈ బంగారాన్ని తెప్పించుకొన్నవారు మళ్లీమళ్లీ దీనికోసం వ్రాస్తున్నారు. ప్రియులైన హజారీలాల్ చావ్లాగారు పశాకోటనుంచి వ్రాసినదాన్ని చూడండి:—"మీరు పంపిన 'అమెరికన్ కొత్త బంగారం' పార్శిలు అందినది. ధన్యవాదాలు. అమెరికన్ కొత్త బంగారానికీ అసలు బంగారానికీ లేశమైన భేదం లేకపోవడం చూసి చాలా సంతోషమైంది."
ఈ బంగారాన్ని ఒరపిడి రాతిమీద గీస్తే అసలు బంగారంలాగే గీతపడుతుంది. అసలు బంగారాన్నిలాగే దీన్ని తెగగొట్టవచ్చు, కరిగించవచ్చు, అన్నిరకాల ఆభరణాలనూ దీనితో చేయించుకోవచ్చు. తు॥ 1-కి రు 2-8-0 ఇస్తున్నాము. 3 తు॥ బంగారం రు 7, 6 తు॥ రు 13. 10 తు॥ రు 20 లు. పంపినది పసందు కాకపోతే ఖరీదు వాపసు చేస్తాము. త్వరగా తెప్పించుకొనండి.
ముఖ్యగమనింపు:—3 తులాలుగాని 6 తులాలుగాని తెప్పించుకొనేవారికి పోస్టుఖర్చు ఉచితము. ఒకేసారి 3 తులములు కొనువారు ఒకజత క్రొత్తరకము అమెరికన్ క్రొత్త బంగారము గాజులు, 6 తులాలు కొనువారు ఒకజత క్రొత్తరకము కమ్మలు, 10 తులాలు కొనువారు అందమైన క్రొత్తరకము పతకము ఉచితముగా పొందగలరు. మా హెచ్చరిక ఏమంటే మరో కంపెనీ నకలు బంగారాన్ని తులం రెండురూపాయల చొ॥ అమ్ముతున్నది. కాబట్టి మీరు నకలు బంగారాన్ని కొనవద్దు. అసలైన బంగారంకేవలం మా వద్దనే దొరుకుతుంది. (2-70)
AMERICAN TRADING CO., (4. A. P.) JULLUNDUR CITY.

చెవుడు
"చెవుడు పోగొట్టునది" చెవుడుగాని, చెవికిసంబంధించిన మరి యేజబ్బయినగాని పోగొట్టునట్టి ఒక గొప్ప అద్భుతమైన క్రొత్తమందు. ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిస్సంశయముగాపోవును. చెవిటివారు స్వచ్ఛముగావిందురు. చెవుడు కొంచెమైనను, ఎక్కువగానున్నను, పూర్తి చెవుడైనను, తీరని చెవుడైనను, జ్వరమువలనగాని, నరములబలహీనతవలనగాని గొంతునసవలనగాని, ముక్కుమరియే ఇతర అవయవములవల్ల గాని కలిగిన చెవుడైనను అనుమానము లేకుండ మానును. చీముకారుటకూడ ఆగును. మరియు వినికిడిశక్తి శాశ్వతముగ నుండును. ఈఔషధముచే నేనకు వేలు చెవిటివారు బాగుగా వినగల్గుచున్నారు ధర రు. 5 పోస్టేజి అ. 9.
ఏజంట్లు:—ఆప్పా అండు కంపెనీ, 286, చైనాబజారు రోడ్డు, మద్రాసు.

టెండరు నోటీసులు

కోయంబత్తూరు సెంట్రల్ జైలునకు ముడిప్రత్తిని సరఫరా చేయుటకుగాను, ది 1-12-1941 వ తేదీ ఉదయం 11 గంటల వరకు, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్సు, కథడ్రల్ పోస్టు, మద్రాసు, గారిచే సీలు చేసిన టెండర్లు తీసుకొనబడును.
పూర్తి వివరములకు కోయంబత్తూరు సెంట్రల్ జైలు, సూపరింటెండెంట్ గారి వద్ద రు. 1-0-0కు దొరకు టెండరు ఫారంతో కలిపియున్న టెండరు నోటీసును చూడుడు.

విశాఖపట్టణం జిల్లాబోర్డు (దక్షిణం)
తాలూకు 1942-43 సంవత్సరపు మెయిన్ టెనెన్సు పనులకు రిజిష్టర్డు కంట్రాక్టర్లవద్దనుండి యీక్రింది సంతకముచేసినవారిచే సీల్డు టెండర్లు 15-12-1941 వ తేదీ సాయంత్రము గం. 2 వరకు తీసుకొనబడి వెంటనే తెరవబడును. ఇతర వివరములు, టెండరు డాక్యుమెంట్లు యీక్రింది చిరునామాకు వ్రాసుకొని గాని లేక స్వయముగా వచ్చిగాని తీసికొనవచ్చును.
జిల్లాబోర్డు ఇంజనీరు,
విశాఖపట్టణము (దక్షిణము)
మహారాణి పేటపోస్టు, విశాఖపట్టణంజిల్లా.

నోటీసులు

O. P. No. 47 of 1941
చంద్రగిరితాలూకా మామిడిమానిగెడ్డలోనుండి చనిపోయిన పొన్నగంటి వెంకటయ్యనాయ్డు ఎస్టేటువార్సు సర్టిఫికెట్టువిషయము.
మనువుదార్లు:—1. పొన్నగంటి లక్ష్మమ్మ (మరణించినవాని భార్య), 2. పొన్నగంటి కృష్ణయ్యనాయుడు, 3. పొన్నగంటి రంగయ్యనాయుడు, 4. పొన్నగంటి వెంకట్రామానాయుడు, (వీర్లు మరణించినవాని కుమారులు మైనర్లు.) మైనర్లయిన 2, 3, 4 మనువుదార్లకు గార్డియన్ తల్లి లక్ష్మమ్మ 1 కటో మనువుదారు.

చనిపోయిన పై వెంకటయ్యనాయ్డు పేరటయున్న ఓరియంటల్ లైఫ్ ఇన్సూరెన్సు పాలిసి నెంబరు 495354, మొత్తం రూ 4,338-11-0 లును రాబట్టుటకై తమకు వార్సుసర్టిఫికేట్టు యిప్పించవలెనని కోరుచు పై మనువుదార్లు మనవు దాఖలు చేసియున్నారు.
సదరుమనువు 4-12-41 తేదీకి విచారణకు బాయిదా వేయబడియున్నది. ఆక్షేపణలున్న వారు ఆదినము హాజరై తెలుపుకోవచ్చును.
చిత్తూరు 17-11-41 } వి. వెంకటసుబ్బయ్య, మనువుదార్ల అడ్వొకేటు.

మద్రాసు హైకోర్టు ఆఫ్ జూడికేచరు
పెట్టమెంటరీ & ఇన్ పెస్టేట్ జూరిస్‌డిక్షన్.
ఒ. పి. నెం. 207 ఆఫ్ 1941
చనిపోయిన శ్రీ పుష్పవతి అలకనారాయణ గజపతిరాజు, రాజా ఆఫ్ విజయనగరం విల్లు విషయములో.
పిటీషనరు:—యం. అప్పల నరసాయమ్మ
ఇందు మూలముగా తెలియపర్చడమేమన, మద్రాసులో ది 25-10-1937 తేదీన మరణించిన, విజయనగరం రాజా, శ్రీ పుష్పవతి అలకనారాయణ గజపతిరాజ్ గారి ఆస్తులు, వసూలు కావలసిన బాకీలకు సంబంధించిన 14-10-1937 వ తేదీ నాటి విల్లునామాతో లెటర్సు ఆఫ్ అడ్మినిస్ట్రేషన్, సదరు విల్లునందు పేర్కొనబడిన, లెగటీయగు విజయనగరం, మరాఫ్‌ఖానా వారి వీధియందు నివసించు యం. అప్పల నరసాయమ్మకు, మంజూరి చేయవలసినదిగా కోరుచు మద్రాసులో హిజ్ మెజస్టీస్ హైకోర్టు ఆఫ్ జూడికేచరునందు దరఖాస్తు చేసుకొనబడినది.
మద్రాసు రాజధానిలో ఆస్తుల మొత్తము విలువ రూ. 38,48,605/-లు గాను నికరం విలువ రూ. 16,48, 146/-లుగాను ప్రమాణపూర్వకముగా తెలుపబడినది.
1941 సం॥ అక్టోబరు 10-వ తేదీ.
(సం) యస్. సూర్యప్రకాశం,
పిటీషనరు తరఫు అడ్వొకేటు.

కనబడుట లేదు



28 సంవత్సరముల వయస్సుగల మఖన్‌లాల్ పాల్‌చౌదరి అనునతడు మతి స్థిమితము లేక గత ఆగస్టు 6 వ తేదీనుండి కనబడుటలేదు. సుందరవదనము, పొట్టి, చామనచాయ, నుదురునకు యిరుపార్శ్వముల బట్టతలకలదు. క్రిందివరుస ముందుదౌడమద్ద నాల్గుపళ్లు వూడినవి. ఎవరైనను, వానిని నా కప్పగించుటకు తోడ్పడినచో రూ. 100/- (వందరూపాయలు) బహుమాన మొసంగుదును.
జదునాథ్ పాల్‌చౌదరి,
21, బనమాలి సర్కార్ వీధి,
హాట్‌ఖోలాపోస్టు, కలకత్తా.

కావలెను

సరియైన అర్హతలు కలిగి, ముఖ్యముగా బౌన్ ప్లాస్టింగ్ పనియందు లోగడ అనుభవము పొందియున్నవారినుండి నెలకు రు 50/-లు, ప్రయాణపు అలవెన్సుక్రింద రు 3/-ల స్కేలుమీద ఒక బౌన్‌ప్లాస్టింగ్ ఇన్‌స్పెక్టరు, నెలకు రు 40/-ల మీద ఒక సర్వేయరు ఉద్యోగములకు 30-11-41 లోగా దరఖాస్తులు కోరబడుచున్నవి. ఉద్యోగముల కాలపరిమితి ఒక సంవత్సరము. తరువాతగూడ నిలిచియుండుటకు అవకాశము కలదు. వివరములకు
పి. పిచ్చిరెడ్డి,
మేనేజరు, అనంతపూరు మునిసిపాలిటీ.

అప్రెంటిసెస్‌గా తర్ఫీదుబొంది తరువాత మా వరుక్షాపులలో సేవ్వరులైనవారుగా చేర్చుకొనబడుటకు, మెట్రిక్యులేషన్ విద్యాప్రమాణము కల్గియున్న 16, 20 యేండ్ల మధ్య వయస్కులగు యువకులవద్దనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. కమ్మరులు మొదలగు వృత్తికులయువారైనచో, పైన తెలిపిన విద్యాప్రమాణనియమము సడలింపబడును. పేరు, విలాసము, జననతేదీ, కులము, జనరల్ అండ్ టెక్నికల్ క్వాలిఫికేషనులు, ఉన్నయెడల లోగడ అనుభవము మొదలగు వివరములు తెలుపుచు, సిండియా స్టీం నావిగేషన్ కంపెనీ లిమిటెడ్, షిప్ యార్డులఆఫీసు, విశాఖపట్టణమునకు, స్వహస్తముతో వ్రాసి దరఖాస్తులు పంపుకొనవలెను.

ఆర్షరసాయనశాల
ముక్త్యాల (కృష్ణా)
మాప్రసిద్ధౌషధములనుఒకసారివాడిచూడుడు:
1. అభ్రకభస్మము(అమృతమువంటిది)
2. వసంతకుసుమాకరము (ప్రమేహములకు పెన్నిధి)
3. మహాసూతికాభరణము (బాలింతలకు పరమౌషధము)
4. సువర్ణ సుందరరసము (స్వప్నమేహములకు సంజీవి)
5. క్షీరబలాతైలము (వాతరోగములకు వజ్రాయుధము)
6. మహా సూర్యావర్తి (పైత్యరోగాలను పారదోలును)
ఇంకా సమస్తాయుర్వేదౌషధములు దొరుకును. స్వయముగా వచ్చిగాని, ఉత్తరప్రత్యుత్తరములద్వారాగాని సలహా పొందవచ్చును.
Consutting Physician:—
ఆయుర్వేదభూషణ నెం. 6.
వేటూరి శంకరశాస్త్రి, ఎ.ఎం.ఎ.సి.

జ్వరమునకు కార్బిస్ పేను మిక్చర్ తప్పకుండా
వావా అండ్ కో., పి. టి. మద్రాసు

సవపురాణము పాలకురికి సోమనాథ కవి రచించిన ద్విపదకావ్యము. వేటూరి ప్రభాకరశాస్త్రిగారు రచించిన చక్కని, విపులమయిన పీఠికతో సహితము.
వెల 2-8-0.
ఆంధ్రగ్రంథమాల, 7, తంబు శెట్టివీధి, మద్రాసు.

పంచాయితీ అడవుల అభివృద్ధి

—(o)—

స్థాయిసంఘ నిర్మాణ సూచన

చిత్తూరుజిల్లా ఫారెస్టు పంచాయితి ప్రసిడెంట్ల మహాసభ తీర్మానములు

(స్వకీయవిలేఖరి)

చిత్తూరు, నవంబరు 16:—

నిన్నటి మధ్యాహ్నము బంగారీ జమీందారీపాఠశాల కట్టడమునందు జిల్లాకలెక్టరు ఖాన్ బహదూరు, జావాద్ హుస్సేన్ బాస్, అట్లాగారి యాజమాన్యమున పైసభ సమావేశమైనది.

ఆసభలో సుమారు ఏబదిమందికి ఫారస్టు పంచాయితీ ప్రసిడెంట్లు హాజరై యుండిరి.

ఉదయము 8 గంటలకు ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ పొలకల రామచంద్రారెడ్డిగారి యధ్యక్షతక్రింద వివయనిర్ణయసభ జరిగినది.

అప్పుడు శ్రీ సి. ఆర్. పార్థసారథి అయ్యంగారు ప్రభృతులున్ను వచ్చియుండిరి.

వివయనిర్ణయ సభలో ఫారస్టు పంచాయితీ డిప్యూటీ తాహశీల్దారుగారు, శ్రీ జగన్నాథాచారిగారు బహిరంగసభలో సంగీకరింపబడవలసిన చిత్తు తీర్మానముల సభ్యుల ఆమోదమునకై వివరించి చెప్పిరి. చిత్తుతీర్మానముల నన్నింటిని సభ్యు లంగీకరించిరి.

మధ్యాహ్న భోజనానంతరము బహిరంగ సభకూడినది.

దైవప్రార్థనానంతరము, మాకేర్ల రామకృష్ణారెడ్డిగారు ప్రెసిడెంట్ల తరఫున సభలో హాజరైన వారినెల్లరినితన మాటలతో నాహ్వానించిరి.

సిమ్మట అధ్యక్షులు జవాన్ హుస్సేన్ గారు తన్ను సభాధ్యక్షులుగా నుండి కార్యములను జరుపకోరినందుల కెంతయు వందనముల తెల్పుచు, ప్రపంచమునంతకునభయావహమగు యుద్ధ పరిస్థితులలోకూడా మీరెల్లరొకరొకరు చేరి కొరతలను దెల్పు కొనుటకు కిక్కిలి సంతోషకరముగా నున్నదనియు, ప్రజాస్వాతంత్ర్యమును జేకూర్చు నిట్టి సంస్థ నెట్టి కలతలన్ను లేక ఐకమత్యముతో పాలనము జరుపవలెననియు, ప్రసిడెంట్లు అడిగిన విషయములన్నియు చాలవరకు న్యాయబద్ధములుగా నున్నవనియు, నిట్టికొరతలనదీర్చుటకు తానున్ను శక్తికొలది పాటుపడెదననిన్ని చెప్పిరి.

అనంతరము, జిల్లాఫారెస్టుఆఫీసరుమిస్టర్ మిన్చల్ గారు పంచాయితీ అడవులను సశాస్త్రవృద్ధికి దెచ్చుటకు సూచనల కొన్నిటినిచ్చు ప్రసిడెంట్లు అడిగిన యంశములు చాలవరకు న్యాయమైనవనితెల్పియా కోర్కెలనుఫలవంతములుగా జేయుటకు తానున్ను ప్రయత్నించెదనని చెప్పిరి.

తరువాత వివయనిర్ణయసభలో సంగీకరింపబడిన చిత్తు తీర్మానములను సభ్యుల అంగీకారమునకై చిత్తూరుపంచాయితీ ప్రసిడెంటు శ్రీ కృష్ణారెడ్డిగారు జదివిరి. తీర్మానము లెల్ల ఏకాభిప్రాయముతో సంగీకరింపబడినవి.

కడపట,ఛాయాపటమును తీయుటతోను, అల్పాహార విందుతోన్ను సమావేశము పూర్తి కాబడినది.

తీర్మానములు

1. పంచాయితీలయొక్క అగ్రిమెంట్లలో నమూదుపరచి యుండు యూనిట్ల సంఖ్య కన్నను కొన్ని పంచాయితీలలో చాలా తక్కువ యూనిట్లకు పర్మిట్లు అమ్ముడుపోవుచున్నవి. అధికారులు ఆయా పంచాయితీ లేఖలు తనికీ చూచి సరాసరికి సంవత్సరమునకు ప్రతి పంచాయితీలోను అమ్ముడుపోవు యూనిట్ల నుద్దేశించి వాటి నిర్ణీత యూనిట్ల సంఖ్యను నిశ్చయించి నియమిత యూనిట్ల ననుసరించి పంచాయితీల శిస్తులు తగ్గించవలయును.

2. పంచాయితీ అడవులలో ముండ్లచీపి, ముండ్లచెట్లు వగైరాలు దట్టముగా బలిసి పశువులు ప్రవేశించుటకు కూడా అడ్డమై పచ్చిక బయళ్ళంతయు తామే ఆక్రమించుకొని యున్నవి. ఇదియు గాక, వుపయోగకరములగు వృద్ధికాగల చెట్లపైనయివి దట్టముగా ప్రాకివటి అభివృద్ధికి పనికి కలిగించుచున్నది. ఇట్టి చీకి ముండ్ల పొదలన్ను, పంచాయితీ అడవికి గాని ప్రజలకు గాని సర్కారుకు గాని యేవిధమైన మేలుగాని, లాభముగాని లేదు. యీ నిరుపయోగములైన ముండ్ల చెట్లను నశింపచేసినకాని అడవుల వృద్ధి పొందనేరవు. పశువులకు మేత దొరకనేరదు. పంచాయితీలలో మేత యూనిట్ల సంఖ్య క్రమేణ తగ్గుచున్ను యిదియే ప్రబల కారణము. పంచాయితీలు వీటిని నిర్మూలించుట అసాధ్యము. వీటిని నిర్మూలించుట సులభసాధ్యమే గాక, పంచాయితీకి వర్తమానముతో కూడుకొన్నదన్ని ఆసనట్టిమార్గము, పర్మిట్లద్వారా పంచాయితీ అడవులలో మేకలను మేపించుట ఒక్కటే.

3. పంచాయితీ అడవులలో బావులు, గుంటలు మొదలగు నీటివసతులకు గాను జరుపబడు పనులు కంట్రాక్టర్ల కివ్వకుండా

నిడదవోలు హైస్కూలు

సెక్షనుల తగ్గింపువల్ల ప్రజలలో అలజడి

నిడదవోలు, నవంబరు 14:—

నిడదవోలుహైస్కూలులోని ఫారములలోని సెక్షనులను పెర్మనెంటుచే యవలసినదని నడిపూడిజిల్లాబోర్డుసమావేశంలో కోరియుండగా ప్రతిఫారములోను ఒక్కొక సెక్షనుమాత్రమే 1942-43 సం॥కుంచి యుండునట్లు నిర్ణయంచేసియుండిరి. ఈనిర్ణయమువల్ల విద్యార్థులకు కలుగుచున్న అపారమగు నష్టమునుగూర్చి జిల్లాబోర్డువారికిని, పశ్చిమగోదావరిజిల్లా విద్యాశాఖాధికారికిని తెలుపుటకుగాను కొలదిరోజులక్రితం నిడదవోలు పేరెంట్సు అసోసియేషనువారు శ్రీ చెరుకుపల్లి సత్యనారాయణగారి అధ్యక్షతక్రింద బోర్డుహైస్కూలులో సమావేశమై తీర్మానములుచేసియుండిరి.

శ్రీ జిల్లాశాఖాధికారిగారియొద్దకు రాయబారము

— ఆ తీర్మానములనుగూర్చి విన్నవించుటకు పేరెంట్సు అసోసియేషన్ పక్షమున కొందరు ప్రముఖులు మొన్నటిదినమున శ్రీ జిల్లావిద్యాశాఖాధికారియొద్దకు రాయబారము వెడలిరి.

నిడదవోలు హైస్కూలుకు పెర్మనెంటు రికగ్నిషన్ యిచ్చుటకు తగిన భవనములు లేవు. కాబట్టి, జిల్లాబోర్డు అధ్యక్షులు యీ సంవత్సరము నూతనభవనములు నిర్మించుటకు హామీనము చేసియున్నారు. కాబట్టి అవి పూర్తిఅయ్యేవరకూ 2 సంవత్సరములకు మాత్రం రికగ్నిషన్ యిచ్చుటకు సిఫార్సు చేసితిమనియు, నిడదవోలంకు కొవ్వూరు సమీపమే కాబట్టి ప్రస్తుతం సెంటరులేకున్నను యిబ్బందిలేదనియు, ఇక, హైస్కూలు ఫారములలోని సెక్షనులను తగ్గించుటలో జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారు తమ సలహాను తీసుకొనలేదనియు, సెక్షనులను తగ్గించుట విషయంలో అనుభవనిత్థములగు యిబ్బందులనేకము కలుగును. కాబట్టి యీ విషయములో తగ్గించుటకు తాము వ్యతిరేకులమనియు సమయంవచ్చినప్పుడీ విషయం గూర్చి తగు చర్య తీసుకొనబడుననియు శ్రీ జిల్లాశాఖాధికారి నుడివిరి.

జిల్లాబోర్డువారు సెక్షనులను తగ్గించుటవల 15 గురు ఉపాధ్యాయులకును, 300 మంది విద్యార్థులకును నష్టం కలుగును. నిడదవోలు హైస్కూలులో తీసివేయదలచిన సెక్షనులకు సంవత్సరం 1 కి రు 2500-0-0 ఖర్చు అగుచున్నది. రాబడి కూడ అంతే. కాబట్టి తీసివేయకపోయినచో బోర్డుకు అంతగా నష్టముండదు. (స్వ. వి.)

యెస్టేట్ల పేరకు పంచాతీములుగానే జరుపునట్లు వుత్తర్వు యిప్పించవలెను.

4. పంచాయితీ అడవులలోని తుమికి ఫలసాయం వగైరాలు చిత్తూరు చంద్రగిరి తాలూకాలలో మొత్తముగా వేలంవేసి, వేలంపైకమును ప్రతిపంచాయితికి విస్తీర్ణమునకనుసరించి పంచిపెట్టుచున్నారు. ఇందువల్ల కొన్ని పంచాయితీలకు విక్రయ ఫలసాయము ననుసరించి న్యాయముగా రావలసిన పైకం రాకపోవుటయు, కొన్నిటికి అకారణమైన లాభమును పొందుటయు ఏర్పడుచున్నది ఇందువల్ల ఇతర తాలూకాలలోవలె వీటిలో. ప్రతి పంచాయితి యొక్క ఫలసాయమును వేరువేరుగా వేలంవేసి ఆయా పంచాయితి వర్తమానమున అయాపంచాయితికి యిచ్చివేయునట్లు వుత్తర్వుచేయవలయును. ఇట్టి వేలములను పంచాయితి ప్రెసిడెంటు అభిప్రాయమునుపొందాయపరచవలయును.

5. అగ్రిమెంట్ల పేరకు ప్రతి పంచాయితీయును, ప్రతి సంవత్సరము కొన్ని చెట్లు క్రొత్తగా నాటవలసినట్లు విధిగా యున్నది. యీ జిల్లాలో అనేక పంచాయితీ అడవులలో నీటివసతులులేవు. అట్టి అడవులలో అగ్రిమెంటులోని నిర్ణయ ప్రకారము చెట్లు నాటి వాటిని పెంచుట అసాధ్యమైయున్నది. అందువల్ల, నీటివసతులు, ప్రతి పంచాయితీకి కిక్కలుగచేయువరకు యీ నిర్బంధ నిర్ణయమును తొలగించవలయును.

6. అడవులలో మేత మోత నిర్ణయము ఉండుటవల్ల పశువుల స్వంతదారులకు చాలా యిబ్బందిగా నున్నది. యీ నిర్ణయమువల్ల అడవి అభివృద్ధికిగాని రైతులకుగాని యే విధమైన అనుకూలమున్నులేదు. కాన యీ నిర్ణయమును తొలగించవలయును.

7. కాంపౌండు ఫీసు మాయితి అర్థభాగము మాత్రము పంచాయితీలకు యిచ్చుచున్నారు. క్రొత్త కంపౌండు ఫీజున్ను పంచాయితీలకే యిప్పించవలయును.

8. యిప్పటి కాలపరిస్థితులనుపట్టి అడవులలో పశువుల మేత చాలా తక్కువైనందునున్ను, సర్కారు డిపార్టుమెంటల్ ఫారస్టులలో మేతపగ్గిటరేట్లు తక్కువగా వుండునందుననున్ను పంచాయితి అడవులలో రేట్లుకూడా సర్కారు అడవులలోని రేట్లకు మేరకు తగ్గించి దానిని పరించి శిస్తు తగ్గించవలయును.

9 జిల్లాలో నాయా తాలూకాలనందు కొందరు సభ్యులనుచేర్పి వారిలోనొక స్థాయి సంఘమునునెలకొల్పియాసంఘమునరిష్టగు చేయించవలెననిన్ని తీర్మానించడమైనది.

పశువుల ప్రదర్శనము

—(::)—

కృష్ణా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు రజతోత్సవము

(స్వకీయవిలేఖరి)

బందరు, నవంబర్ 15:—

బందరులోని కృష్ణా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకువారి రజతోత్సవము ఈ నెల 29 వ తేదీ శనివారం జర్పుటకును ఆ సందర్భమున మద్రాసులోని "స్వదేశమిత్రన్" పత్రిక సంపాదకులు శ్రీ సి. ఆర్. శ్రీనివాసన్ గారు అధ్యక్షత వహించుటకును ఏర్పాటు చేయబడినది.

ఈ సందర్భమున పశువుల ప్రదర్శనము కూడ జరుగును. ఈ ప్రదర్శనమును బెజవాడ కో-ఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రారుగా నైన శ్రీ డి. సుబ్రహ్మణ్యంగారు ప్రారంభించుటకును ఏర్పాటు చేయబడినది. ఎద్దు, ఆవులు, గిత్తలు, గేదెలు ప్రదర్శింపబడుతవి. వీటిలో మంచి ఎద్దుకు రూ 50/-, రూ 25/-లు రెండు బహుమతు లీయబడును. ఆవులు, గేదెలు, గిత్తలలో ప్రథమ బహుమతి రూ 25/-లు మాత్రమే. పశువుల యజమానులు ఈ బ్యాంకు క్రింద ఏ సహకార సంఘానికైనా చెందినవారై యుండి, పశువులను తమ స్వంతఖర్చులతో తీసుకొనివచ్చి ప్రదర్శించాలని, పంపదలచినవారు ఈ నెల 20 వ తేదీలోగా పైవ్యవసాయ అభివృద్ధిశాఖ అధ్యక్షులు గుడివాడకు పశువుల వివరాన్ని అడ్రసును పంపాలని బ్యాంకువారు హెచ్చరించుచున్నారు.

రజతోత్సవ జ్ఞాపకార్థము సెంట్రల్ బ్యాంకు వారివారి స్వంతఖర్చుతో వారి బిల్డింగులలో పబ్లికు ఉపయోగార్థము ఒక లైబ్రేరీని, పత్రికలసౌకర్యము కలుగజేయుదురనియు తెలియుచున్నది.

కాగితపుధర పెరుగుదల

రాజమహేంద్రపౌరుల అలజడి

(స్వకీయవిలేఖరి)

రాజమహేంద్రవరము, నవంబర్ 16:—

నిన్న సాయంకాలము హిందూ సమాజములో రావుబహద్దరు అవసరాల రామారావుగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగెను. సభకు సుమారు 25 అచ్చుఆఫీసుల వారి ప్రతినిధులును, పలువురుపురజనులును విచ్చేసిరి.

వ్రాతకు అచ్చుకు ఉపయోగించెడి రఫ్ న్యూస్‌ప్రింటు, గ్లేజుకాగితములధర రాజమహేంద్రవరము బజారులో అమితముగా పెరిగినదనియు ప్రతిదినము కాగితములధరను వర్తకులు ఎక్కువ చేయుచున్నారనియు, అన్నిరకముల కాగితములకు కార్డుబోర్డుకు దొరతనమువారు న్యాయమునుధరను నిర్ణయించవలెననియు సభవారుకోరుచు ఏకగ్రీవముగా తీర్మానించిరి.

ఈ తీర్మానమునై శ్రీయుతులగు యం. లక్ష్మీనారాయణశాస్త్రి, బి. బి. రమణయ్య, సి. నాగరాజుగార్లు తదితరులు మాట్లాడిరి.

పైతీర్మానమును తూర్పుగోదావరి జిల్లా కలక్టరుగారికి మదరాసు గవర్నమెంటు ప్రధానకార్యదర్శిగారికి పంపుటకు అధ్యక్షులకు సభవారు అధికారమిచ్చిరి.

హిందీప్రచారము

శ్రీ దేవదూత విద్యార్థిగారి సంచారము

రాజమహేంద్రవరము, నవంబర్ 15:—

దక్షిణ భారత హిందీప్రచారసభ ప్రధాన కార్యదర్శి శ్రీ మోటూరి సత్యనారాయణ, ప్రచార కార్యదర్శి, శ్రీ దేవదూత విద్యార్థిగారు 13 తేదిని మాపట్టణము విచ్చేసిరి. ఆంధ్రరాష్ట్ర హిందీప్రచారసంఘ కార్యదర్శి శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్య, తూర్పుగోదావరిలో ఆర్గనైజరు శ్రీ వేమూరి ఆంజనేయశర్మ వారివెంట నుండిరి.

13 తేదిమధ్యాహ్నము 2 గం॥కు హిందీ ప్రేమీమండలి కార్యాలయములో హిందీ గ్రంథాలయ ప్రారంభోత్సవమును శ్రీ దేవదూత విద్యార్థిగారు జరిపిరి. శ్రీ మోటూరి సత్యనారాయణగారిసభకు అధ్యక్షతవహించిరి. శ్రీ జిల్లా సుబ్బారావు గ్రంథాలయమున కొకబీరువాను దానముగా నిచ్చిరి. అల్పాహారవిందుతో సభ ముగిసెను.

నాటి సాయంకాలము శ్రద్ధానందఘట్టములో శ్రీ సాలప శాపనయ్యగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగెను. శ్రీ దేవదూత విద్యార్థి, శ్రీ మోటూరి సత్యనారాయణగార్లు హిందీని గురించి ఉపన్యసించిరి.

శ్రీ అరవ ఆదినాయణమూర్తిగారు వందనములు సమర్పించినపిమ్మట సభ ముగిసెను. (స్వ. వి.)



స్వదేశసంస్థానములలోని ప్రజల యవస్థ

—(88)—

ప్రతినిధుల యభిప్రాయము

(ప్రత్యేకవిలేఖరి)

వార్ధా, నవంబర్ 15:—

సంస్థాన ప్రజల స్థాంశం కమిటీ సమావేశమునకువచ్చిన గ్వాలియరు, మైసూరు, జోధపూరు, హైదరాబాదు సంస్థాన ప్రతినిధులను, కలిసికొనగా, వారు, స్వదేశసంస్థానములలోని ప్రజలుపడుచున్న కష్టములను గూర్చి వివరించిరి. ప్రజలకు పౌరసత్వపు హక్కులు లేనేలేవనియు, సంస్థానాధిపతి దేవాంశం భూతులవలె ప్రవర్తించుననియు, గాంధీజీ యభిప్రాయముల ప్రకారము, సంస్థానాధిపతులు వారిపూర్వపు ప్రవర్తనలు విడనాడి, ప్రజాసేవకులవలె యుండుట మంచిదనికి. గ్వాలియరు ప్రతినిధి, యీవిషయమునుగూర్చి చెప్పుచు, కన్యాలాలు గౌబాగారు, సంస్థానాధిపతుల నడతలను గూర్చి పుస్తకరూపముగా వ్రాసిరనిరి. సంస్థానములలోనికెల్ల, మైసూరు, అందు మాత్రము కొంచెము బాగున్నవనిరి స్టేటు ప్రజల సమావేశపు పూర్వపు అధ్యక్షులు డాక్టరు పట్టాభిగారు, వారి హక్కులు కాపాడుటకు చాల పాటుపడిరనిరి.

హైదరాబాదు సంస్థానమున విద్య

హైదరాబాదు ప్రతినిధియగుకాశీనాథు నైద్య (స్టేటుకాంగ్రెసు నాయకుడు) గారిని కలిసికొని, ఈ మధ్య నైజాసు యిచ్చిన ఫర్మానా ప్రకారము, యికముందు ఉన్నత పాఠశాలల్లో విద్య, ఉర్దూలో మాత్రమే బోధింపబడును గదాయనియు, దీనివలన తెలుగు;మరాటీ,కన్నడ భాషగల హిందువులకు కూడరాని నష్టమురాదాయని ప్రశ్నింపగా నిజమేననియు, ఈ విషయములో హిందువులందరు విద్యాశాఖాధికారికి వారికి జరుగు అన్యాయము గూర్చి విన్నవించిరనియు, ప్రభుత్వము ప్రజాభిప్రాయము మన్నించెదరో లేదో చూడవలెననిరి. ఈవిషయములో ఉర్దూ ప్రజల మాతృభాషకాదనియు, ప్రజలలో నూటికి 75 మంది తెలుగు మరాటీ, కన్నడ భాషలు మాట్లాడెదరని తెలిసికొనవలసియున్నది.

డా॥ రాజేంద్రప్రసాదు

వార్ధా, నవంబరు 15:— డా॥ రాజేంద్రప్రసాదుగారికి వార్ధావచ్చిన తరువాత ఆరోగ్యము బాగుగాయున్నది. త్వరలో పాట్నా నెళ్లెదరని కొన్ని పత్రికలలో ప్రకటింపబడెనని వారితో నేను చెప్పగా ఇది అబద్ధమనియు నవంబరు డిశంబరులలో పాట్నాలోవారికి అస్తమా దగ్గువచ్చుచుండెననియు, యిక్కడ వచ్చుటలేదనియు, చెప్పి కొంతకాలము వార్ధాలో యుండుటకు నిశ్చయించితిననిరి. వార్ధాలో అఖిలభారత కాంగ్రెసు సంఘపు పని చాల చూచుచు, గాంధీజీకి సహాయకారిగాయున్నారు.

౨౨వ ఆంధ్రమహాసభ

విశాఖపట్టణము ౧౯౪౧

స్వస్తిశ్రీ వృషనామ సంవత్సర మార్గశిర శు ౪-౫ లకు సరిఅగు 1941 నవంబరు 22, 23 తేదీలను శ్రీశ్రీశ్రీ మహారాజకుమార సర్ విజయానంద గజపతిగారాజబహద్దరు కే. టి. ఎమ్. ఎల్. ఏ. గారి అధ్యక్షతమన ఆంధ్ర మహాసభ జరుగును.

కార్యక్రమము

21-11-41 అపరాహ్ణము 3-0 గం. స్థాయీసంఘ సమావేశము.

22-11-41 ఉదయము 8-9 గం. మహాసభాధ్యక్షుని ఊరేగింపు. 9-12 గం ప్రార్థనాదికము ప్రారంభోపన్యాసము. శ్రీ భూపతిరాజు వెంకటపతి రాజుగారు సి. ఐ. ఈ. పన్నాన సంస్థాధ్యక్షోపన్యాసము. అధ్యక్షోపన్యాసము. అపరాహ్ణము 2-3 గం. రాష్ట్రేతరాంధ్రసభ. 3-30 గం. వివయనిర్ణయసభ.

23-11-41 ఉదయము 11 గం. మొ॥ 5 గం. వఱకు మహాసభ.

24-11-41 ఆంధ్రదేశ-ఇండియన్ అస్యురెన్సు ఏజెంట్ల సభ.

ప్రారంభకులు—శ్రీ ఎమ్. అనంతశయనం అయ్యంగారు బి. ఏ. బి. ఎల్., ఎమ్. ఎల్. ఏ. (సెంట్రల్.)

అధ్యక్షులు— శ్రీ ఎర్రమిల్లి మంగయ్య పంతులుగారు బి. ఏ. బి. ఎల్.

ఆంధ్ర మహాసభకు ప్రతినిధులు

శ్రీకాకుళం, నవంబరు 15:—

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘమునుండి యీదినమ నుదాహరింపబడిన వారిని ఆంధ్రమహాసభకు ప్రతినిధులుగా యెన్నుకొనిరి. కిల్లి అప్పలనాయుడుగారుసభకు అధ్యక్షతవహించిరి. ఎన్నుకోబడిన ప్రతినిధులు శ్రీయుతులు కిల్లి అప్పలనాయుడుగారు, కొప్పు శెట్టి రామమూర్తి నాయుడుగారు, వీరశెట్టి చిన్నయ్యగారు, చెండి అప్పలసూరి, గుడ్లబెల్లి సీతారాం, చౌదరి సత్యనారాయణ, ధవళ అప్పలనాయుడు, చెండి అప్పయ్య, గుంటముక్కల రాములు, కొల్లి హరికృష్ణచౌదరి, అబ్దుల్ రహిమాన్, దుల్ల జమ్మునాయుడు, దుక్కా సూర్యనారాయణరెడ్డి, చెన్నూరు నారాయణరావు, ధవళ లక్ష్మీనాయుడు, సుందుగోలు సూర్యనారాయణమూర్తి, జి. వి రవణమూర్తి, ధవళ అక్కలనాయుడు, చెండి అప్పయ్య, గుంటముక్కల రాములు, ప్రక్కళ్ళి పార్వతిరావు, ఈశ్వరరావు, దాది జగన్నాయకులు, ఆదెం కనకయ్య, రొరపల సూర్యనారాయణగార్లు.

(స్వ. వి.)

ఆంధ్రరాష్ట్ర చర్చ

—(88)—

(స్వకీయవిలేఖరి)

ధర్మవరము, నవంబరు 15:—

నిన్న సాయంకాలము స్థానికోన్నతపాఠశాలా సారస్వతి సంఘ సమావేశముజరిగినది. విద్యార్థి టి. రంగాచార్యులుగా రధ్యక్షతవహించిరి. కడచిన సమావేశములో చర్చింపబడి అసంపూర్ణముగా వదలిపెట్టబడిన "ఆంధ్రరాష్ట్ర మేర్పఱచుట మంచిదా?" అను నంశము మరలచర్చింపబడెను. విద్యార్థులును ఉపాధ్యాయులును చర్చలో బాల్గొని ఆంధ్రరాష్ట్రమేర్పఱచుట యావశ్యకమనిరి. కాని రాయలసీమవారుచేరుచో తగిన హామీలుగైకొనవలసి యుండు ననియు లేకున్న ఉత్తరాంధ్రులవలన చిక్కులనభవింపవలసియుండునని యు చెప్పిరి.

"దేనికిని యోగ్యత యుండవలెను. ఆంధ్రులు ప్రత్యేకరాష్ట్రము కోరుటకు సర్వవిధముల నర్హులు. నాడు నేడు కూడ, సాంఘిక, రాజకీయ, వాఙ్మయాది విషయములలో వారందెవేసినచేయిగా నున్నారు. "ఆలు లేదు చూలు లేదు కొడుకుపేరు సోమలింగము" అన్నట్లు ఆంధ్రరాష్ట్రము నేర్పఱచుటకు ప్రభుత్వమువారింకను తమసౌముఖ్యమును ఇంచుకంతయు తెల్పకయుండ మనలో మనము భేదములుపెట్టుకొనుట తగదు. సమస్తాంధ్రులు నొక్కుమ్మడిగఁ బ్రయత్నించి నసేతుప్ప పండిన పండువలె ఆంధ్రరాష్ట్రి మూడిపడదు. రాష్ట్రసిద్ధి నిశ్చితమైన తర్వాతి నంతర్భేదములఁ బరిష్కరించుకొనవచ్చును" అని అధ్యక్షుండు తుది మాటలుగా చెప్పెను.

కార్యదర్శి పి. నారాయణప్ప వందనములతో సమావేశము ముగిసెను.

నిన్నటి నుండి ఆకాశము మబ్బులచేఁ గప్పబడినది. సూర్యరశ్మి పడుటలేదు. అప్పుడప్పుడు కొంచెముగ తుంపరలు పడుచున్నవి.

విశాఖపట్నంజిల్లా రైతు కాం॥ సి॥ సంఘసభ

శ్రీకాకుళం, నవంబర్ 15:—

14-11-41 తేదీ శుక్రవారం సాయంకాలము 3 గంటలకు విశాఖపట్నంజిల్లా రైతుసంఘకార్యనిర్వాహకవర్గ సమావేశము జిల్లా రైతుసంఘాధ్యక్షులు శ్రీరెల్లి అప్పలనాయుడుగారధ్యక్షతను శ్రీకాకుళం రహదారి బంగళాలో జరుపబడి, రాజకీయఖైదీల విడుదల జేయవలెనని ప్రభుత్వమునుగోరుచు, వేలూరు జైలులో డిటెన్యూగావుంటూ మరణించిన వీరుడు శ్రీ పరమశివయ్యపిల్లెగారి నిర్యాణమునకు సానుభూతిని తెల్పుచును, మరికొన్ని తీర్మానముల జేసిరి.

విజయనగరం కాం॥ శ్రీయుత కరుణాకరం సుబ్బారావుగారిని సత్యాగ్రహశిక్షాకాలం పూర్తియైన పిదప కూడా విడుదలచేయక నిర్బంధించుట గర్హ్యమనియు, వెంటనే విడుదల చేయవలెననియు ప్రభుత్వమును కోరుచు తీర్మానించిరి. (స్వ. వి.)



ఈ రోజు నీ పండ్లకు మేక్‌లీన్స్ టూత్ పేస్టు వాడితివా?

ఔను, వాడితిని

ముత్యాలవలె మెరుస్తూ ఉండేపళ్లూ, ఆరోగ్యవంతమైన చిగుళ్లు, శుభ్రమైన నోరు కావాలంటే మేక్‌లీన్స్ టూత్ పేస్టు వాడండి. పండ్లమీద మరకలు పోగొట్టి, పండ్లకు మెరుగు నిచ్చును. మితవ్యయకరమైనది

కెమిస్టులవద్దను, స్టోర్లలో దొరకును

No. 43

ఇండియా - సింహళదేశ సంబంధములు

భారత శాసనసభలో చర్చ

ఇండియా-సింహళ రాయబారవర్గ నివేదికపై సమ్మెటపోట్లు

సింహళములో భారతీయులకు సమాన పౌరసత్వహక్కు లుండవలెను

ఇండియాప్రభుత్వ వైఖరియెడల అసంతృప్తి

న్యూఢిల్లీ, నవంబర్ 17:—

ఇండియా-సింహళ రాయబారవర్గముల సమష్టినివేదికపై నేడు భారతశాసనసభలో చర్చ జరిగెను.

ఆనీగారి ప్రతిపాదనమునకు హుస్సేన్ భాయ్‌లాల్జీగారు ప్రతిపాదించిన సవరణము వోటులేకుండ సభవారిచే నామోదింపబడెను.

జమ్నాదాసు మెహతాగారి సవరణను సభవారు 15-12 వోట్లచే నిరాకరించిరి.

డా॥ బెనర్జీగారి సవరణము ఉపసంహరించుకొనబడెను.

చర్చకు ప్రత్యుత్తర మొసంగుచు ఆనీగారు గావించినప్రకటన ననుసరించి వోటింగులో ప్రభుత్వసభ్యులు పాల్గొనలేదు.

ఇండియా-సింహళ రాయబారవర్గముల సమష్టినివేదిక నేడు భారతశాసనసభలో చర్చింపబడెను.

ఆనీ ప్రతిపాదనము

నివేదికను సభవారు విచారింపవలెనని ఖండాంతర భారతీయశాఖ సభ్యులను ఎమ్. యస్ ఆనీగారు ప్రతిపాదించుచు 1940 సం॥ ఫిబ్రవరిమాసములో రెండుదేశముల వారికిని జరిగియుండిన రాయబారములెట్లు భగ్నమయ్యెనో, 1941 సం॥ జూనమాసములో నవియెట్లు తిరిగి ప్రారంభింపబడెనో వివరించిరి. ఈసంవత్సరము జూనమాసములో ప్రారంభమైన చర్చలఫలితముగా తయారుచేయబడిన నివేదికను ప్రభుత్వమువారు ప్రచురించిరనియు, ఈ సభవారి యభిప్రాయమును దేశమునందలి యితర ప్రజాహిత సంస్థల అభిప్రాయమును కనుగొనుటకై నివేదికను సభ వారియెడుట నుంచిరనియు ఆయన చెప్పెను.

మరియు ఆయన ఇట్లు చెప్పెను:—

ఇట్టి విషయములలో ప్రభుత్వమువారు ప్రజలఅభిప్రాయము తెలిసికొన గోరుచున్నారు. సింహళమునందలి భారతీయుల క్షేమమునకై నివేదికలో యెట్టిమార్పులు చేయనగునో సూచించుచో, రెండుదేశముల మధ్య జరుగు బడంబడికలో వానినిమిడ్చి వీలగును.

రెండు సూచనలు

ఇందువిషయమై నేను రెండుసూచనలు గావింపదలచుచున్నాను:—(1) బడంబడికయన్న రెండుపక్షములవారు రాజీకివచ్చుట రెండు పక్షములవారు యే విషయమునందైనను బడంబడికకు రావలెనన్న యిచ్చిపుచ్చుకొనువై ఖరి అవలంబింపవలెను. మొదట తాముకోరిన కోర్కెలను తగ్గింప నిరాకరింపరాదు.

మొదట మేము అవలంబించియుండిన వైఖరిలో చేయబడినమార్పులు చాల గొప్ప మార్పులా, సిద్ధాంతములనే మేము ఆహుతి చేసితిమా, లేక సిద్ధాంతములను ఆహుతిచేయలేదా అను విషయములను సభవారు తెలుపదగియున్నది. (2) ఇండియావంటి పెద్దదేశమునకును, సింహళమువంటి చిన్నదేశమునకును సంబంధములు అనుకూలముగా నుండవలెను. మిత్రభావముపై నాధారపడి యుండవలెను. ఏమి జరిగినను సరే, మన గౌరవమునకు భంగముకలిగినను సరే, క్షత్రుత్వము కలుగకుండచూడవలెనని నేను చెప్పుటలేదు. కాని బహుప్రాచీన కాలమునుండియు రెండుదేశముల మధ్య నేర్పడియుండిన మిత్రత్వమును చెడకుండునట్లుమనమీసూచనలను విచారింపవలసియున్నది. రెండుదేశములమధ్య శాంతి అనుకూలభావము, మిత్రభావము నేర్పరుచుట మనఅశయమై యుండవలెను.

సింహళములో ప్రబలినజాతీయభావమును గూడ మనము పరిగణింపవలసియున్నది. తమ దేశములో సింహళవాసులుతప్ప మరెవ్వరు నుండరాదని దేశసేవయందు ఉత్సాహముకల సింహళప్రజలనుచున్నారు. కాని మనము కేవలము జాత్యభిమానమునకు దేశాభిమానమునకు దాసులముకారాదు. రాజనీతిపరిజ్ఞానముతో ఈవిషయమును మనము విచారించి, రెండుదేశములమధ్య ఒడంబడికకు దురుటకు సాధనభూతమైన సూచనలు గావింపవలసియున్నది, అని ఆనీగారు చెప్పిరి.

సవరణలు

ఆనీగారి ప్రతిపాదనమునకు మూడు సవరణలు ప్రతిపాదింపబడెను. అందు జమ్నాదాసు మెహతాగారి సవరణ యిట్లున్నది:—

"భారతీయులకు సంపూర్ణమగు పౌరసత్వహక్కుల నొసంగుటకు గావింపబడిన వాగ్దానములకు సమష్టినివేదిక భంగము కలిగించుచున్నది. కావున ఈసూచనలను గవర్నరు జనరలు అమలుపరుపగాను, అవసరమైనచో మరల రాయబారములు ప్రారంభించి భారతీయులపై గావింపబడిన విచక్షణను తొలగించి, ఈ సభవారికి సంతృప్తికరముగ ఒడంబడిక చేసుకొనవలసి యున్నది."

డా॥ బెనర్జీగారి సవరణ

"అనేకవిషయములలో నివేదిక అసంతృప్తికరముగా నున్నది. దానియందలి సూచనలను అమలుచేయరాదు. సంతృప్తికరమగు పరిష్కారము చేసుకొనుటకుగాను మరల రాయబారములు ప్రారంభింపవలెను. ఈ రాయబారముల ఫలితములు ఎసెంబ్లీయెడుట నుంచబడవలెను." అని డా॥ బెనర్జీ (కాంగ్రెస్ నేషనలిస్టు) గారి సవరణ కోరెను.

హుస్సేన్ భాయ్ లాల్జీగారి సవరణ

ఇండిపెండెంటు పార్టీసభ్యుడగు హుస్సేన్ భాయ్ లాల్జీగారి సవరణ యిట్లున్నది:—

ఒడంబడిక జరుగునాటికి సింహళములోనున్న భాగతీయులు, ఈ ఒడంబడికకు పూర్వము నిర్ణీతమగు కొంతకాలము సింహళములో నివసించుచుండిన భారతీయులు సింహళములోనికి యథేచ్ఛగా ప్రవేశించు హక్కు కలిగియుండవలెను. వారిపై నెట్టి నియమములు నుంచరాదు. నిర్ణీతకాలం పూర్తిగాగానే వారికి సంపూర్ణ పౌరసత్వహక్కు లొసంగబడవలెను.

ఇకముందు సింహళము వెళ్లువారివిషయములో, భారతీయులవర్తక, వాణిజ్యమునకు నష్టము కలుగకుండ చూడవలసియున్నది. నిపుణులుకాని పనివారిని సింహళము వెళ్లనిచ్చినచో, సింహళములో యిష్టమువచ్చిన ప్రదేశమునకు వెళ్లుటకు, ఇష్టమువచ్చిన పనులు చేయుటకు, సంపూర్ణ పౌరసత్వపు హక్కులు సంపాదించుటకు వారికి సంపూర్ణావకాశ మొసంగబడవలెను.

జమ్నాదాసు మెహతాగారు

తన ప్రతిపాదనము గావించుచు జమ్నాదాసు మెహతాగారిట్లు చెప్పిరి:—

నివేదికయందలి ఒక్క సూచన గూడ సంతృప్తికరముగాలేదు. చాలా మార్పులు చేయనది భారతీయులు నివేదికను అంగీకరింపరనుట తథ్యము. సింహళములోనికి ప్రవేశించువారిమీదను, ఒకసారి సింహళమునుండి వెళ్లిపోయి తిరిగి సింహళములోనికి ప్రవేశించువారిమీదను విధింపబడిన నియమములు మన నాయకులకు, శాస్త్రజ్ఞులకు వర్తించును. తమతో 5 వేలరూపాయలు తీసికొనిపోయినగాని మన నాయకులు శాస్త్రజ్ఞులు సింహళములోనికి ప్రవేశింపలేరుండిరు. ఒకడు 12 మాసములు దేశములో లేడని బుజువుచేయుచో, స్వతంత్రముగా జీవింపగలవారుగూడ సింహళములోనికి మరల ప్రవేశింపలేరుండిరు. ఇందువలన, సింహళములోనున్న లక్షులకొలది భారతీయులు ఆ దేశమునుండివచ్చివేయవలసినవారగుదురు. తాము ఆ దేశములో పుట్టితిమని బుజువు చేయగలవారు మాత్రము మిగులుదురు. సింహళములో జనన మొందినవారిని మాత్రము దేశవాసులుగా పరిగణించి తక్కిన వారినందరిని అన్యులనుగా భావించుట సింహళమువారి అభిప్రాయమై యున్నది. వోటింగు అధికారమునకు ప్రతిపత్తికి, భూస్వామ్యము ఉద్యోగము వృత్తి రిజిస్ట్రేషన్ మున్నగు విషయములలో గూడ భారతీయులకు చాల నష్టము కలుగుచున్నది. కార్మికుల క్షేమము నాలోచించి యైనను భారత దేశ ప్రభుత్వమువారు యిప్పటికంటె ధైర్యముగా ప్రవర్తింపవలసియుండెను. భారతదేశ ప్రతినిధిలు గృడముగా ప్రవర్తింపలేదు. 'ఎంత మనము వదలెదము' అను భావములోనే వారుండిరి. క్రమక్రమముగా అన్నివిషయములలోను వారు సింహళము వారికి లొంగిపోయిరి. ఆఖరుకు ఓటమి; సంప్రాప్తమయ్యెను. ఈసూచనలు ప్రస్తుత సింహళ ప్రభుత్వమువారికి తగిపోయినవి. కాని బ్రిటిషు సామ్రాజ్యమునకు ఇండియా ప్రభుత్వ గౌరవమునకు తగినవిగా నుండలేదు. నూతన కార్యనర్గ సభ్యులు దైన్యమును సూచింపరాదు. పురాతన విజ్ఞాపనబంధనములను మాత్రమే ఆలోచించుచు, ప్రస్తుతక్షేమము జాహుతి చేయరాదు. ప్రభుత్వమువారు క్రొత్తసూచనలు తెల్పించి వానిని సభవారియెడుట నుంచవలెను. సింహళపు ముడివస్తువులనుగూడ భారతదేశము పుచ్చుకొన నిరాకరింపవలెను.

కాజీగారు

కాజీగారిట్లుచెప్పిరి:—బ్రిటిషు సామ్రాజ్యమంతటిలోను భారతీయులకు సమాన హక్కులుండవలెను. సింహళమునందలి బ్రిటిష్ ప్రజలతోను, కెనడావారితోను ఒడంబడికచేసి కొనువిషయమై ప్రస్తావన యెందుకుసేగు? ఆస్ట్రేలియాసైనికులను భారతసేనలో చేర్చుకొనుటకేవైన ఒడంబడిక కుండెనా? సామ్రాజ్యములో కల దేశములు పరస్పరము ఒకరికొకరు నొకరు గౌరవించుకొనుటల్లనే ఈసమస్య పరిష్కారము కాగలదు. సింహళప్రజలతో సమానత్వములేని యే ఒడంబడికయు భారతీయులకు అంగీకారము కాదు.

ఆనీ ప్రత్యుత్తరము

చర్చ సమాప్తము కావలెనను ప్రతిపాదనము 37-14 వోట్లచే నంగీకరింపబడెను. అంతట ఆనీగారు చర్చకు ప్రత్యుత్తర మొసంగిరి.

ఒడంబడికలోని యే మరతులకు సభ్యులాక్షేపించిరో ఆ మరతులను గూర్చి ఆనీగారు సంగ్రహముగా చెప్పిరి. భారతీయుల యెడల విచక్షణ జూపు మరతు వీనిలో నొకటని ఆయన చెప్పెను.

ఇకముందు విచక్షణచేయు శాసనములు చేయకుండ ఒడంబడికలో యేర్పాటున్నను, ఇదివరకు చేయబడుచున్న విచక్షణను తొలగించు యేర్పాటులు లేకపోయెననియు, సభ్యులు ఆక్షేపించిరనియు, దేశములో స్థిరనివాస మేర్పరుచుకొనినట్లు సర్టిఫికేటు కలవారు 12 మాసముల దేశములో లేనిచో వారిని మరల దేశములోనికి రానివ్వకుండ చేయు మరతుకుగూడ సభవారు ఆక్షేపణ దెలిపిరనియుఆనీగారనిరి. సభ్యులు రిజిస్ట్రేషనుకు సంబంధించిన క్లాజును ఆక్షేపించియుండిరి. కాని ఆ క్లాజు 'ఐచ్ఛికము' అని ఆనీగారనిరి.

ఈ విషయములలో ప్రభుత్వమువారి కింకను స్థిరాభిప్రాయములు లేవు. ఈ మూడు సవరణలలో తమకేది యిష్టమో సభవారు నిర్ణయించుకొనవలెను. ప్రభుత్వసభ్యులు వోటు చేయరు అని ఆనీగారనిరి.

వోటింగు

జమ్నాదాసు మెహతాగారి సవరణ 15-12 వోట్లచే వీగిపోయెను.

డా॥ బెనర్జీగారి సవరణ ఉపసంహరించుకొనబడెను.

హుస్సేన్ భాయ్‌లాల్జీగారి సవరణ వోటు లేకుండ సభవారిచే నామోదింపబడెను.

సభ రేపటివరకు ఆపుచేయబడెను.

రాజకీయఖైదీల విడుదల విషయమై జోషీగారు ప్రతిపాదింపనున్న తీర్మాన మొక్కటే యిప్పుడు కార్యక్రమపట్టికలో నున్నది. (అ. ప్రె)

వర్తకనావలకు ఫిరంగులు

బిల్లుకు రూజ్వెల్టు సంతకముపెట్టుట

వాషింగ్టను, నవంబరు 17:—

వర్తక నావలను సాయుధ మొనరించు బిల్లుకు రూజ్వెల్టుగారు సంతకము పెట్టిరి.

తాయిలాండు - ఇండోచైనా

సరిహద్దు పోరాటము

బ్యాంకాక్, నవంబర్ 17:—

తాయిలాండు సైనికులు ఇండో - చైనా సైనికులను సరిహద్దుసద్దతుపాకులుప్రేల్చుకొనిరి. ఉభయ పక్షములవారికిని గాయములు తగిలెను. ఫ్రెంచిసైనికులు సరిహద్దుదాటి వచ్చిరని తాయిలాండుపత్రిక ఆరోపించుచున్నది.

రు 1200 ఆనందాపజుల్ నెం 3 రు 1200

(మొదటి బహుమానం:-రు 500. 2-వ బహుమానం:-రు 250. 3-వ బహుమానం:-రు 250. (4 తప్పులవరకు బహుమతులు గలవు.)
కూ. రీ పైగా ప్రవేశరుసుము పంపినవారికి యథోచితమగు పై బహుమానము లొసంగబడును. యోగ్యతాపారితోషికములు గలవు.
ప్రవేశరుసుము:-కూపను 1-కి అ 4 ఒకేపేరున పంపుచో 5 కూపన్లు రు 1. ఒక్కొక్క పోటీదారు రు 1 తక్కువరుసుము పంపరాదు.
ముగింపు:-4-12-41. ఫలితములు:-12-12-41. బహుమానముల పంపిణి:-25-12-41. ముగింపునాడుకూడ సమాధానములు పంపవచ్చును.
ఫలితములకొరకు రు 0-0-9 పోస్టుస్టాంపులు తప్పక పంపవలెను.

నిబంధనలు

కూపన్లు తెల్లకాగితములపై వ్రాసి పంపవలెను (అచ్చుకూపన్లులేవు) ప్రశ్న సంఖ్య, సమాధానం వ్రాస్తే చాలు, ప్రవేశరుసుము క్రాసుచేసిన పోస్టల్ ఆర్డర్లద్వారాగాని, మనియార్డరు ద్వారాగాని పంపాలి. మనియార్డరు రశీదు కూపన్లతో తప్పక పంపాలి. స్టాంపులు ప్రవేశరుసుము క్రింద పంపరాదు. తుడుపులు, కొట్టివేతలు, దిద్దుబాట్లు ఉండకూడదు. ఇతర నిబంధనలు మామూలే. ఈ పజులులో సర్వహక్కులు మేనేజరుగారివి. బహుమానముల పంపిణి మొదలగు అన్ని విషయములలోను మేనేజరుగారి తీర్పే ఖాయముగాను, న్యాయబద్ధముగాను యెంచి యీ పోటీలో పాల్గొనవలయును. ఉత్తరప్రత్యుత్తరములకుగాని, వాదోపవాదములకుగాని, వ్యాజ్యములకుగాని యీ పజులులో తావులేదు. "మేనేజర్"

నెం.	ప్రశ్న.	పదములు.
1.	మాపజులలో పాల్గొంటే యిది తప్పక వృద్ధిబొందు	త్రి. ధీ.
2.	ఆడువారికి దీనిమీద ఆపేక్షమెండు.	తుంది. అధికారము, అలంకారము.
3.	ఇది వుంటే దేశాటనం జయప్రదంగా సాగించవచ్చు.	ధనము, జ్ఞానము.
4.	ఇది లేనిభార్యతో కాపురంచెయ్యడం కష్టం.	ధీ. శ్రీ.
5.	కొన్నికొన్ని హత్యలకిదే మూలకారణం.	కల్కి, కల్కి, కల్లు.
6.	వీనిజీవనం కడునికృష్టము.	కువాడుడు, కుసీదుడు.
7.	రోసుల కిది యెంతమాత్రం మంచిదికాదు.	అలసట, అలమట.
8.	వనితల కితనియందు గల ప్రేమ వర్ణనాతీతం.	రముడు, రణడు.
9.	వీనికి స్త్రీహృదయంలో తావు తక్కువ.	మొరసు, మొఱగు, మొఱకు.
10.	ఇది లేనివారు సాధారణంగా ఉండరు.	ఆళ, ఆర్తి, ఆష్ఠ.

ఈపజులు తా॥ కీసాల్యూషను సీలువేసి విజయనగరం కో-ఆపరేటివ్ సెంట్రలు బ్యాంకులో డిపాజిట్ చేయబడినది. కీసాల్యూషను పైపదములలోనే గలదు. కూపన్లు మనియార్డర్లు యీక్రింది యెడ్రసుకు పంపాలి.

మేనేజరు, ఆనందా పజుల్సు, విజయనగరం (విశాఖపట్నంజిల్లా).

700 కోట్ల డాలర్లు

అమెరికా క్రొత్త యుద్ధవ్యయము

కాంగ్రెసుకు రూజ్వెల్టు సందేశము

వాషింగ్టన్, నవంబర్ 18:—

668 కోట్ల 70 లక్షల డాలర్ల అదనపు యుద్ధవ్యయమును కనుమతించవలసినదని కాంగ్రెసుకు రూజ్వెల్టుగారు సందేశము పంపిరి.

ఇందులో సగము మొత్తము ఫిరంగులు, మందుసుండ్లు మొదలగునవి తయారుచేయుటకుపయోగించబడును.

38 కోట్లు సైనికుల కవసరమగు సప్లయిలు శీఘ్రముగా తయారగునట్లు చూచుటకుగాను వెచ్చింపబడును.

27 కోట్లు ఫిలిప్పైన్‌లోని సైన్యముయొక్క అవసరములకుగాను వెచ్చింపబడును. ఈ యావత్తు వ్యయము భూమిమీద పోరుసైన్యమునకే.

1941 మార్చి 11 వ తేది తర్వాత అమెరికన్ సైన్యమునకుగాను కొన్న సామగ్రి అరుపుకోటులు నట్టు ప్రకారం ఇతరదేశములకు పంపుట కనుమతించవలెనని రూజ్వెల్టుగారు కాంగ్రెసుకు తెలియజేసిరి.

నౌకాదళమునకు సంబంధించిన వ్యయం

నౌకాదళమునకు సంబంధించిన క్రొత్త వ్యయము 30 కోట్ల 80 లక్షల డాలర్లు ఇందులో 12 కోట్లువర్తకనావలను సాయుధ మొనరించుటకుగాను వినియోగింపబడును. 400, నావలను చిన్నయుద్ధనావలుగా మార్చుటకు 30 కోట్ల డాలర్లు ఖర్చు పెట్టబడును.

బొంబాయిలో పోలీసుల కాల్పులు

బట్టలమిల్లుల పనివారల సమ్మెఫలితం

14000 మంది సమ్మెలో చేరినారు

బొంబాయి, నవంబరు 18:—

గతరాత్రి సమ్మెకట్టిన పనివారలసుంపును చెదరగొట్టుటకై పోలీసులు కాల్పులనిపచ్చినది. రాత్రిపూట పనిచేసే పిప్పు వర్కర్లకు 1 గం. పని హెచ్చింపబడింది. దానికి అసమ్మతి తెలుపడానికి గాను గత రాత్రి 14000 మంది వర్కర్లు పనులు విడచి బైటికివచ్చేశారు. వచ్చేటప్పటికి ఇంకొక మిల్లులోని వర్కర్లు పనిచెయ్యటం చూసి వాళ్ళనుగూడ బయటికి రప్పించాలని సమ్మెదార్లు రాళ్లు విరిశారట. పోలీసులుసహాయంకోరబడగవచ్చిరి. పరిస్థితులు క్షుతిమించుటవల్ల పోలీసు ఇన్స్పెక్టరు కాల్పులకు ఉత్తరువు చేసెను. కాల్పుల ఫలితంగా ఒకడు గాయపడెను. ఇద్దరు పనివారలు అలక్ష్యవర్తనమునకు అరెస్టుచేయబడిరి.

నేడు మిలులలో పని యథాప్రకారంగానే జరుగుతోంది రాత్రి పనివారలే సమ్మెలో ఉన్నారు. (అ. ప్రె)

కృపలానిసతి జెయిలు విముక్తి

లక్నో, నవంబరు 18:—

ఆచార్యకృపలానిసతి శ్రీమతి సుచేత దేవిగారున్ను, శ్రీమతి ఉమానెహ్రూయును, శిక్షానుభవానంతరం నేడు లక్నో సెంట్రల్ జెయిలునుండి విముక్తులైరి. (అ. ప్రె.)

నే జెప్పిన దంతయు బుద్ధిపూర్వకమైన మాటలే

ఆరోగ్యవిషయమై డబ్బు ఖర్చుపెట్టి నేర్చుకొన్న సంగతి

మీ అద్భుతమయిన

ఈస్టువైట్ టానిక్ బిళ్ళలకు నా కృతజ్ఞతాపూర్వకవందనములు

అయ్యా,

ఇదివరకే తమకు కృతజ్ఞతను జాపిన నూర్లకొద్ది జనుల తోపాటు సార్థకృతజ్ఞతనుకూడా జాప ఇచ్ఛగించుచున్నాను.

6 సంవత్సరములక్రిందట నరములు బలహీనత ప్రారంభమై క్రమేణ నాయావత్తు బేర్గత్తిని పాడుచేసినది. ఎంతో డబ్బు ఖర్చుపెట్టి దీనికి సంబంధించిన ఎన్నోమందులను సేవించితిని. ఒక్క మంచైనను సరియైన గుణమును చూపలేదు. చివరకు ఒక సంవత్సరముక్రిందట మీ ఈస్టువైట్ బిళ్ళలను పరీక్షించునిమిత్తము ప్రారంభించితిని. మంచి పనిచేసినట్లే యైనది. ప్రారంభించిరుటతోనే ఒక నూతన పురుషుడనైతిని. ఇప్పుడు నరములు బలహీనతనాని, కడుపునొందు ఎట్టి బాధగాని లేదు. ఎప్పుడైనా రీరసముగా నున్న, అశీర్ణమగునట్లున్న వెంటనే మీ బిళ్ళలను సేవింతును. అచిరకాలములోనే స్వస్థత జెందితిని.

ఒకవారముక్రిందట తిరుగ నరముల బలహీనత, అజీర్తి, రొమ్ముమంటచే ఎక్కువగా బాధపడితిని. తక్షణమే ఈస్టువైట్ బిళ్ళల సీసాకొని ప్రారంభించితిని. సీసా ఖాళీయగునరికి పూర్తిగా గుణమయినది. మీరు సందేహింపకుడు. నే జెప్పిన దంతయు బుద్ధిపూర్వకమయిన మాటలే. ఆరోగ్యవిషయమై డబ్బు ఖర్చుపెట్టి నేర్చుకొన్నసంగతి. మీ అద్భుతమయిన ఈస్టువైట్ బిళ్ళలకు కృతజ్ఞుడను. ఇట్లు,

డబ్ల్యు జి (W. G.)

ఇప్పుడు యోగ్యమైన స్థితియందున్నానని నా మిత్రులే చెప్పుచున్నారు

అయ్యా,

మీ ఈస్టువైట్ బిళ్ళలు నా కెంత మేలు చేసినవో మీకు తెలిపిన మీరు సంతసించుదురని నా నమ్మకము. ఒకానొక రోగమునకులోనై స్వస్థత జెందినతర్వాతకూడా చాలాకాలమువరకు ఆరోగ్యమనెడి నిరుత్సాహముగా నుంటిని. ఏ స్వల్ప పనిచేసినను కష్టముగా నుండెను. పనిచేయుటే దుస్సాధ్యముగా నుండెను. అన్నివిధాలమందులను సేవించితిని. లాభము కేరపోయెను. అఖరుకు మీ ఈస్టువైట్ బిళ్ళలను పరీక్షించితిని. ప్రారంభించిన ఒకనెలలోనే ఒక నూతన పురుషుడనైతిని.

పూర్వమువలె ఇప్పుడు యోగ్యమయిన స్థితియందున్నానని నామిత్రులే చెప్పుచున్నారు. వారు చెప్పునది నిజమే. ఇప్పుడు ఈస్టువైట్ బిళ్ళలు లేకుండ నుండజాలను. మీ ఉద్దేశమునందు జయమగుగాక. ఇట్లు, బి. బి. (B. B)

రహస్యము

బి, బిటమిన్ ధారాళముగా నుండు ఔషధి సంబంధమైన ఈస్ట్, గొర్రె కాలేజ్ల నలభయేడుల ఇతర టానిక్ సంబంధమైన నుండు దినములు శాస్త్రోక్తముగా కలుపబడినవి, సర్వత్ర నుండివేరుగు సంపాదించుటకు ఇదియే రహస్యకారణము, అత్యల్పశాలములో గుణమును చూపు టానిక్ అన్న ఈస్టువైట్‌కి ప్రథమస్థానము.

గుణము లేకున్న డబ్బు ఇవ్వకుడు

"గుణము లేకున్న డబ్బు ఇవ్వకుడు" అనుపదమును మీ కెర్పడైన అంగీకరించినారో లేకున్న ఇప్పుడైనా అంగీకరించుడు, మీ ఆరోగ్యము చెడిన, నెమ్మది కెడున్న, కలనొప్పి, వాతరోగము ఇత్యాదులచే బాధపడుచున్న ఏకేమిస్టువద్దనైనా లేదా స్టోరులోనైన ఈస్టువైట్ బిళ్ళల సీసా నొకదానికొనుడు, అందులో కనుగరదగినతిని సేవించుడు, మీకు తృప్తిగలుగనున్న ఉత్తరబ్రిటిషు గ్యారంటీ సీలుతో సహా మాకు పంపుడు. మీ డబ్బు మీకు వాపసు ఇవ్వబడును, ఇర్వింగ్స్ ఈస్టువైట్ బిళ్ళలు అందరు కెమిస్టులవద్ద, స్టోర్లలో దొరకును.

సోల్ మాన్యుఫాక్చరర్సు:
ఇర్వింగ్స్ ఈస్టువైట్ లిమిటెడ్, వాట్‌ఫర్డు-ఇంగ్లాండు

YV. 10

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసి
హెడ్డాఫీసు: ఏలూరు.

శాస్త్రోక్తమైన, గుణవంతములయిన సమస్త ఆయుర్వేద ఔషధములు యుద్ధపూర్వపు ధరలకు విక్రయించబడును.

టోకులాసు ఉచితము.

అడ్వైజరుల సభ

మదరాసు, నవంబరు 18:—

మదరాసు గవర్నరుగారి అధ్యక్షతను నేడువయం 11 30 గం. నుండి 12-15 గం. వరకు అడ్వైజరుల సభ జరిగెను.

గంటల పంచాంగం

శ్రీ వృష నం॥ మార్గశిర శు॥ ప్రథమ 1941 నం॥ నవంబరు 19 బుధవారం.
బు॥ శు॥ పా॥ తె॥ 8-16 విశా॥ ఉ॥ 6-30 అనూ॥ తె॥ 4-50 వర్జ్యం ప॥ 10-3 మొ॥ 11-33 కు.
శు॥ ద్వితీయ నవంబరు 20 గురువారం.
నం॥ ద్వి॥ రా॥ 12-56 జ్యే॥ తె॥ 3-0 వర్జ్య ప॥ 9-58 మొ॥ 11-28 కు.

ఆంధ్రపత్రిక
1941 నం॥ నవంబరు 18 వ తేది
మంగళవారము

సింహళముతో ఒడంబడిక

సింహళ - భారతదేశముల సంబంధములను గురించి, భారత శాసనసభవారిచే ఆమోదింపబడిన, హుస్సేన్ భాయి లాల్జీగారి ప్రతిపాదన, సర్ గిరిజాశంకరబాజ్‌పాయిగారు కుదుర్చుకొని వచ్చిన యొడంబడికను త్రోసిరాజు చేయుచున్నది. ఆ యొడంబడిక బర్మాతో కుదుర్చుకొనిన ఒడంబడికయంత అవమానకరముగ లేకున్నను, భారతీయులయెడల చాల విచక్షణలతో నిండియున్న దనియు, దానియందు భారతీయులకు అంగీకరింపబడిన హక్కులను గూడ, ఆచరణయందు నమలు జరుపుకొనుట దుస్సాధ్యమనియు మే మిదివరకు సూచించియుంటిమి. హుస్సేన్ భాయి లాల్జీగారి ప్రతిపాదన ఈ లోపములను తొలగించుటకు ప్రయత్నించుచున్నది. ఉభయ పక్షములకును అంగీకార మగు యేదేని ఒక తేదీని నిర్ణయించి, ఆ నాటికి సింహళమున వసించుచున్న భారతీయులందరికును, ఆ నాటికి పూర్వము నిర్ణీతమగు కొంతకాలము సింహళమున నివసించుచున్న భారతీయులకును, సంపూర్ణమగు పౌరస్వత్వములనొసగవలెననియు, క్రొత్తగ నికమీద సింహళమున ప్రవేశించు భారతీయులకుగూడ న్యాయమగు షరతులకు లోబడి, సింహళీయులతో సరిసమానమగు పౌరస్వత్వములను సంపాదించుకొనుట కవకాశ మొసగవలె ననియు, హుస్సేన్ భాయిగారి ప్రతిపాదన దెలుపుచున్నది.

పై తీర్మానములయందలి సిద్ధాంతములకు సింహళీయులైనను ఆక్షేపింపజాలరు. ప్రస్తుత మీ వివాద మంతయు, ముఖ్యముగ సింహళమునకు జనియున్న భారతీయ పాటకజనుల వలన వచ్చినది. ఈ పాటకజనము, సింహళీయులు కోరి నందువలన వెళ్లిరేగాని తమంతగ తాము వలసపోయిన వారుగారు. అచట పని వారు లభింపక, సింహళమునందలి పారిశ్రామికులును, తే యాకు కాఫీ తోటల యజమానులును, భారతదేశమునుండి వీరిని గొనిపోయిరి. సింహళప్రభుత్వ మపుడు— ఆ విధముగ దీసికొనిపోబడిన భారతీయులందరకును సింహళీయులతో సరిసమానమగు పౌరస్వత్వముల నొసగెదమని వాగ్దాన మొనర్చిరి. అట్టివాగ్దానము లేనిచో, భారత ప్రభుత్వము పాటకజనుల వలసకు అనుమతి నిచ్చియుండెడిది గాదు. ఆ వాగ్దానముల నమ్మి వచ్చిన భారతీయుల కాయకష్టమే, సింహళ దేశపు పరిశ్రమలును, టీ, కాఫీ, తోటలును నేడిట్టి అభ్యున్నతస్థితి నందగలుగుటకు కారణమని సింహళీయులైనను అంగీకరింపకుండ నుండజాలరు. అట్టిచో, సింహళమునందలి భారతీయులింతవరకునుఅనుభవించుచున్న సరిసమాన పౌరస్వత్వముల తొలగించుట— వెనుకటి వాగ్దానములను భగ్నపరచుటయేగాక కృతఘ్నత యని గూడ చెప్పవలసి యున్నది. భారతీయులు అట్టి చర్యను తమంతగ తాము అంగీకరింపజాలరు. ఈ సందర్భమున హుస్సేన్ భాయిగారి ప్రతిపాదన యందలి సూచన యొక్కటే సులభముగ పరిష్కార మార్గముగ గనుపించుచున్నది.

ఇకముందు సింహళమునకు వలస పంపు విషయమున గూడ, భారత ప్రభుత్వమువా రనుసరింపదగు సిద్ధాంతముల గురించి యేవిధమగు అస్పష్టతయు నుండగూడదు. భారతప్రభుత్వమువారు వలస సమస్యలయందు, భారతీయుల ఆత్మగౌరవమును ప్రధానలక్ష్యముగ నుంచుకొనవలెను. అచటిప్రజలతో సరిసమానగౌరవములతో పరిగణింపబడుట కవకాశము లేని దేశములకు భారతీయులను వలసపోనీయరాదు. ఇటీవల కొన్ని వత్సరములుగా, భారత ప్రభుత్వమువా రట్టి నిశ్చయముతోడనే వ్యవహరించుచున్నారు. ఆ సిద్ధాంతమును ఇపుడు, సింహళము నందర్భమున నడలింపవలసిన అవసర మెద్దియు గనుపింపదు. హుస్సేనుభాయిగా రీసిద్ధాంతమును పురస్కరించుకొనియే, ఇకమీద సింహళమునకు పంపబడు పాటకజనమునకు గూడ, సరిసమాన హక్కులుండవలెననియు కాలక్రమమున నా దేశమునందే స్థిరమగు నివాసము నేర్పరుచుకొని సంపూర్ణ పౌరస్వత్వముల నందుటకు అవకాశములనొసగవలె ననియు గోరి యుండిరి. ఇవి భారతీయులు గోరు కనీసపు కోర్కెలు. వీని కనుగుణముగ లేని ఒడంబడిక యెద్దియు భారతీయుల సంతృప్తిపరుపజాలదు.

సింహళము గాని, బర్మా గాని అట్టి యొడంబడికలకు సుముఖముగ లేని యెడల ప్రభుత్వమువా రిపుడా ప్రయత్నములను విరమించుకొనుటయే యుత్తమము. అందువలన భారతదేశమున కిపుడు కొత్తగ గలుగునష్ట మెద్దియును లేదు. ఈ దేశమున ప్రజాబాహుళ్యమునకు వృత్తులు కల్పించుకొనవలసిన బాధ్యత భారత ప్రభుత్వముపై యుండనే యున్నది. కొలదివేలమంది ప్రజలు సాలీనా ఇతర దేశములకు పనులకొరకు వలసపోవుట వలన, సీ సమస్య తొలగదు. కనుక, ఇతరదేశములకు పాటకజనులను వలస పంపుటకు ప్రభుత్వమువా రాతురత జెంద నక్కర లేదు. విదేశములకు వెళ్లుచుండు పాటకజనమున కీదేశముననే పనులు కల్పించుకొనుట దుస్సాధ్యముగాదు. హుస్సేన్ భాయిగారు సూచించినటుల, వీరిని విదేశముల కంపుటకు బదులు ఈ దేశమునందే పరిశ్రమలను అభివృద్ధి పరచుకొనుటకు వినియోగింపవచ్చును. నేటి యుద్ధ పరిస్థితులవలన — అట్టి పరిశ్రమల యావశ్యకత మరింత ప్రస్ఫుటమైనది. కనుక ప్రభుత్వము వారు, సింహళముతో ఒడంబడిక కుదుర్చుకొనుటకు జరుపు రాయబారములందు, భారతశాసనసభా తీర్మానమున సూచింపబడిన సిద్ధాంతములను పూర్తిగ ననుసరించుట కేమాత్రము సంశయింపకుండు రని నమ్మెదము.

ఆంధ్రమహిళాభ్యుదయము

ఈ నెల 12 వ తేది కాకినాడ పట్టణమున పదునైదవ ఆంధ్రరాష్ట్ర మహిళాసభ జరిగినది. ఆ లోగటి దినమే గూడూరులో నెల్లూరుమండల మహిళాసభకూడా సమావేశమైనది. ఈ రెండుసభలలోను చేయబడిన ఉపన్యాసములును, తీర్మానములును ఆంధ్రదేశమున స్త్రీలలో కలిగిన ప్రబోధమునకును అభ్యుదయ కాంక్షకును నిదర్శనములని చెప్పవచ్చును. 'న స్త్రీస్వాతంత్ర్యమర్హతి' అను సూత్రమున కొకప్పుడు, ఏకారణముచేతగాని, చెల్లుబడి యుండినప్పటికిని అట్టి నమ్మకముల కీశతాబ్దమున పట్టుదప్పెనని దేశకాలపాత్ర పరిజ్ఞానము కలవారందరు గుర్తించియే యుందురు. జాతులకు స్వయంనిర్ణయము, వ్యక్తులకు స్వాతంత్ర్యము గమనింపబడు నీ రోజులలో స్త్రీ పురుషుల కభేదమును పాటించుట సహజము; సముచితము. మధ్యయుగమున కొంత మార్పు వచ్చినను వేదకాలమందు స్త్రీకి భారతవర్షమునం దిట్టి గౌరవార్హత లుండెడివనుట నిర్వివాదము. నేటికిని భారత స్త్రీలు రాజకీయముగ కొన్ని నాగరకదేశములందు కంటె ఎక్కువ హక్కుల ననుభవించుచున్నా రనియే చెప్పవలెను. శాసనసభలలోను, మంత్రివర్గములందును, స్థానికసంస్థలలోను అనేక రాష్ట్రములలో స్త్రీలు ఉన్నత పదవు లాక్రమించియుండుట ఇటీవల కొలది వత్సరములుగ మనము చూచుచున్న విషయమే. ఐనను, వివాహ విషయమునందును, వారసత్వము విషయములోను స్త్రీలకు పురుషులతో బాటు సమాన హక్కులు లేవు. ఇందువలవ సాంఘికముగ స్త్రీ లనేక యసౌకర్యములకు లోనగుచున్నా రనుట నిస్సంశయము. ఈ యసమస్థితి తొలగవలెనన్న, హిందూ న్యాయ శాస్త్రము తగు రీతిని సంస్కరింప బడవలెను. ఇందుకుగాను దేశమం దంతటను మహిళా సమాజములు నిరంతరాందోళనము కావింపదగును. స్త్రీ పురుషునితో సరిసమాన మగు హక్కులను కోరుచున్న దన్న, పురుషునితో బాటు బాధ్యత లను కూడ సమముగ వహించుటకు సిద్ధపడుచున్నదనియే భావించవచ్చును. గృహస్థధర్మమును, కుటుంబ సంరక్షణమును భారతస్త్రీకి ప్రథమ కర్తవ్య మని ఆంధ్రరాష్ట్రమహిళా సభాధ్యక్షురాలు శ్రీమతి సత్యనాథన్ సతీమణిగా రనిన మాట అనుభవసిద్ధము.

స్త్రీ జనాభ్యుదయమునకు అజ్ఞానము, అంధవిశ్వాసము నను రెండును ప్రధానాటంకములు. వీనిని పారద్రోలుటకు విద్య ముఖ్యావసరము. ఆంధ్రదేశము స్త్రీవిద్య యందు చాల వెనుకబడి యున్నది. పన్నెండు జిల్లాలకు చేరి ప్రత్యేక మాడువారికి ఒక్కకళాశాలయైనను లేకపోవుట చెప్పదగిన కొరతయే. శ్రీమతి బి. కామేశ్వరమ్మగారి విషయమై ఆంధ్రవిశ్వవిద్యాలయ సెనెటుసభయం దొక తీర్మానమును కూడ ప్రవేశపెట్టుచున్నట్లు తెలియుచున్నది. ఆంధ్ర సెనెటు సభ్యులీ తీర్మానమును ఆమోదింతురనియే నమ్ముచున్నాము. ప్రభుత్వమువారి విషయములో తమ బాధ్యతను గుర్తించి ఆంధ్రవిశ్వవిద్యాలయ యాజమాన్యమున ఆంధ్రదేశమునందు మహిళాకళాశాలను స్థాపించుటకు దగిన చేయూత నిచ్చెద రని మా యాశ.

భారతపారిశ్రామికాభివృద్ధి-ప్రభుత్వ బాధ్యత

దివాన్ బహదూర్ సి. యస్. రత్నసభాపతి మొదలియారుగారి సూచనలు

గుంటూరు ఇండియను చేంబరు ఆఫ్ కామర్సు ప్రారంభోత్సవము

జిల్లాకలెక్టరుగారి అధ్యక్షత

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, నవంబరు 17:—

"భారతపారిశ్రామికాభివృద్ధియే తమ అభివృద్ధి యని ప్రభుత్వమువారు గమనింపవలసియున్నది.....మన దేశము బాగుపడవలెనన్న, మొట్టమొదట ఆర్థికస్వాతంత్ర్యము సంపాదించవలెను. ఈ ఆర్థికసంపాదనకు ముఖ్యమైన పరిశ్రమలను, వాణిజ్యమును అభివృద్ధిచేయుట మన కర్తవ్యము" అంటూ దివాన్ బహదూర్ సి. యస్. రత్నసభాపతి మొదలియారుగారు గుంటూరు ఇండియను చేంబరు ఆఫ్ కామర్సు ప్రారంభోత్సవసందర్భమున జెప్పిరి. జిల్లా కలెక్టరు శ్రీ పి. అచ్యుతమీనన్‌గారు అధ్యక్షతవహించిరి.

నిన్న సాయంకాలము శ్రీయుత దండయ్యపంతులుగారి భవనములో గుంటూరు ఇండియన్ చేంబరు ఆఫ్ కామర్సు ప్రారంభోత్సవము, దివానుబహద్దరు శ్రీయుత సి. యస్. రత్నసభాపతి మొదలియారుగారు (దక్షిణ ఇండియా మిల్లు యజమానుల సంఘపు అధ్యక్షుడు, కోయంబుత్తూరు) జరిపిరి. జిల్లా కలెక్టరుగారగు శ్రీయుత పి. అచ్యుతమీనన్, ఐ. సి. యస్. అధ్యక్షతవహించిరి. సభకు చాలామంది వ్యాపారస్థులు విచ్చేసిరి.

గుంటూరు చేంబరు ఆఫ్ కామర్సు అధ్యక్షుడు శ్రీయుత వి. వి. పున్నయ్యగారు, శ్రీయుతులు రత్నసభాపతి మొదలియారు, అచ్యుతమీనన్‌గార్లకు స్వాగతమిచ్చిరి.

అధ్యక్షులు, ప్రారంభోపన్యాసకులు, పుష్పమాలాలంకృతులైన తరువాత, సభ ప్రార్థనతో మొదలిడెను.

గుంటూరు చేంబరు ఆఫ్ కామర్సు కార్యదర్శి యగు రాచపూడి వెంకటసుబ్బరావుతమ నివేదికయందు గుంటూరునందు వర్తకుల శ్రేయస్కరము కొరకు, "ది ఇండియను ఛేంబరు ఆఫ్ కామర్సు"అను పేరు స్థాపింపబడెనని చెప్పిరి. పెక్కుమంది వర్తకులు సభ్యులుగాచేరి సమ్మతి ప్రోత్సాహించవలెనని కోరిరి. ఈసంఘము 1941 సెప్టెంబర్ 28వ తేదీ రిజిష్టరుచేయబడినట్లు చెప్పిరి.

తరువాత ఆ సంఘాధ్యక్షులగు శ్రీయుత పున్నయగుప్త యం. ఎల్. సి. గారు శ్రీ దివాన్ బహదూర్ మొదలియారుగారికి స్వాగతపత్రము అర్పించిరి.

అధ్యక్షోపన్యాసము

అధ్యక్షులు శ్రీయుత పి. అచ్యుతమీనన ఐ. సి. ఎస్ గారు మాట్లాడుచు ప్రపంచక్లిష్టపరిస్థితులను గూర్చియు, యుద్ధపరిస్థితులను గూర్చియు, వాణిజ్యదురంతములను గూర్చియు చెప్పుచు, యుద్ధవిజయమే యిటువంటి సంస్థలకు దోహదమివ్వగలదనియు చెప్పిరి. ఈ ప్రభుత్వమువారు ఈ పరిశ్రమలకు, తగిన ప్రోత్సాహమిచ్చుచున్నారనియు, శాంతి పరిస్థితులు నేర్పడినగాని, ముందు యేమి సంభవించగలదో తెలియదని నుడివిరి.

ఇటువంటి సంస్థ మిక్కిలి అవసరమనియు, వర్తకులు దీనిని సద్వినియోగ పరచవచ్చుననియు, ఈ సంఘపు, అభివృద్ధికి, పరమేశ్వరుడు తోడ్పడు గాక యని దీవించిరి.

ప్రారంభోపన్యాసము

తరువాత సభా ప్రారంభోపన్యాసకులు సి. యస్. రత్నసభాపతి మొదలియారుగారు ఇట్లు నుడివిరి. (డాక్టరు మాకీమండ రామారావుగారు తెలుగనందు, ఉపన్యాసము తర్జుమాచేసి చెప్పిరి.)

వాణిజ్యమునకు దోహదము

ఈవాణిజ్యసంఘ స్థాపన ఈజిల్లా వాణిజ్యమున కంతయు దోహదమిచ్చునని నా ఆశయము. ఈసంఘపు అభివృద్ధి మీదనే యీజిల్లా వాణిజ్యాభివృద్ధి, దేశాభివృద్ధి, ఆర్థికాభివృద్ధి ఆధారపడియున్నది.

మనము యుద్ధసమీపమున నున్నామని గ్రహించవలెను. ఈ విషమపరిస్థితులయందు ఈ భారతదేశములోని అన్నిపార్టీలవారందరు యేకమైమనకేమి కావలెనో ప్రభుత్వమువారికి అందజేసిన, తప్పక మనస్వరాజ్యవాంఛను తీర్చగలరని నావిశ్వాసము. ఇటువంటిమార్గమే మనకును, బ్రిటిషు ప్రభుత్వమునకు శ్రేయోదాయకము, దీనిమీదనే అందరి అభివృద్ధి ఆధారపడియున్నది.

యుద్ధము-వాణిజ్యము

ఈ యుద్ధమే మన పరిశ్రమాభివృద్ధికి, వాణిజ్యాభివృద్ధికి, తోడ్పడును. ఈ సమయము మన మెప్పటికిని పోగొట్టుకొనకూడదు. ప్రభుత్వమువారు తమకు త్వరగా విజయము చేకూరవలెనన్న, మన పరిశ్రమలకు, వాణిజ్యమునకు తగిన ఉత్సాహమివ్వవలెను. ప్రభుత్వము వాతు కొన్ని సంవత్సరమునుండి "ఇనుము, ఉక్కు" పరిశ్రమకు ప్రోత్సాహ మిచ్చినందువలన, ఈ యుద్ధపు సమయములో, బ్రిటిషుప్రభుత్వమునకు చాల తోడ్పడినది గనక ప్రభుత్వమువారు దీనినుండి నేర్చుకొనవలసిన సూత్రమేమనగా, భారతీయ పారిశ్రామికవృద్ధియే, తమ అభివృద్ధికికూడా ఆధారమని తిప్పక గ్రహించవలెను.

కాని ఈ యుద్ధమువల్ల వర్తకులు యేలాగున బాధపడుచున్నారో నాకు బాగుగా తెలుసును. ఎగుమతి, దిగుమతులకు ఓడసౌకర్యము, ప్రయాణ అనుకూలములు, కావలసిన యంత్రసౌకర్యములు లేవని నాకుకూడ తెలుసును. కాని ప్రభుత్వమువారు, వర్తకులకు త్వరితముగా, తమ పీలైనంతవరకు, ఈ కష్టములను తొలగించవలెను.

వాణిజ్యము, పరిశ్రమలు, ఎక్కువలాభపు పన్ను, పొగాకుపన్ను, యిన్‌కంటాక్సు పన్ను, అమ్మకపుపన్ను, పెట్రోలుపన్ను, వీటిచే తాళలేక, వెనుకంజలు వేయుచున్నవి. ఈ ప్రస్తుత మద్రాప్రభుత్వమువారు అమ్మకపుపన్నులను తగ్గించినందుకు అభినందనీయులు కాని ఈపన్నును పూర్తిగా రద్దుచేయవలెను.

అట్లాంటికుచార్టరు

ఈ అట్లాంటికుచార్టరు మనదేశమునకు వర్తింపచేయలేదని సభలలోను పత్రికలలోను ఆందోళన జరుగుచున్నది. నాకుకూడ మన దేశము ఈచార్టరులో చేర్చలేదని మిక్కిలి విషాదము గలుగుచున్నది. శ్రీ చర్చిలుగారు ఈచార్టరు మనకువర్తింపదు అనిచెప్పిన వాక్యములు నాకు మిక్కిలి ఆశాభంగము కలుగజేసినవి. కాని మనముమాత్రం శ్రీయుత ఆనీగారుచెప్పినట్లు ఈచార్టరు వర్తింపచేసిన మాత్రమున మనకష్టములుతీరవు. మన దేశము బాగుపడవలెనన్న మొట్టమొదట ఆర్థికస్వతంత్రము సంపాదించవలెను. ఈ ఆర్థిక సంపాదనకు ముఖ్యమైన పరిశ్రమలను, వాణిజ్యమును అభివృద్ధిచేయుట మనకర్తవ్యము.

ఈ ప్రభుత్వమువారు యీ విషయములో మన పరిశ్రమలకు అభివృద్ధిచేయవలెనని, స్థాపించిన సంఘములకును, మొన్న శ్రీయుత ఏ. రామస్వామి మొదలియారుగారు, అసెంబ్లీలో మాట్లాడుచు, పరిశ్రమపరిశోధనకై ప్రతి సంవత్సరము 10 లక్షల రూ॥ విరాళము ప్రభుత్వమువారికిచ్చెదరని తెలియజేసినందుకు ప్రభుత్వమువారికి మన అభినందనములు

మన వాణిజ్యాభివృద్ధికి ప్రభుత్వమువారు అనుకూలపరిస్థితులను యేర్పచవలెనన్న విదేశీయప్రభుత్వపు వర్తకపు కమీషనర్ల స్నేహభావముతో మన వాణిజ్యమును జయప్రదముగా సాగించవచ్చును. కాని యిప్పుడు జరిగిన బర్మా, సీలోన్ ఒడంబడికలు చూచిన నాకే విషాదము గలిగించుచున్నది. కేవల ప్రభుత్వపువారి సహాయముమీదనే మనము ఆధారపడక, మన స్వంతశక్తులమీదకూడ ఆధారపడవలెను. అందుకు మీచేంబరు అటువంటిసంఘము ముఖ్యముగాతోడ్పడును.

ఈ సంఘమును ఫెడరేటెడ్ ఇండియను ఛేంబరు ఆఫ్ కమర్సుకు యేల చేర్చవలెనో చెప్పుచున్నాను. ఈ సమయములో సంఘబల మవసరము. యేకాభిప్రాయమవసరము. గనుక మీ రందరు తోడ్పడినగాని, భారతీయ ఛేంబరుకు బలమురాదు. గనుక మీ రందరితోను, నా అభిప్రాయము యేకీభవించి, ఈ ఛేంబరుకు ఫెడరేటెడ్ ఛేంబరుతో చేర్చుమని ప్రార్థించుచున్నాను.

మీ సంఘము అభివృద్ధిచెందు గాక! మీకు నా అభివందనములు!!

ఈ సమయమున ఈసంఘమునకు ఈసభకు జయముకలుగవలెనని పంపిన పెద్దల అభివందనములు కార్యదర్శిగారిచే చదువబడెను.

తరువాత ఈ ఛేంబరువల్ల గలుగు లాభములనుగూర్చి శ్రీయుతులు మద్ది వెంకటసుబ్బయ్యగారు, బాబు గోవిందరావుగారు, రావు బహదూర్ తెల్లాప్రగడ జాలయ్యశ్రేష్ఠిగారు, మద్ది వెంకటరంగయ్యగారు, తదితరులు ఉపన్యసించిరి.

శ్రీయుత పి. అచ్యుతమీనన్ తమ ఆంగ్లోపన్యాసమందు జవాబు చెప్పుచు, ప్రభుత్వము జరుగవలెనన్న పన్నులు అవసరమనియు, కాని ఎక్కువపన్నులను తక్కువ చేయమని అడుగుటలో తప్పులేదనియు నుడివెను. యుద్ధప్రయత్నములో విజయము మొందవలెనన్న మీఅందరి సహాయ మవసరమనియు విజయమే మీ అభివృద్ధికి తోడ్పడునని.

శ్రీమద్దిసుదర్శనముగారి వందనములతో సభ జయప్రదముగా జరిగెను. రాత్రి శ్రీయుత రత్నసభాపతి మొదలియారుగారికి, అచ్యుతమీనన్‌గారికి, ఈ ఛేంబరు అధ్యక్షుడైన శ్రీపున్నయ్య ఎం. ఎల్. సి. గారు, శ్రీ మానుసుంట్ల నాగరత్నం పొగాకుఫ్యాక్టరీలో గొప్పవిందొ సంగిరి.

గాంధిమహాత్ముని మౌనవ్రతం

నాయకులు మహాత్ముని సందర్శించుట

వార్ధా, నవంబరు 17:—

రాజగోపాలాచారి గారు, రాజేంద్రప్రసాదు, ఆచార్యకృపాలానీ, పట్టాభిసీతారామయ్య, శ్రీమతి కమలాదేవిగార్లు మహాత్ముని సందర్శించుట కీవారళ వార్ధానుంచి మోటారు కార్లలో నేవాగ్రామం వెళ్ళిరి. ఈవారళ మౌనవ్రతంగనక మహాత్ముడు వీరు చెప్పిన సంగతులు లని వీరికి నోటితో జవాబు చెప్పడానికిపీల్లేదు. అన్ని సంగతులను వీరు మహాత్మునకు తెలియజేస్తారు. మహాత్ముడు వాటిని శ్రద్ధగా వింటాడు. (అ. ప్రె.)

బొంబాయి అసెంబ్లీ స్పీకరు

శ్రీ జి. వి. మౌలాంకరుగారు ఎర్రవాడ జెయిలునుండి విడుదలైరి

పూనా, నవంబరు 18:—

ఎరవాడ జెయిలునుండి బొంబాయి అసెంబ్లీ స్పీకరు శ్రీ జి. వి. మౌలాంకర్ గారు నేడు మధ్యాహ్నము 12-30 గంటలకు ఎరవాడ జెయిలునుండి విడుదలైరి. శ్రీ మౌలాంకర్ మధ్యాహ్నం 3-25 గంటలకు రైలులో బయలుదేరి టెలెగాన్‌లోదిగి అక్కడనుండి 5-30 గంటలకు రైలులో బయలుదేరి రాత్రి 9 గంటలకు దాదరుస్టేషను చేరెదరు. రేపు బయలుదేరి అహ్మదాబాద్ గురువారం ఉదయానికి చేరుకుంటారు.

హిందుస్థాను టైమ్సు

ప్రింటరు పక్షమున జుర్మానాను ఖర్చులను చెల్లించుట

అలహాబాదు, నవంబరు 17:—

న్యాయస్థాన ధిక్కరణపుకేసులో హిందుస్థాను టైమ్సు పత్రిక సంపాదకుడు దేవదాసు గాంధిగారికిన్నీ, ప్రింటరు దేవీప్రసాద శర్మగారికిన్ని జుర్మానా వేయబడెను. మీరటు బిలేఖరి సింపులుగారికి శిక్ష వేయబడెను. అందువల్ల దేవదాసుగారు జుర్మానాను చెల్లించుటకు నిరాకరించి జయిలుకు వెళ్లారు. ప్రింటరు శర్మగారి పక్షమున యీవాళ కోర్టులో జుర్మానా 500 రూపాయలను గవర్నమెంటు అడ్వకేటు ఖర్చుల నిమిత్తం 480 రూపాయలను కూడా చెల్లించారు. ఒకరోజుకు 80 రూపాయలచొప్పున 6 రోజులకు ఖర్చులు 480 రూపాయలు.

(అ. ప్రె.)

★ వ్యాఖ్యలు-విమర్శలు ★

పాపంచేస్తే ప్రాయశ్చిత్తం; నేరంచేస్తే శిక్ష; అల్లరిచేస్తే దెబ్బలు-ఈవిధంగా ప్రతిక్రియలు నిర్ణయించడం ఎక్కువ కష్టమైన పని కాదు. మతాధిపతులు ఆంక్షలు విధిస్తారు. ప్రభుత్వాధికారులు శిక్షలు విధిస్తారు. విద్యాధికారులు దెబ్బలు కొడ్తారు. ఇదంతా దండనోపాయం. వ్యాధి వస్తే మందు చెయ్యడంకన్నా, వ్యాధిలేకుండా కాపుదల చెయ్యడం ప్రశస్తం. బౌషధం కంటె అంగరక్షు మేలన్నారు. ఈధర్మసూత్రాన్ని ప్రభుత్వాధికారులు ముఖ్యంగా గమనించి అనుష్ఠించాలి.

* * *

ద్రోహచింతతో కూడిన నేరాలు ఘోరమైన నేరాలు. ద్రోహచింతలేనివి పెద్దప్రమాదం లేనివి స్వల్పనేరాలు.

* * *

రోడ్డు ప్రక్కను జనులు శంకానివృత్తి జేసికొనడానికి మరుగుదొడ్లను మ్యూనిసిపాలిటీలు నిర్మించినప్పటికిన్నీ ఆ మరుగుదొడ్లను ఉపయోగించకుండా, రస్తాల ప్రక్కనే కాలకృత్యాలు నిర్వర్తించడం ప్రజారోగ్య చట్టనిబంధనలను ఉల్లంఘించినట్లవుతుంది. కనుక అదినేరమే. కాని స్వల్పనేరం. ఇటువంటివే న్యూసెన్సు కేసులు. ఇటువంటిస్వల్ప నేరాలను విచారణ చెయ్యడానికి పెద్ద పెద్ద జీతాలు యిచ్చి దండనాధికారులను (మేజస్ట్రీటులను) నియమించడం చాలా ఖర్చుతోకూడిన పని. కనుక, సెలజీతాలు లేకుండా గౌరవార్థం పని చేసేటటువంటి పెద్దమనుష్యులను ఆనరరీ మేజస్ట్రీట్లుగానియమిస్తూ వారికే యీకేసుల విచారణాధికారం గవర్నమెంటు ఒప్పగిస్తున్నారు.

* * *

ఆనరరీ ప్రెసిడెన్సీ మేజస్ట్రీట్ల సంఘము యొక్క వార్షికసమావేశం నిన్న సాయంకాలం మద్రాసులో జరిగింది. మదరాసు ప్రభుత్వపు సలహాదారుగాఉన్న శ్రీ టి జి. రూథరుఫర్డు, ఐ. సి. యస్. గారు ఆసభకు అధ్యక్షతవహించి ఒక విషయం విశదీకరించారు.

* * *

"ఇటీవల నేను మదరాసులోని ఎగ్మూరు పోలీసుకోర్టుకువెళ్లినాను. కోర్టులోనివేర్పరు వ్యవహారమందిరాలు తనిఖీచేసినాను.

చిన్నచిన్న కేసుల విషయంలో అపారమైన శ్రమతోకూడిన కార్యకలాపం జరుగుతున్నది. ఒక్కొక్క చిన్నకేసు పరిష్కారంలో గవర్నమెంటుకు ఎంత ఖర్చు తగులుబడి అవుతోందో లెక్కకట్టడం కష్టసాధ్యం. కాని, కేసు 1 కి రూ 3 అవుతున్నదని నేను అనుకుంటాను. సర్కారుకు ఇంతఖర్చు కల్పించిన మనిషి 0-4-0 జరిమానాతోను లేదా 0-8-0 జరిమానాతోను తప్పించుకొని పోవడం పరిహాసంగా వుంది. వీలైనంతవరకు ఇటువంటి న్యూసెన్సు కేసులను తగ్గించవలసినదిగా పోలీసువారికి యాదాస్తులు పంపబడినవి. రస్తాలమీద పరకులు అమ్ముతూ ఉండే వాళ్ళను, ఇతర న్యూసెన్సులు చేసేవాళ్ళను పోలీసువారే ఒకటిరెండుసార్లు మందలించాలి. తిరిగి అదేపని వాళ్లుచేసి, పట్టుపడితే, అటువంటివాళ్ళకు హెచ్చుగా, మిగిలిన వాళ్ళందరికీ బుద్ధివచ్చునట్లుగా, దండన విధించాలి. పాపం! పేదవాళ్ళకు పెద్ద జరిమానాలు విధిస్తే చెల్లించలేరు; చెల్లించరు అని దయదలచే వాళ్లు ఒక్కసంగతి జ్ఞాపకం ఉంచుకోవాలి. వాళ్లకు బుద్ధివచ్చేటట్లు శిక్షలు వేస్తేనేగాని, న్యూసెన్సు కేసులు చేసేవాళ్లకు ప్రజారోగ్య క్షేమనియమజ్ఞానం కలుగదు."

* * *

ఇంతోమాట కూడా రూథరుఫర్డుగారు అన్నారు.

"ఎగ్మూరు పోలీసుకోర్టులోని లాకప్‌లో (బందిఖానాలో) ఖైదీల సమ్మర్దన ఎక్కువగా ఉంది. ఆ బందిఖానా చూస్తే చాలా ఘోరంగావుంది. దానిని కొంత అభివృద్ధిచెయ్యాలి. చిన్నగదులో శిక్ష లనుభవించే వాళ్లను మద్రాసులోని పెద్దజెయిలులో ఉంచడానికి చోటులేదు. అందువల్ల అటువంటివారికోసం ప్రత్యేకంగా ఒక సబ్‌జెయిలును ఏర్పాటు చెయ్యవచ్చు."

* * *

రూథరుఫర్డుగారి లెక్కప్రకారంగానే, ఒక్కొక్క న్యూసెన్సుకేసుపరిష్కారానికి అధమపక్షం రూ 3 లు ఖర్చు అవుతోంది. అయితే, కేసు పరిష్కారమైన తర్వాత శిక్ష విధించడంవల్లను, వాళ్లు జరిమానాలు యివ్వలేక పోవడంవల్లను, బందిఖానాలో ఉంచబడిన జనంకూడా హెచ్చుగా ఉన్నారు. బందిఖానాలో ఉన్నరోజులలో వాళ్ళకోసం అయ్యేఖర్చుకూడా లెక్కచూస్తే ఒక్కొక్క న్యూసెన్సుకేసుకు రూ॥ రూథరుఫర్డుగారుచేసిన అంచనాకంటె అనేకరెట్లు ఖర్చు అవుతుంది. జీతం పుచ్చుకోకుండా ఆనరరీ మేజస్ట్రీట్లు పనిచేస్తున్నప్పటికీ, ఇంతఖర్చు అవుతోంది. దీనినిబట్టిచూస్తే ఈ న్యూసెన్సు కేసు విచారణలో పెద్దన్యూసెన్సుగాఉంది సర్కారుకు.

* *

ఆంధ్రవ్యాన్ని మ్యూనిసిపాలిటీలకు యిచ్చి ఎక్కువ మరుగుదొడ్లను కట్టించవచ్చు. ప్రజారోగ్య క్షేమకరమైన యితర సౌకర్యాలు ఏర్పాటుచేసి, రస్తాలమీద రహదారులకు అడ్డంగా అంగళ్లుపెట్టకుండా ఏజైనా భద్రమైనప్రదేశాలు ఏర్పాటుచెయ్యవచ్చు. ప్రజలను ప్రబోధించి ఆరోగ్యకరమైన పద్ధతులు నేర్పవచ్చు. ఆ ప్రచారప్రబోధానికి ద్రవ్యం కొంతఖర్చు పెట్టవచ్చు. ఆనరరీ మేజస్ట్రీటు కోర్టులనుకూడా తగ్గించవచ్చు.

* * *

ఈ యుద్ధం రోజులలో ముఖ్యంగా యిటువంటి ఖర్చులుమాత్రం సర్కారుకు తగ్గాలి. ఈ విషయం ఆనరరీ మేజస్ట్రీట్లు కూడా గమనించి వారు ప్రజాప్రబోధానికి ఎక్కువ సౌమ్యంగా తోడ్పడాలి.

మాస్కోరంగమున 'సోవియటుగమనము

టులావద్ద మూడుజర్మను రెజిమెంట్ల పలాయనము

లెనిన్‌గ్రాడువద్ద నేవానదిపొడుగున రష్యను పురోగమనము

టిఖవిన్‌వద్ద పరిస్థితి కొంత విషమముగానున్నది

లండను, నవంబరు 17:—

మాస్కోరంగమున జర్మను ఒత్తిడిని తగ్గించడానికిగాను సోవియటుసేనలు అనేక టాంకులసహాయంతో ఆదివారంనాడు ఒక బదులుదాడి జరిపిన విని బర్లిన్‌లో అర్ధాధికారప్రకటన తెలిపినది. ఆదాడి భగ్నమైనది. కొద్దిసేపు తీవ్రమైనయుద్ధం జరిగినది. 21 టాంకులనువదలి, రష్యనులు వెనకకు వెళ్లిపోయిరి. కొత్తసైన్యదళములను దూకించి జయంసాధించుటకు జర్మనులుచేసిన యత్నములను జర్మను డైవుబాంబర్లు భగ్నమొనర్చినవి, అని జర్మనులు తెలుపుచున్నారు.

లెనిన్‌గ్రాడును జర్మనులు ఇంకా పూర్తిగా చుట్టివేయలేదనిన్ని, ఆపట్టానికి తక్కినరష్యాభాగాలకు రాకపోకలు జరుగుచున్నవనిన్ని లండనులో అంటున్నారు.

మాస్కో, నవంబరు 18:—

సోవియటు నడిరాత్రిప్రకటనలో దినమంతా అన్నిరంగములలోను యుద్ధముజరిగినట్లును, ముఖ్యంగా కాలినిన్‌వైపున, నైరతిరృంగమున ఒకప్రాంతమున యుద్ధం మరీదారుణంగా నుండినట్లును తెలిపిరి. నవంబరు 16 న 21 జర్మనువిమానములు నాశనమొనర్పబడెను. రష్యనువిమానములు ఆరు నష్టమైనవి. నవంబరు 16 న మాస్కోసమీపమున ముందు తెలిపినట్లు మూడుగాక 11 జర్మనువిమానములు నాశనమొనర్పబడినవి.

నవంబరు 16 రాత్రి రష్యనుసేనలు అన్నిరంగములలోను శత్రువుతో పోరాడిన విని సోవియటు మిట్టమధ్యాహ్నప్రకటన తెలిపినది.

టులావద్ద జర్మనుసేనల పలాయనము

మాస్కో, నవంబరు 17:—

టులాపై విజృంభించి, ఆనగరమును పట్టుకొనుటకు సంసిద్ధమగుచున్న మూడుజర్మను రెజిమెంట్లు భీకాహంతో పారిపోయినకథను రెడ్‌స్టార్ పత్రికావిలేఖరి తెలుపుచున్నాడు:

"టులా దక్షిణశాఖలలో నుండి జర్మనులు పారిపోయిరి. అక్కడ టోపీలు, పెద్దబూట్కాలు, జోళ్లు, గుండ్లు గ్రేనేడ్లు, తుపాకులు మరఫిరంగులు పెద్దఫిరంగులు, టాంకులు విస్తారంపడియుండినవి. శనివారం వేకువన రెండు సోవియటు కాల్బలరెజిమెంట్లు శత్రువుపై దూకినవి. అప్పుడు సోవియటు శతఘ్ని దళములు అగ్నివర్షమును జర్మనులపై కురిపించినవి. జర్మనులు కాలికి బుద్ధి చెప్పిరి. కాని వెనకవైపునుండి తుపాకులు, మరఫిరంగులు మండుచున్న గనుల మధ్యన చిక్కుకొనిరి. అని ఆవిలేఖరి తెలుపుచున్నాడు.

లెనిన్‌గ్రాడు రంగమున సోవియటు గమనము

మస్కో, నవంబరు 17:—

రెండువారములకుపైగా జర్మనులు లెనిన్‌గ్రాడుకు ముందు నిలుపుకొనుచుండిన స్థానములనుండివారిని తరిమివేసి, రష్యనులు N నది (బహుశా నేవానది) ఎడమగట్టువెంట క్రమంగా ముందుకు సాగుచున్నారు. అని సోవియటు వార్తాసంఘము లెనిన్‌గ్రాడ్‌నుండి తెలిపినది. శత్రురక్షితస్థలములపై తీవ్రంగా శతఘ్నులు ప్రయోగించి, అక్కడి రాలా ప్రతి అంగుళము భూమినికూడ బలవంతంగా లాక్కొనుచున్నారు. సోవియటు బాంబర్లు, నిమ్నగామివిమానములు సోవియటు శతఘ్నులు కలిసి శత్రుశతఘ్నుల నోరుయూయించి రష్యన్ కాల్బలమునకు దారి యేర్పాటు చేసినవి. నష్టమైన స్థలములను తిరిగి సంపాదించుటకు జర్మన్‌లు పదేపదే దాడులు దాడులు జరిపిరి కాని అవన్నీ భగ్నమైనవి. జర్మన్‌లకు చాలా జననష్టం కలిగించి, సోవియటు సైనికులు చాలా శత్రు సామగ్రిని పట్టుకొనిరి.

కరేలియన్ రంగమున సోవియటు పురోగమనము

మాస్కో, నవంబరు 17:—

కరేలియను రంగమునందు సోవియటు సేనలు జర్మనులపై పక్కవాటుగ దెబ్బతీసి, అనేకముఖ్యమైన చోట్లను పట్టుకొని చాలా మైళ్లు ముందుకు పోయినవని ఆ రంగమున నున్న ప్రవ్దా పత్రిక యుద్ధ విలేఖరి తెలుపుచున్నాడు.

గత రెండు వారములలో కిష్టెంగా ప్రాంతమున జర్మనుదాడులు విఫలమైనవి. మొదటి పదిదినములయుద్ధంలో జర్మనులు 4 వేల మంది హతులైరి.

టులావద్ద మార్పులేదు

టులాను ఉత్తరమునుండి, ఆగ్నేయమునుండి చుట్టివేయుటకు కక్షార వ్యూహము వేసి, జర్మనులు ఉత్తరవైపున రష్యను శ్రేణులలోనికి చొరబడియుండిరి. అక్కడనుండి వారిని వెనకకు నెట్టుటకు సోవియటుసేనలు గట్టియత్నములు చేయుచూ పోటు సాగించుచున్నవి. జర్మనులు దిట్టంగా ప్రతిఘటించి, పలుమారు బదులుదాడులు జరిపిరి. కాని సోవియటు సేనలు పశ్చిమంగా ముందుకుసాగి, ఆదివారం ఉదయం తిరిగి దాడి ప్రారంభించినవి. టులావద్దగాని, టులా ఆగ్నేయ ప్రాంతములందుగాని ముఖ్యమైన మార్పులు ఏమీ జరగలేదని ప్రవ్దాపత్రిక విలేఖరి తెలుపుచున్నాడు.

రేబిచీ ద్వీపకల్పస్థితి

యుద్ధం ప్రారంభమై అయిదువారములపైన అయినది. అయినా యూరోపియను రష్యాలో ఉత్తరాగ్రమునున్న రేబిచీ ద్వీపకల్పం ఇంకా సోవియటు ఆధీనంలోనే యున్నది. అని రెడ్‌స్టార్ పత్రిక తెలుపుచున్నది. అనేకజర్మను డివిజనుల నెదిరించిన చిన్న రష్యనుబలములు పారిపోవుచుండగావాటిని సోవియటు సేనాని ఆపి సమీపమున కొండలపైనున్న శతఘ్నులను ప్రయోగించి జర్మనులను రేబిచీ ద్వీపకల్పమునుండి తరిమివేసెను. అప్పటినుండి ఈ కొండలపై జర్మనుదాడులన్నీ భగ్నమొనర్పబడినవి. చుట్టూ అనేకమైళ్ళ వరకు ప్రతిఅంగుళం భూమికూడా సోవియటు శతఘ్నులచే అదుపులోనున్నది. నార్వేనుండి పెట్సామోకు నాజీసేనలను సరఫరాలను తీసుకొనివెళ్లుచుండిన అనేక నావలను కోస్తా శతఘ్ని దళములు ముంచివేసినవి. రేబిచీ ద్వీపకల్పము నిండా జర్మనుదండయాత్ర ప్రారంభమైన తర్వాతనే భూగర్భ రక్షణలు ఏర్పాటుచేయబడినవి. జర్మనులు చూస్తుండగానే నిర్మింపబడినవి. సైనికస్థానాలు వేయబడినవి. పెట్సామోప్రాంతమున జర్మనులు రేబిచీపై కేంద్రీకరించినారు, అది మర్మాంకుకు సముద్రమార్గాలను రక్షిస్తున్నది.

స్వీడిషు కథలు

స్టాకహోం, నవంబర్ 17:—

రష్యాలో మంచు గడ్డకట్టుటకు జర్మనులు ఆదుర్దాతో ఎదురుచూచుచుండిరి. కాని ముందుకు సాగి పోగలమని అనుకున్నవారికి ఇప్పుడు యెక్కువ సంతోషంకలుగకున్నది. ఏలనగా, మంచేమో యావత్తురంగమున గడ్డకట్టినది. కాని దానితోపాటు రష్యను ప్రతిఘటనకూడ హెచ్చినది. అందువల్ల జర్మనులు చలికాలానికి ఒకచోట స్థావర మేర్పరుచుకొనవలసివచ్చుచున్నది. రాయివలె గడ్డకట్టిన మంచుభూమిలో వారు అమితశ్రమపడవలసివచ్చుచున్నది.

సెబాస్టపోలు కోటలలో ఒకదానిని జర్మనులు పట్టుకొన్నట్లు తెలిపినారు. సెబాస్టపోలు రక్షణల బలం, సైజుబట్టి ఇదేమంత ప్రమాదకరమైనదని ఇక్కడ భావించుటలేదు.

అనేకచోట్ల రష్యనులదే ఇప్పుడు పైచేయిగానున్నది. కాని టిఖవిన్ ప్రాంతమున (లెనిన్‌గ్రాడు రంగము) పరిస్థితి మాత్రము కొంతవిషమంగా నున్నదని భావిస్తున్నారు.

ఉత్తర ఫిన్నిషురంగమున నడిరాత్రి సూర్యుడుండుట బదులు నిరంతరం చీకటి కాలం వచ్చుటవల్ల అన్ని గొప్ప యుద్ధప్రక్రియలు కొంత కాలము వరకు ఆగిపోయినవి.

ఫిన్నిషుబిల్లాలలో గోరిల్లాల పని

మాస్కో, నవంబరు 17:—

ఫిన్నిషుబిల్లాలలో కామ్రేడు బి నాయకత్వము క్రిందనున్న సోవియటు గోరిల్లా దళములు 16 వంతెనలను, 100 కిలామిటర్ల టెలిఫోను తీగెను నాశనంచేసినవి, అని సోవియటు మిట్ట మధ్యాహ్న ప్రకటనకు అనుబంధం తెలిపినది. వారిని శిక్షించుటకు వచ్చిన జర్మనులతో పోరాడి 12 మందిని చంపిరి. మరొక సారి పోరాటమున తామే మీ నష్టపడకుండా 16 మంది జర్మనులను హతమొనర్చిరి. 10 మందిని గాయపరచిరి. యుద్ధసామగ్రియున్న ఒక జర్మను నావ అక్టోబరు మాసమున గోరిల్లాలు ముంచిరి.

టిఖవిన్ పతనంవల్ల రష్యనులకు నష్టములు

లండను, నవంబర్ 17:—

లెనిన్‌గ్రాడుకు తూర్పున టిఖవిన్‌ను ఆక్రమించినట్లు జర్మనులు తెలిపినారు. అందువల్ల రష్యనులకు మూడువిధాల నష్టం కలుగుచున్నది.

(1) అది ఆ ప్రాంతమున ముఖ్య రైల్వే కూడలి స్థలము.

(2) రష్యా ఇతర ప్రాంతాలతో వాలాగ్దా మార్గమున లెనిన్‌గ్రాడుకు మిగిలియున్న ఒక్క సంబంధముకూడా టిఖవిన్‌తో పోయింది. (3) యూరోపియను రష్యాలో నున్న బాక్సయిటు గనులన్ని ఆక్కడనే ఉన్నవి. అక్కడినుండి వాల్కావుస్ట్రాయి, జాఫరోజేలోనున్న అల్యూమినం కర్మాగారాలకు ముడిసరుకు పంపబడుచుండేది. ఇకమీద, ఇటీవల యూరల్సు గనులపైనే రష్యా ఆధారపడవలసి యుండును, అని జర్మను పరిహాస్యనవన్న సైన్సు పత్రిక ప్రత్యేకవిలేఖరి తెలుపుచున్నాడు.

ఫిన్లండుపై జర్మను ఒత్తిడి

యుద్ధం సాగించవలెనని బోధ

టెర్వోవెను, సెస్సింకుహార్టుల యత్నములు

లండన్, నవంబర్ 15:—

రష్యా - ఫిన్లండు యుద్ధంలో మధ్యవర్తిత్వము చేస్తానని యునైటెడుస్టేట్సు చెప్పిన మాటను ఫిన్లండు ఒప్పుకుంటే, కలుగబోవు ప్రమాదం రాకుండ తప్పించుటకు జర్మనీ ప్రయత్నిస్తున్నది అని డెయిలీ టెలిగ్రాపు పత్రికయొక్క స్టాకహోంలోని ప్రత్యేక విలేఖరి నవంబరు 14వ తంతినంపెను.

నార్వేలోని నాజీగలాటీయరు టెర్వోవెను ఇవాళ ఉదయం విమానములో ఫిన్లండుకు వచ్చినాడు. తెల్ల సముద్రంలో దండయాత్ర సాగించవలె ననిన్నీ, యూరపులో జర్మనీయొక్క నూతనవ్యవస్థతో ఫిన్లండు మరింత ఎక్కువగా సహకరించవలె ననిన్నీ ఫిన్నిషు నాయకులకు బోధపరచవలెనని ఆతడువచ్చినాడు. దానితోపాటు హాలెండులో నాజీగలాటీయరు అయిన డా॥ సెస్సింకార్టు ఇటీవల బర్లిన్‌లో టెర్వోవెనుతో సంప్రదించి జర్మన్ క్రేడ్‌కమిషనరుగా హెల్సింకికి రానున్నాడని తెలిసింది.

వారిద్దరు సంప్రదించుటకుముందు, తమ ఆధీనంలో నుండే దేశాలలో, ముఖ్యంగా స్కాండినేవియాలో ఇంకా గట్టి విధానం అవలంబించవలెననిన్నీ, ఫిన్లండును నూతన వ్యవస్థకు అనుగుణ్యంగా తిప్పుటకు చర్చలు తీసుకొనవలెననిన్నీ, హిట్లరుకు స్వయంగా ఒక నివేదికను వారు తయారుచేసినారని స్టాకహోం మిత్రమండలి బృందములకు తెలిసినది.

ఉత్తరనార్వేలో పర్యటనంచేసి ఆస్లోకు విన్న తిరిగివచ్చినమీదట, నాజీలతో సహకారముచేయుటకు అంగీకరించనివారికి ఆపారసరపరాలు ఇవ్వబడనని టెర్వోవెను ఆజ్ఞాపించెను. దీనినిబట్టి ఆక్రమిత దేశాలలో, జర్మనులు మరింత కఠినంగా ప్రవర్తింతురని తెలియగలదు.

ఫిన్లండు వ్యవహారంలో జర్మనీ మర్యాదగా వర్తిస్తుందని అనుకొన్నారుగాని ఈ యిద్దరు నాజీపార్టీ నాయకుల రాకవల్ల తమ యిష్టప్రకారం వర్తించని రాజ్యాలపై నాజీలు బలప్రయోగము చేయుదురనుటకు మరొక నిదర్శన మేర్పడినది.

బ్రిటిషు క్యాబినెటు

శీఘ్రంలో మార్పుకలుగవచ్చును

లండన్, నవంబరు 17:—

బ్రిటిషుప్రభుత్వమందు తానేమిమార్పులు చేయ నుద్దేశించలేదని చర్చిలుప్రధాని యిటీవల కామన్సుసభలో దెలిపిరి. అయినప్పటికి ప్రభుత్వసభ్యులు ఒకరు యిద్దరు జబ్బుగా నుండుటవల్ల తప్పక కొంతమార్పు అనివార్యమగవచ్చునని రాయిటరు విలేఖరికి దెలుపుచున్నాడు. లీబరుబ్రూకుప్రభువు ఉబ్బసంవల్ల చాలాకాలంనుండి బాధపడుతున్నారు. వారు విశ్రాంతిబడయుటకు ప్రభుత్వసభ్యత్వం వదలుకొనియెడల చర్చిలుగా రప్పుడు తన క్యాబినెటులో తప్పక అవసరమైనమార్పులు చేయవలసియుండును.

లిట్వినావు విమానం టెహరాన్ చేరెను

టెహరాన్, నవంబరు 17: —

దాదాపు 200 మైళ్లు దూరమున మంచుతుపాను చెలరేగుచున్న సమయమున కాస్పియను సముద్రమును విమానంలో దాటి తుదకు టెహరాన్ చేరినట్లు సర్ వాల్టరు మాంక్టన్ గారు రాయిటరు విలేఖరితో జెప్పిరి. వారితో యం. లిట్వినావు, స్పీన్ హార్డుగారు కూడా యుండిరి. ఇంత తీక్ష్ణమైన అననుకూల వాతావరణములోకూడా విమానమును క్షేమంగా నడిపిన రష్యనుపైలటు సామర్థ్యమును వారు ప్రశంసించిరి.

యుద్ధమందు రష్యనుధైర్య మేమాత్రం చలించలేదనియు, మస్కోలలోనే యింకా ప్రచండముగా యుద్ధం జరుగుచున్నదనియు వారు తెలిపిరి.

జపాను ప్రత్యేకప్రతినిధి

అమెరికా విదేశాంగ మంత్రితో సంభాషణ

ఒడంబడిక కుదురవలెనని జపాను ఆదుర్దా

చైనా విషయమున అమెరికా గట్టిపట్టువదలునట్లు లేదు

వాషింగ్టన్, నవంబరు 18:—

రాయబారములు సాగించుటకు జపాను పంపిన ప్రత్యేక ప్రతినిధియగు కురుమూగారును, అమెరికా సంయుక్త రాష్ట్రములలో జపాను రాయబారియగు నోమూరాగారును కలసి అమెరికా సంయుక్త రాష్ట్రముల విదేశాంగమంత్రియగు కార్డెల్ హల్ గారితో 20 నిమిషములసేపు సంభాషించిరి. అనంతరము రూజ్వెల్టుగారి వద్దకుపోయిరి. 20 నిమిషములపాటు తాము ఏయే విషయములను గురించి మాట్లాడిరో తెలుపుటకు హల్‌గారును కురుమూగారును నోమూరాగారును నిరాకరించిరి.

బ్రిటనుకు తెలుపబడును

ఈ సంభాషణల ధోరణిని అమెరికా సంయుక్త రాష్ట్రములు ఎప్పటికప్పుడు బ్రిటనకు తెలియజేయుచుండును.

జపాను సమాధాన సంసిద్ధత

రాయిటరు విలేఖరి, సంగతిసందర్భములనుగురించి చర్చించుచు ఇట్లు తెలుపుచున్నాడు:—

"అమెరికా సంయుక్త రాష్ట్రములతో జపాను యుద్ధము పెట్టుకొనిన మరుక్షణమున బ్రిటను జపానుపై యుద్ధము ప్రకటించునని చర్చిలుగారు చెప్పినతర్వాతనే కురుమూగారు జపానునుండి అమెరికా సంయుక్త రాష్ట్రములకు రాయబారములకుగాను బయలుదేరిరి. కాబట్టి చర్చిలుగారి ప్రకటన జపానులో కదలికలిగించినదనుట నిస్సంశయము. ఇప్పుడు కురుమూగారు అమెరికా సంయుక్తరాష్ట్రములతో కొనసాగించుచున్న సంభాషణలలో చర్చిలుగారి ప్రకటన మూలంగా జపానువైఖరిలో కలిగిన మార్పుయొక్క ఫలితము కనబడును. బ్రిటను, అమెరికా సంయుక్తరాష్ట్రములు చైనాకు సర్వవిధముల సహాయము చేయుటకు పూనుకొనియున్నవి. రెండుదేశములును కలసి జపాను ఆస్తులను స్తంభింపజేసెను. ఇందువల్ల చైనాయుద్ధమువల్లనే ఆర్థికముగా బలహీనమైన జపాను, ఆర్థికముగా మరింత బలహీనమైనది. కనుక జపాను బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రములతో సమాధానము కుదుర్చుకొనుటకు సిద్ధముగా నున్నదని యూహించవచ్చును. జపాను పార్లమెంటు సభలను సమావేశపరచి ఆదేశపు ప్రధానియను టోజోగారును విదేశాంగమంత్రియను టోగోగారును ఉపన్యాసములిచ్చి హడావుడిచేయుటవల్ల బ్రిటనుగాని అమెరికా సంయుక్త రాష్ట్రములుగాని బెదరవు. పైకి ఎంత గంభీరముగా నున్నను జపాను లోలోపల సమాధానము చేసికొనుటకే ఆతురపడుచున్నది. జర్మనీ ఇటలీలతో ఒడంబడికవల్ల ఎక్కువ ప్రయోజనమేమియు ఆ దేశమునకు కనుపించలేదు. జర్మనీతోచేరిన ఇటలీ తనసామ్రాజ్యమును కోల్పోయి జర్మనికి అధీన దేశమైనది. పోనీ జర్మనీబలముచూతమన్నను అదియును అజేయముగా కనబడలేదు. రష్యాలో జర్మనులు చాలా మందగమనముతో ముందుకు పోగలుగుచున్నారు. జర్మను సైనికనష్టము విపరీతముగా నున్నది. జపాను సరిహద్దువద్ద తూర్పు రష్యాలోనున్న తన సైన్యములను కదలించకుండనే, మిగత సైన్యములతోనే రష్యా జర్మనీతో భీకరముగా పోరుచున్నది. హిట్లరు నెదిరించుటకై తూర్పురష్యాలో తనసరిహద్దువద్దనున్న సైన్యములను రష్యనులు తరలింతురనియు, తాను తూర్పురష్యాపై సులభముగా దండెత్తవచ్చుననియు జపానుకు పుట్టినఆశ నిరుపయోగమైనది. జర్మనీతో స్నేహమువల్ల ఈ ప్రయోజనమును కలుగలేదు. కనుక అమెరికా సంయుక్తరాష్ట్రములను మంచిమాటచేసికొని, ఆదేశము తన ఆస్తులను స్తంభింపజేసియు ఇతర విధములను తనపై ఆంక్షలు జరుపుచున్న ఆర్థిక నిర్బంధములను తొలగించుకొని తన ఆర్థికములను బాగుపరచుకొనుటయే వివేకమని జపాను తలచుటసహజము. అమెరికా సంయుక్తరాష్ట్రియుల హెచ్చరికను మీరుటవల్లనే ఆ దేశము బ్రిటనుతో కలసి ఆర్థిక నిర్బంధములకు జపానును లోనుచేసినవి. ఆ దేశములతో శత్రుత్వము హెచ్చయి యుద్ధమే తటస్థించుచో ఇటలీకి పట్టినగతి తనకును పట్టవచ్చును, అనభయం జపాన్‌కు లేకపోలేదు."

జపాను ప్రభుత్వంవారి ఆదుర్దా

టోకియో, నవంబరు 17:—

జపాన్ ప్రభుత్వమువారు ప్రకటించుచున్న జపాన్ టైమ్సు అందు అజ్ఞాతయిజరు

(6 వ పేజీ చూడుడు)

అమెరికా బొగ్గుగనుల సమ్మె

తొందరగా చర్యగైకొనవలసిన అవసరం

ప్రముఖ డెమోక్రాటుల విజ్ఞప్తి

వాషింగ్టను, నవంబరు 17:—

స్టీల్ కంపెనీ యొక్క బొగ్గుగనుల సమ్మెతో సానుభూతి ప్రదర్శించటానికిగాను 15 పరాయిగనుల పనివారు పనిచేయకుండా వెడలిపోయినందున సమ్మెస్థితి మరింత విషమించెను.

జాతీయ రక్షణకుగాను ఆయుధోత్పత్తి ఆటంకపరచునట్టి సమ్మెలను అణచేందుకు తగుచర్య తొందరగా తీసుకొనుట అవసరమని యిద్దరు ప్రముఖ డెమోక్రాట్లు అభిప్రాయం దెలిపిరి.

నిబంధనల కమిటీ అధ్యక్షుడు కాప్సుగారు బొగ్గుగనుల సమ్మె తగాదా పరిష్కారానికి జేబియుండక వెంటనే సమ్మెలను అణచేందుకు శాసనం చేయడం అవసరమని కాంగ్రెసుకు విజ్ఞప్తి చేసిరి.

దీని విషయమై శాసనంగూర్చి చర్చించటానికి కాంగ్రెసుకు సాధ్యమైనంత త్వరలో అవకాశమొసగబడునని స్పీకరుసామ్‌రేబరన్ గారు చెప్పిరి.

కాప్సుపు బొగ్గుగనుల సమ్మె చాలావరకు సంపూర్ణంగానే యున్నప్పటికిని దాదాపు 53000 మంది కొన్ని గోతులలో పనిచేస్తున్నారు. యూనియను పికెటర్లు కొందగ పశ్చిమ వర్జీనియా గనియందు పనివారు కొందరిని వెళ్లకుండ ఆటంకపరచిరిగాని వారిని పనికివెళ్లకుండా చేయలేకపోయిరి.

కాంగ్రెసు తమధర్మమును వెంటనే చేయాలనియు, రూజువెల్టు అధ్యక్షుడు మాటలతో కాలయాపన చేయడంగూర్చి కాప్సుగారు విచారం తెలిపిరి. ప్రజాస్వామ్యాలకు సహాయం ఎక్కువగా అందజేయవలసి యుండినయెడల యిట్టిచర్య ముఖ్యమని యెంచబడుచున్నది.

ఫాక్టరీలను బహుశా సైన్యం వశపరుచుకొనును

వాషింగ్టన్, నవంబరు 17:—

అమెరికాకు విశేషంగా ఉక్కును సప్లయి చేయుగల కంపెనీల గనులలో బొగ్గు ఉత్పత్తి ఆగిపోయినది. బొగ్గును ఉత్పత్తి చేయాలని రూజువెల్టు అధ్యక్షుని ఉత్తరవును యుద్ధశాఖ గనుల పనివారల యూనియను పాటించలేదు.

తగాదా పరిష్కార విషయమై మాటలు భగ్నమైందని మాత్రమే ప్రభుత్వభవనం ప్రకటించెనుగాని మరే సంగతి యితరులకు తెలుపలేదు. కాని యీ గనులను సైన్యము వశపరచుకొనేందుకు ఉత్తరవు చేయటానికి రూజువెల్టు అధ్యక్షుడు సిద్ధంగా నున్నాడని అభిప్రాయం ప్రబలియున్నది.

దేశరక్షణ పనులుచేయు ఫాక్టరీలను ప్రభుత్వము వశపరచుకొనేందుకు వీలయ్యే ఒక శాసనముయొక్క చిత్తు తాను తయారు చేసియున్నట్లు సెనేటరు కానల్లీగారు ప్రకటించిరి.

అధ్యక్షునకు లూయీ లేఖ

వాషింగ్టన్, నవంబరు 17:—

కాప్టివు బొగ్గుగనుల ఒడంబడిక పరతును మెత్తని నేలబొగ్గు పరిశ్రమయొక్క యితర ఒడంబడికలను వ్యర్థపరుస్తున్నదనే కారణమున యునైటెడు గనుల పనివారు దానిని అంగీకరించలేదని రూజువెల్టు అధ్యక్షునికి లూయీగారు లేఖవ్రాసిరి.

సమ్మెపట్లసానుభూతి

మార్గన్‌టవున్సు, (పశ్చిమవర్జీనియా) నవం 17:—

పశ్చిమ వర్జీనియాలో 12 బొగ్గుగనుల పనివారు సుమారు 5500 మంది కాప్టివు గనుల సమ్మెతో సానుభూతిగా పని మానివేయుటకువచ్చిరి.

నాజీ సైనికులను హతమార్చుట

యుగోస్లావియాలో గోరిల్లాల చర్య

బెరుసలం, నవంబరు 17:—

నిష్కరుణంగా లేబేన్ పట్టణానికి సమీపంగా సర్బియను గోరిల్లాలు 320 జర్మను సైనికులపైబడి హతమార్చిరని యిక్కడికి వార్త తెలిసింది.

సర్బియాకు దీనివల్ల జర్మనులుఎక్కువగా సైన్యం పంపుచున్నారనియు, చాలామంది పెద్దలను జామీనుదారులుగా ఆరెస్టు జేయబడుచున్నారని తెలుస్తున్నది.

గ్యామెలిన్ సేనాని జబ్బుగా నుండుట

బర్లిను, నవంబరు 17:—

గ్యామెలిన్ సేనాని జబ్బుగా నున్నందున ఆసుపత్రిలో చేర్చబడిరని విశ్వసింతి వార్త తెలుపుచున్నది. (అ. ప్రె.)

కెర్చి పతనము

క్రిమియాలో లక్షమందిరష్యనులు ఖైదుచేయబడిరి

జర్మను అధికారుల ప్రత్యేకప్రకటన

ఉత్తరకాకససుకు ఉపద్రవము

బర్లిను, నవంబరు 17:—

జర్మను హైకమాండువారు మిట్టమధ్యాహ్నం ప్రత్యేకప్రకటనలో ఇట్లు తెలిపిరి —

"తీవ్రమైనయుద్ధం జరిగినమీదట నిన్న జర్మను రుమేనియను సేనలు ముఖ్యహార్బరు అయిన కెర్చిని పట్టుకొన్నవి. క్రిమియా తూర్పుభాగమంతా ఇప్పుడు మన ఆధీనమైనది. క్రిమియాలో చొరబడినప్పుడు, ఆతర్వాత రష్యనుసేనలను వెంటాడి తరిమినప్పుడు, జరిగినయుద్ధములందు పట్టుకొనబడిన ఖైదీలసంఖ్య 1,01,000 అయినది.

వార్తధ్రువపడలేదు

లండను, నవంబరు 17:—

క్రిమియాలో కెర్చిని పట్టుకొన్నట్లు జర్మనులు చెప్పినమాట ఇక్కడ ధ్రువపడలేదు. కాని, జర్మన్‌లు కెర్చి జలసంధులకు అతిసమీపమున నున్నారని తెలిసియున్నందున వారన్నమాట అబద్ధమని చెప్పడానికి వీలులేదు. తూర్పురంగమున ఇతర ప్రాంతములంతటా యుద్ధం గందరగోళంగా నున్నది. ఉభయపక్షములసేనలు బదులు దాడులు జరుపుచున్నవి. ఏవైపున ఏపక్షం వారుకూడ ఎక్కువ ముందుకుసాగినట్లులేదు.

లెనిన్‌గ్రాడును జర్మనులు ఇంకా పూర్తిగాచుట్టివేయలేదు. రష్యాలోని ఇతర ప్రాంతాలకు అక్కడికి ఇంకా రాకపోకలు జరుగుచున్నవి.

సెబాస్టపోలు ఉత్తరకాకససుకు ఉపద్రవము

లండను, నవంబరు 17:—

కెర్చికి సెబాస్టపోలుకు ఉత్తరకాకససుకు జర్మనులవల్ల ఉపద్రవం కలిగినదని సోమవారంనాడు మాస్కోరేడియో అంగీకరించినది. "హిట్లరు తనమూలబలములను, ఆయుధములనంతా సంపదలసివచ్చుటవల్ల జర్మను బలము చాలా సీరసించినది మామూలబలమునకు తరుగులేదు. కాని వాటిని సమకూర్చడం, వాటికి ఆయుధము లివ్వడం త్వరగా బాగా నెరవేర్చుట పెద్దసమస్యగా నున్నది. జర్మనులకు టాంకులవల్ల ఆధిక్యత ఏర్పడినది. టాంకులరక్షణ ఉన్నప్పుడే జర్మను కాల్బలము ముందుకు నడుస్తుంది. మాకంటె ఎక్కువ టాంకు లుంటేనేగాని జర్మనులు మాదాడులను ఎదిరించుటలేదు," అని మాస్కో రేడియో వార్తాప్రసారకుడు తెలిపెను.

అనలిస్టువ్యాఖ్య

లండను, నవంబరు, 17:—

రష్యా యుద్ధక్రమమునుగురించి అనలిస్టు ఇట్లు వ్యాఖ్యచేయుచున్నాడు:—

కెర్చినిపట్టుకొన్నామని ఇవాళ జర్మనులు చెప్పుచున్నారు. రష్యలు మనుగతిని గ్రువపరచుటలేదు. అది అసంభవంకాదు. సెబాస్టపోలు, క్రాస్టాటు, టాబ్రూకువలె కెర్చిదుర్గములు గల పట్టణంకాదు. గత శతాబ్దంనండివున్న పాతకోటలు కొన్ని సముద్రంవైపున నున్నవి. గత కొద్దివారాలలో క్రిమియాకు ఉపద్రవం సమీపించినప్పుడు మట్టికోటలు, ముళ్లతీగెలు కందెలు నిర్మించబడినవి. వీటివెనక ధైర్యసాహసోపేతులైన సైనికులున్నా జర్మను సేనానిరన్‌స్టెటుకుగల టాంకులను, స్టూకా బాంబర్లను అవి ప్రతిఘటించి నిలువజాలవు. పరిస్థితి ప్రాణాంతకంగా పరిణమించినప్పుడు కెర్చిని రక్షించుచుండిన సేనలు చాలా భాగము జలసంధులనుదాటి తప్పించుకొని యుండవచ్చును. అసలు క్రిమియాదండయాత్రలోనే ఓటమి సంభవించినది. దిట్టమైన రక్షణస్థానములు లేనప్పుడు సేనలు అనంతంగా నిలబడలేవు. సెలాస్‌పోలులో మాత్రము కథ వేరే విధంగా నుంటుంది. అక్కడ గట్టికోటల వరసలున్నవి. సైన్యము, సామగ్రి తగినన్ని ఉన్నవి. సెబాస్టపోలును ఒక్క పోటున జర్మనులు పట్టుకొనగ యత్నిస్తే వారికి అపారనష్టం కలుగుతుంది.

ఇప్పుడు జర్మనులు కెర్చి జలసంధిదాటి అవతలికిని ముందుకు నడవగలరా యనేదిఅనుమానమైన సంగతి. వారికి విమానబలం ఎక్కువగా నున్నందువ ఆవలివైపున దాటుటకు స్థావర మేర్పాటు చేసుకొనవచ్చును. కాని అక్కడిస్థితి రష్యనులకు చాలా అనుకూలంగా ఉంటుంది. ముందు కొద్ది రోజులలో జర్మనుల ఉద్దేశం తెలియగలదు. తూర్పుగా ఇంకా దండయాత్ర సాగిస్తే జర్మనులదానిని పూర్తిగా సాగించవలసి యుండును. వెనకకు పోవడానికివీలుండదు. నిలబడడానికివీలుండదు బహుశా జర్మను లిక రాస్టావుపై గురిపెట్టి యుద్ధం చేస్తారు.

మాస్కోనుండి మంచి వార్తలే వచ్చుచున్నవి. జర్మనులకు విజయములు కలుగుటలేదు సరిగదా అన్ని ఉపరంగములందును రష్యనులు చురుకుగా బదులుదాడులు జరుపుచూ స్థానిక విజయములను పొందుచున్నారు. అయినా పరిస్థితిఇంకా నికరంగా తేలలేదు. నిశ్చితమయిన ఫలితం తేలలేదు. ఇతర రంగములనుండి గమనింపదగిన వార్తలు లేవు.

యూక్రేనులో గోరిల్లాలు

క్యూబిషేవు, నవంబరు 17:—

యూక్రేనులో గోరిల్లాలసంఖ్య నానాటికి హెచ్చుగుచుండుట ముఖ్యమైన సంగతి అని సోవియటు పత్రికాధికారిలూజనస్కీ దక్షిణరంగమునుండి వచ్చినవార్తను తెలిపెను. పోల్టావాజిల్లాలో జీగులందు పోరాటము జరిగి నూరుమంది శత్రుసైనికులు హతులయిరి. అనేక సైన్యశకటములు నాశనమొనర్పబడినవి. మరొకచోట ఒక స్త్రీ వేసిన బాంబువల్ల 10 మంది ఇటాలియనులు హతులైరి. అని ఆ వార్తలలో తెలపబడెను

ఈ వారంలో పట్టుకొనబడిన జర్మను ఖైదీ ఒకడు జర్మనులు ఓడిపోతే ఏమి సంభవిస్తుంది. జర్మనీ ముక్కలుగా చేయబడునా, ఎట్లు చేయబడును నేనుసంగతిని జర్మనులు తర్కిస్తుంటారని తెలిపెను.

ఉత్తర ఫ్రాన్సుపై బ్రిటిషు విమానదాడులు

ఫాక్టరీలు యితర లక్ష్యాలు బాంబు చేయబడుట

జర్మను సప్లయినావకు పోటు

లండన్, నవంబరు 17 —

విమానమంత్రివర్గ ప్రకటన యిట్లు తెలుపుచున్నది.

బ్రిటిషు పోరాటవిమానాలు సోమవారంనాడు ఉత్తర ఫ్రాన్సుపై దాడులు సాగించి క్రిందుగావచ్చి ఫాక్టరీలను యితర లక్ష్యాలను మరఫిరంగులతో దెబ్బతీసెను మన రెండు విమానాలు కనపడలేదు. సెదర్లాండ్సు రాయలువిమానాలు మన కోస్తా రక్షణవిమానాలతో కలిసి నార్వేకోస్తాకు పైరుతిదళంలో ఒక పెద్దజర్మను సప్లయినావను బాంబు చేసెను. రెండు బాంబులు నావమీదపడి ప్రేలుట కానవచ్చెను. తరువాత ఆ నావ చాలా మంటుతూ నల్లెను.

* * *

బ్రిటనుపై శత్రువిమానదాడి

ఆదివారం రాత్రి జరుగలేదు

లండన్, నవంబరు 17 —

బ్రిటను

బాలికలు రానందున బాలుర పాఠశాలలు మూయించుట

దక్షిణార్కాటులో విద్యాశాఖ ఉత్తరువు

అడ్వైజరువద్దకు బోర్డురాయబారం

మదరాసు, నవంబరు 17:—

దక్షిణార్కాడు జిల్లాబోర్డు అధ్యక్షులగు శ్రీ. సీతారామ రెడ్డిగారును మరి ఐదుగురును నేడు అడ్వైజరు ఆస్టిను గారివద్దకు రాయబారము వచ్చి, తమ బోర్డు పాఠశాలలు 250 యింటికి ప్రభుత్వంవారు రికగ్నిషను తొలగిం చెదమని పంపిన నోటీసు ఉపసంహరించు కొనవలెనని కోరిరి.

ఆ పాఠశాలలున్న తావులలో బాలికలందరు 100 కి 25 మందికన్న తక్కువ బాలురు పాఠశాలలందు ప్రభుత్వంవారి ఉత్తరువుప్రకారం ప్రవేశ మివ్వలేదను కారణమున విద్యాశాఖ డైరక్టరు గారు యీ నోటీసు పంపిరి. బాలికలు పాఠశాలలకు రాకున్నారనియు, బాలురతో కలిసి చదివించుట వారి తండ్రుల కిష్టము లేదనియు, పైగా ఆ ప్రాంతాలలో ప్రాథమిక విద్య నిర్బంధం చేయలేదనియు, పేద వ్యవసాయదారులు తమ ఆడపిల్లలచేత పనులు చేయించి కుటుంబానికి జీవనాధారం సంపాదించు కొంటూ ఆ బాలికలను బడులకు పంప యిష్టపడకున్నారనియు, అందుచేత బాలికలు బడికిరాలేదను కారణమున బాలురు కొరకే బాలుర కనుసన్నుమను బడులను మూసివేయుట యుక్తము కాదనియు, 250 గ్రామములలో బాలురకు విద్యా సౌకర్యములు తొలగించుట న్యాయంకాదనియు, రాయబారులు విన్నవించిరి.

ప్రభుత్వంవారి నియమంప్రకారం బాలికలను గూడ చేర్చుకొనుటకు జనవరి 15 వరకు వ్యవధి యివ్వబడునని అడ్వైజరుగారు తెలిపినట్లు తెలియుచున్నది.

మదరాసు యుద్ధనిధి లాటరీ

మదరాసు, నవంబరు 16:—

మదరాసు జిల్లాయుద్ధసంఘమువారి ఏర్పాటుచేసిన యుద్ధనిధి లాటరీ బహుమతుల నిర్ణయం నిన్న సాయంకాలం గవర్నరుగారి సతి అధ్యక్షతను జరిగెను. 62000 రూపాయల టికెట్లవల్ల వసూలయినది. కాగా ఖర్చులుపోను 57000 మాత్రమే మిగిలింది. అందులో 38000 యుద్ధనిధికిచ్చి 19000 రూపాయలు బహుమతులకై ప్రత్యేకించిరి. 5 లక్షలు వసూలవుతుందని అనుకున్నారు. నగరవాసులకు మాత్రమే టికెట్లు విక్రయించబడెను.

తేనాంపేట కాన్వెంటులోని గ్రడ్డిబధిర పాఠశాలలోని యిద్దరు బాలికలు ఒకబాలుడు వచ్చిరి. టికెట్లు నెంబర్లు ఒకక్రమ్ములోను, పైజు నెంబరును వేరొక క్రమ్ములోను వుంచి ఒకటొకటి తీసిరి.

మొదటి బహుమానం రూ 2400-267201 నెంబరుకి వచ్చింది. రెండో బహుమానం రూ 1200 366,329 నెంబరుకి, మూడో బహుమతి రూ 600-145,556 నెంబరుకి, 4 వ ప్రైజు, 5 వ ప్రైజు రూ 300 చొ॥ 4 7 4 9 6- 2 5 4 5 4 4 నెంబరులకి, 6 వ ప్రైజు రూ 120-443440, 7 వ ప్రైజు రూ 120-274,879, 8 వ ప్రైజు రూ 120-125,358, 9 వ ప్రైజు రూ 120-137241, 10 వ ప్రైజు రూ 120-226334 నెం వచ్చింది.

మొదటి 10 బహుమతులు వరుసగ యీ దినవర వారికి వచ్చినవి:—

1. వి. మాణిక్యమదల్యారు (టెలిగ్రాఫ్ డివిజనలు ఇంజనీరు ఆఫీసు గుమాస్తా) 2 ఎ. ఇ. రంగనాయకమ్మ 177 మింటుబీధి, (3) టి. ఆర్. కన్నను 2 జనరలు కాలిన్సు రోడు, జె పే. 4 వి. దొరైకన్ను పిళ్లై ప్రెసిడెన్సీ మేజస్ట్రీటు కోర్టు, ఎగ్మూరు. 5. వాసు 32 మింటుబీధి. 6. వై. యతిరాజమ్మ 147 అన్నాపిళ్లై వీధి. 7 హెచ్. అమలోరు దందు సాహుకారు. 8 ఎ. అప్పాబిళ్లై 2/15 వెంకటేశపేస్త్రీవీధి మన్నడి 9. సయ్యారు మహబూబు బాద్షా చూలై. 10. నరసింహమూర్తి 145 డివెల్లో రోడు పార్కటౌను.

తెనాలి మునిసిపల్ ఎన్నికలు

తెనాలి, నవంబరు 17:—

తెనాలి మునిసిపల్ 6 వ వార్డు వైస్ ఎన్నికలలో శ్రీ కోట పున్నయ్య శ్రేష్ఠిగారు పోటీలేకయే మునిసిపల్ సభ్యులుగా ఎన్నుకోబడిరి. (స్వ. వి)

శ్రీ దివి॥ బి॥ సి. యస్. రత్నసభాపతి మొదల్యార్

గుంటూరు పురపాలకసంఘ సన్మానం

(స్వకీయవిలేఖరి)

గుంటూరు, నవంబరు 17:—

గుంటూరు పురపాలక సంఘమునందు ప్రముఖుడగు దివి॥ బి॥ రత్నసభాపతి మొదలియారుగారికి స్వాగతపత్రి మిచ్చిరి. శ్రీ రా॥ బి॥ తెల్లాకుల జాలయ్య, చేరుమనుగారు స్వాగతపత్రము అర్పించిరి.

శ్రీ మొదలియారుగారు పురపాలకసంఘాధ్యక్షునికి, మెంబర్లకు తమవందనములు తెలుపుచు, పురపాలక స్వాగతపు విలువను తాము బాగుగా గుర్తెరిగిన వారనియు తాముకూడా ఈ అధ్యక్షుపదని అనుభవించి పురపాలక సంఘపు కష్టసుఖములు తెలియుదుమని నుడివిరి. ఈ స్వాగతపత్ర మిచ్చుటవల్ల, ఆంధ్రదేశమునకు, తమిళదేశమునకు ఎప్పుడు ఆన్యోన్యత యున్నదని గ్రహింపక తప్పదని చెప్పిరి.

ఈ స్థానిక సంస్థలు యెందుకు యేర్పడినవో చెప్పుచు, ప్రభుత్వపువారు పున్న హక్కులను తీసుకొనుట సమంజసము కాదనియు, స్వతంత్ర పరిపాలన పద్ధతులమీద నడువవలెనన్న, తగినవసతులు కల్పింపవలెనని కోరిరి. కనుక ఈ స్వతంత్రతీర్జము నాటవలెనని, ఈ పురపాలకసంఘము, బాగుగా పరిపాలింపబడి, ఈసంఘపు పౌరసత్వహక్కులను కాపాడుచు ప్రజాక్షేమమునకై పరిపాలన చేయవలెనని గట్టిగా నుడివిరి.

పౌరసత్వపు హక్కులు, విజ్ఞానము మీదనే, ప్రజారాజ్యము ఆధారపడి యున్నదని నుడివిరి. ఈ స్వాతంత్రతీర్జములకై, పురపాలకసంఘము చేయవలసిన కర్తవ్యములు చెప్పుచు, తమ ఉపన్యాసమును ముగించిరి.

శ్రీ తె॥ జాలయ్యగారి వందనముతో సభ ముగిసెను.

మదరాసు యుద్ధప్రచారసంఘం

మదరాసు, నవంబరు 18:—

మదరాసు యుద్ధప్రచారసంఘం జి. ఎ. చేళేశుగారి అధ్యక్షతను నేడు సమావేశమయినపుడు వైమానికులను శిక్షణకై చేర్చుకొనుటకుగల కష్టములను ఎంతమందిని చేర్చుకొన్నది. డా॥ ఆర్. ఎ. డైసనుగారు తెలిపిరి. మూడునెలల కోసారి అన్నిజిల్లాల ప్రచారసంఘ ప్రతినిధులసభ జరుపుకొనుచుండాలని సభలో నిశ్చయింపబడెను. రెవరెండ్ వి. రాజరత్నంగారి తీర్మానమును ఎం. రత్నస్వామిగారి ఉపన్యాసం కరపత్రములరూపమున ప్రకటించుటకు నిశ్చయింపబడెను. ప్రచార పుపాటబ లెడియోప్లేటులు తయారు చేయించుటకు నిశ్చయింపబడెను.

సూళ్ళూరుపేట పంచాయితీబోర్డు

సూళ్ళూరుపేట, నవంబరు 15:—

మరల ఈచెరం పంచాయితీబోర్డు అధ్యక్షుని యెన్నుకొనుటకుగాను ఏర్పరచిన సమావేశమునకు మొత్తము 16 మంది సభ్యులలో 13 మంది హాజరయిరి. షేకుబురాహుద్దీన్ సాహెబుగారు, 8 హాజరుకాని సభ్యులతో గూడా కలసి 8 మంది సభ్యులు చేరాలుచేసిన వ్రాతిమూలకమైన ఆక్షేపణ చేసిరి. ఆ ఆక్షేపణలో 27-10-41 తేదీన శ్రీ వాకచర్ల సుబ్రహ్మణ్యంశెట్టిగారి అధ్యక్షునిగ 8 మంది సభ్యులు ఎన్నుకొనరని యు అందువల్ల తిరుగా అధ్యక్షుని ఎన్నిక జరుగుటకుదనియు వున్నది. ఉపాధ్యక్షుడున్న ఎన్నికాధికారియైన షేకుమస్తాన్ సాహెబుగారు ఈ ఆక్షేపణను త్రోసివేసిరి. అంతట వాకచర్ల సుబ్రహ్మణ్యంశెట్టిగారున్ను తన పార్టీ సభ్యులున్ను కార్యాలయమునుండి వెళ్ళిపోయిరి.

అచ్చట యుండిన 7 మంది సభ్యులు సమావేశమయి వీరిలో శ్రీ కన్నడి మహాదేవయ్యగారిని బోర్డుఅధ్యక్షునిగ ఎన్నుకొనిరి. (స్వ. వి)

"అఖిల వంగప్రతాపారి శిక్షా శిబిరము"

శ్రీ త్రిమంత్రి ప్రగడ నరసింహం పంతులుగారిట్లు వ్రాయుచున్నారు:—

ఈ శిబిరము రాజోవు డిశంబరు 16 వ తేదీనుండి కలకత్తాకు సమీపమున జరుగునని ప్రకటింపబడినది.

గతవచిన మేనెలలోపూన మల్లియొద్ద జరిగిన శిక్షాశిబిరములో సమీపమునకున్న మదరాసునుంచి యైనను, ఒక్కయాంధ్రుడు సహితము చేరియుండలేదు.

దక్షిణ హిందూస్థానమునకు రెండవ శిక్షాశిబిరము, ఆంధ్రదేశమున జరుపుటకు ఆలోచన జరగుచున్నది. ముందుగా కలకత్తాయొద్ద జరుగబోవు శిబిరమునకు తమ ఖర్చుపై పోగల కొద్దిమంది యాంధ్రులైననూ వెళ్లి శిక్ష నొందిననూ, వారు యాంధ్రదేశపు శిబిరమునకు చాలా సహకారులుగా నుండ గలరనురు. కావున కొద్దిమందివైననూ, కలకత్తా శిబిరమున చేరుటకు దరఖాస్తులు పంపుదురుగాక యని కోరుచున్నాను.

జపాన్ సన్నాహములు

గొప్ప యుద్ధవ్యయము

ప్రతినిధులసభ ఆమోదించుట

టోకియో, నవంబరు 17:—

880 కోట్ల యెన్నుల యుద్ధవ్యయమును పార్లమెంటు ప్రతినిధులసభ ఆమోదించెను పెద్దలసభలో శేషు నెన్నను.

చైనాలోను, ఇతర తూర్పు ఆసియా దేశములలోను నూతనవ్యవస్థ ఏర్పరచు సంకల్పము నెరవేర్చుటకొరకు ఈ వ్యయము అవసరమని ఇందుకు సంబంధించిన బిల్లుయొక్క పీఠికలో గలదు.

1937 నుండియు 4800 కోట్ల యెన్నులను జపాను ఖర్చుపెట్టినదనియు, జపాను ఆర్థికముగా శక్తివంతముగా నున్నదనియు ఆర్థికమంత్రి ప్రతినిధుల సభలో ప్రకటించెను. 1936 లో కన్న 1941 లో పన్నులవల్ల వచ్చు ఆదాయం నాలుగింతలైనదని చెప్పెను.

బ్రిటిషు సన్నాహము

మలయాకు మరికొంత భారతీయసేన

లండను, నవంబరు 17:—

జపాను విజృంభించినచో ఎదుర్కొనుటకుగాను బ్రిటను సర్వసంసిద్ధమగుచున్నది. మలయాకు మరికొంత భారతీయసేన పంపబడినది.

మలయాలో ఆస్ట్రేలియాసేనకు సర్వసేనానియగు గార్డను జెన్నెటుగారు నూతన యుద్ధపద్ధతులలో నవభవనుగణించిన మధ్యప్రాచ్య బ్రిటిషు సర్వసేనానివద్దకు పోయిరి. ఆ యుద్ధపద్ధతులన తెలిసికొనుట వారియుద్దేశ్యము.

దూరప్రాచ్యములో జపాను యుద్ధము తెచ్చిపెట్టునాయను సంగతి తమకు తెలియదనియు, ఆస్ట్రేలియా ఇతర దేశములపై దండయాత్ర సాగించదుగాని ఇతర దేశములు తన భద్రతకు భంగము కలిగింపనెంచునో తగిన రీతిగా నెదిరించువనియు ఆస్ట్రేలియాప్రధాని కర్టిను గారు ప్రకటించిరి.

(5 వ పేజీ తరువాయి)

నేడు వ్రాసిన సంపాదకీయములో ఈఆదుర్దా వ్యక్తమగుచున్నది. ఆ సంపాదకీయములో ఇట్లున్నది:—

"ఇరవిధముల తగాదాలు పరిష్కారము కానియెడలనే యుద్ధమునకు దిగవలెను. ఈ యూహతోనే అమెరికా సంయుక్తరాష్ట్రములతో రాయబారములు జరుపుచున్నాము. అమెరికాసంయుక్తరాష్ట్రముల అధ్యక్షులను మార్షల్లు గారును కార్డెల్ హుల్ గారును విదేశకార్యదర్శులు. గొప్ప ప్రజ్ఞావంతులు. సంగతి సందర్భములను గ్రహించి మెలగగల సామర్థ్యమున్నవారు రూజ్వెల్టుగారు చైనాలోనున్న అమెరికాసంయుక్తరాష్ట్ర సైనికాదళ సైనికులను చైనానుండి తొలగించి సమాధాన భావమును కనబరచిరి. ఈచర్యను గురించి విపరీతవ్యాఖ్యానములు చేయవద్దని పత్రికలను హెచ్చరించిరి. అమెరికను సైనికాదళ సైనికులు చైనాలో ఉండవలసిన ఆవశ్యకత తీరిపోయిన దని వారు స్పష్టముగా ప్రకటించియున్న ఇంకను బాగుండెడిది. జపానుప్రభుత్వమువారు పార్లమెంటుసభవారు అమెరికా సంయుక్తరాష్ట్రములలోనున్న జపాన రాయబారి నోమూరాగారు ప్రత్యేక ప్రతినిధియను కురుసూగారు, అమెరికా సంయుక్తరాష్ట్రములను నడిపించుచున్న హల్ రూజ్వెల్టుగార్లు ఇంతమందికలసి పాటుపడుచో దూరప్రాచ్యంలో ఉభయదేశములకు మధ్యగల తగాదాలకు పరిష్కారము కుదురకపోదు. యుద్ధావశ్యకత యుదయించదు. జపాను కురుసూగారిని ప్రత్యేకముగా సంపుట అమెరికా సంయుక్తరాష్ట్రములను చెదరించుటకు కాదు.

అమెరికా వైఖరి

వాషింగ్టను, నవంబరు 18:

కాని అమెరికా సంయుక్త రాష్ట్రములతో సమాధానము కుదుర్చుకొనుటకై జపాను చైనాను ఖాళీచేసి వెళ్లి పోవునా? చైనా స్వాతంత్ర్యము విషయమున అమెరికా సంయుక్తరాష్ట్రములు పట్టుదల చూపుతున్నది

జపానుప్రధాని విదేశాంగమంత్రి ప్రసంగములపై వివిధవ్యాఖ్యానము

కాని జపాను ప్రధానియు విదేశాంగమంత్రియు నిన్న ఆ దేశపు పార్లమెంటులో చేసిన ఉపన్యాసములను చూచిన జపాను ఇట్టి మరతున కొప్పుకొనునని తోచదు. ఎందు కనగా చైనాను జయించుటకు జపానుకు అవకాశము నియ్యవలెనని జపాను విదేశాంగమంత్రి తన ఉపన్యాసములో స్పష్టముగా కోరెను. ఈ ఉపన్యాసము అమెరికా సంయుక్తరాష్ట్ర ప్రముఖులలో కొందరకుపెగటు పుట్టించినది అమెరికా సంయుక్త రాష్ట్రములకు దూరప్రాచ్యములో గల హక్కులను వరుసగా భంగపరచిన జపాను ఇప్పుడు తన ప్రతిమను నిలబెట్టవలసినదని అమెరికా సంయుక్త రాష్ట్రములను వేడుకొనుచున్నదని కొందరు ప్రముఖులు ఆ ఉపన్యాసముల కర్థము చెప్పిరి.

ఎక్కువకాలము రాయబారములు కొనసాగించుటకు వీలులేదు. త్వరలో ఏదో తేల్చవలెనని జపాను ప్రధాని ప్రసంగములో కలదు.

జపాను నిరాశతత్తరపాటు?

టోకియో, నవంబరు 17:—

జపాను భవిష్యత్తునగురించిన నిరాశ ఆ ప్రసంగములలో ద్యోతకమగుచున్నదని జపాను పత్రికలు గుర్తించుచున్నవి. అమెరికా సంయుక్తరాష్ట్రములతో ఒడంబడిక కుదురునని ఆశించుచున్నవి. ఆ పాహిషిన్బున్ అను ప్రముఖపత్రిక సంపాదకీయములో ఈ ధోరణినే వెల్లడించెను.

జపానుపార్లమెంటులో ప్రశ్న

టోకియో, నవంబర్ 17:—

అమెరికా సంయుక్తరాష్ట్రములలో జరుగుచున్న రాయబారముల సంభాషణల ఫలితములు సాధ్యమైనంత త్వరలో వెల్లడింపబడునని జపాను విదేశాంగమంత్రి టోగోగారు పార్లమెంటులో తెలిపిరి. విదేశములతో సంబంధమునుగురించి సాధ్యమైనంత ఎక్కువ సమాచారమును ప్రకటించుచుండగలము"అని ప్రధాని వాగ్దాన మొనరించెను.

రాయబారములు విఫలమైనను వెంటనేయుద్ధముజరుగదు

లండను, నవంబర్ 17:—

కురుసూగారు జరుపుచున్న రాయబారములు విఫలమైన నేమగును? అమెరికా సంయుక్తరాష్ట్రములను జపానును వెంటనే యుద్ధము ప్రకటించుకొనవని రాయిటరు విలేఖరి ఆభిప్రాయపడుచున్నాడు. అమెరికా సంయుక్తరాష్ట్రములతో వైఖరి జపాన్‌కును జపాన్ వైఖరి అమెరికా సంయుక్తరాష్ట్రములకును స్పష్టముగా తెలియుటకొరకే ఈ రాయబారములు. అమెరికా సంయుక్తరాష్ట్రముల దృఢనిశ్చయమును గమనించిన జపాన్ అనవసరముగా ఆ దేశముతో యుద్ధముపెట్టుకొని తన సామ్రాజ్యమును కోల్పోవునని యనుకొనుటకుపీలులేదు. కాని యెటుపోయి యెటువచ్చునో యని రెండుదేశములును యుద్ధసంసిద్ధముగామాత్రమున్నవి.

బ్రిటను అమెరికాలకు చైనా విజ్ఞప్తి

చుంకింగు, నవంబరు 17:—

చైనాప్రభుత్వమున కధికారియగు చియాంగుకైషేక్‌గారు జపాన్ మంత్రులు పన్యసించిన సమయమునాడే ఉపన్యసించుచు ఇట్లుచెప్పిరి:—

చైనానుండియు ఇండో-చైనానుండియు జపాను తనసేనలను తొలగించి జర్మనీ ఇటలీతో సంబంధము రద్దుపరచుకొనినచో జపానుతో ఒడంబడిక కుదుర్చుకొనుటకు అమెరికా సంయుక్తరాష్ట్రములు ఒప్పుకొనును. అన్యాయముగా దండయాత్రలు సాగించుచున్న జపానును బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రము లెదుర్కొని పోరవలెను."

చైనా విదేశాంగమంత్రియగు కోటాయిచీగారిట్లు చెప్పిరి:—

"జపానకు, అమెరికా సంయుక్తరాష్ట్రములకు పొత్తు కుదురు నవకాశము నాకు కనుపించుటలేదు. అట్లాంటికు సముద్రము మీదుగా బ్రిటనుకు సప్లయిలు పంపుట ఎంత ముఖ్యమో, బర్మా-చైనారోడు మీదుగా చైనాకు సప్లయిలు పంపుటగూడ అంత ముఖ్యమని అమెరికాసంయుక్తరాష్ట్రములకు తెలియును. జపాన్ విదేశాంగమంత్రియు ప్రధానియు చేసినప్రసంగములనుబట్టిచూచిన జపాన్ వైఖరి ఏమాత్రమును మారినట్లు కనబడదు."

జనరలు హంట్‌జిగరుకు ఉత్తరాధికారి

పెటెయిను వేగాండుతో ఆలోచించుచుండుట

ఫ్రెంచిసరిహద్దు, నవంబరు 17:—

శ్రీ॥ శే॥ జనరలు హంట్‌జిగరుతో తాను యిటీవల సంప్రదించినవిషయాలను పెటెయిను గారికి దెలుపుటకును జనరలు హంట్‌జిగరుకు ఉత్తరాధికారి నియమించేవిషయమై ఆలోచించటానికి వేగాండునేవాని విషికి అరుదెంచిరి.

యుద్ధమంత్రిగా వేగాండునేవాని ఉత్తర ఆఫ్రికాలో వారిస్థానే జనరలు డెంట్జు నియమించాలని జర్మన్ అభిప్రాయంగా నున్నట్లు విషీఅధికారవర్గంవారి సమాచారాలు తెలిసినవారు నమ్ముచున్నారు.

ఈ విషయమై విషీమంత్రివర్గ సభ శనివారంనాడు ఏలాటి నిర్ధారణమైన నిర్ణయానికి రాలేదు. కాని వేగాండు నేవానిని ఉత్తరఆఫ్రికాలో తన ఉద్యోగమును వదలకోటానికి బహుశా యిష్టపడడనే భావన కలదు. వారిని అక్కడనుండి తొలగించటానికి వెనుకటి యత్నాలుకూడా సఫలంకాని సంగతి తెలిసియేయున్నది.

రష్యాకు సరఫరాలు

ఇండియానుండి క్రొత్తమార్గము

మొదటిప్రయాణం పూర్తిఅయినది

న్యూఢిల్లీ, నవంబరు 17:—

ఇండియానుండి బెలూచిస్థాను, తూర్పు ఇరానుద్వారా సరఫరామార్గమును ఏర్పరచుటతో రష్యాకు ఒక క్రొత్తదారి ఏర్పడుచున్నది. ఈమార్గములో మొదటి పరీక్షా ప్రయాణములో అత్యావశ్యకమైన జనుమునస్తువులు అందజేయబడినవి. ఈప్రయాణములో బెలూచిస్థానులో ఇండియన్ రైల్వే ఆఖరు స్థలమైన నొష్కుండినుండి ఈశాన్యఇరానులో మెషెడ్‌కుమధ్యనున్న 760 మైళ్ళ నీళ్లు లేని ప్రదేశంగురించి ముఖ్యమైన భోగట్టా దొరికినది. రెండోప్రయాణంలో లక్కఅందజేయబడును. ఆతర్వాత క్రమంగా రాకపోకలు జరుగును. పర్షియాలో దీనికి అనుబంధంగా రవాణా ఏర్పాటు అనేకలారీలతో ఏర్పాటు చేయబడినది. ఆలారీలు ఇండియానుండి వెళ్లినవి. ఇండియన సివిలియనులు డ్రయివర్లుగా నున్నారు. సుమారుస్తాలు భారతీయులుగా నుందురు. భారతీయ ఫిట్టర్లు చెడిపోతే బాగుచేసెదరు. రస్తా బాగుచేయుటకు ఎప్పుడు రెండువేలమంది కూలీలు పనిచేస్తున్నారు. వీరిసంఖ్య త్వరలో 8 వేలు కాగలదు. కొన్ని కష్టములు ఆచారాలను మానిపేసియు, దారిలో దోపిడిగాండ్రు లేకుండునట్లు కాపాడియు పర్షియను ప్రభుత్వము తోడ్పడుచున్నది.

సముద్రమార్గమున సరఫరాలు

కాస్పియన్ సముద్రతీరమున, కాకసస్‌లోనున్న ప్రతిష్ఠలనుండా రష్యాకు వేలకొలదిటన్నుల యుద్ధసామగ్రి, ముడిసరుకులను ప్రజాస్వామ్య దేశములు అందజేయుచున్నవి. ఈక్రమ ప్రవాహము త్వరలోని వెల్లువగా రాగలదు.

పర్షియను సింధుశాఖలో రేవులైన బస్రా కొర్రంమహారు, అహ్వాజ్, బందరుషాపూర్, బుషైరులకు ఆస్ట్రేలియా, అమెరికా, బ్రిటను ఇండియానుండి సరుకు వచ్చుచున్నది. అన్ని దేశాలనావలు, స్వతంత్రదేశ్వి, స్వతంత్ర గ్రీక్, స్వతంత్ర నార్వే వర్తకనావలుకూడ వచ్చి సామగ్రి దించుచున్నవి.

ఆతర్వాత మెట్టమార్గాన సామగ్రినికొని పోవుటకు బ్రిటిషు నిపుణులుచేసిన ఏర్పాట్లేగాక, ఇరాను, సోవు, ట్రాన్సు ఆసియ రవ్వను సంస్థకూడా ఈ సామగ్రిని అందుకొని ఉత్తరపర్షియాలోనికి చేర్చుచున్నది. పర్షియను సింధు శాఖలోని బందరు షాపూరునుండి కాస్పియను సముద్రమున బందరు షాకుఅనుబేరుమార్గమైన సామగ్రి రవాణా చేయుటకు ఇంజనులు బండ్లు, పనివారు ఇండియా, ఇంగ్లాండు, హాంకాంగు ఆస్ట్రేలియానుండి చేరుచున్నవి. నవంబరు ఆఖరుకు ఈరయిలు మార్గాన ఇప్పటికంటె నాలుగింతలు ఎక్కువగా రైళ్లు పోగలవు. ఇరానులో రేవుసౌకర్యాలనుఎక్కువ చేయుపని ఇండియను ఇంజనీరింగు కంపెనీల కివ్వబడినది.

పూర్వం బస్రా సమీప ప్రాచ్యమునకు డ్రిడ్జిదారిగనుండినది. ఇప్పుడు టర్కీకి, రష్యాకు సింహద్వారమైంది. అక్కడికిచేరుచున్న సామగ్రి రష్యాకు రైలు, రస్తా మార్గములపంపబడుచున్నది. రస్తాలపై సామగ్రిపంపుటకు కావలసిన లారీలకంటె ఎక్కువగానే ఇప్పుడు యు. కే. కమెర్షియలు కార్పొరేషనువారికి ఉన్నాయి. ఎంతసామగ్రినైనా పంప వీలగునట్లు లారీలను వారు కాంట్రాక్టు చేసియున్నారు.

నేటుకౌన్సిలుసభప్రశ్నలు

బర్మానడుంబడికలో ఇండియారష్యాదేశాలకు వ్యాపారం

ఢిల్లీ, నవంబర్ 17:—

ఈవార్త స్టేటుకౌన్సిలులో సభ్యులందరుప్రభుత్వసభ్యులను చాలాప్రశ్నలడిగారు. పండితకుంజ్రూ, రాజాప్రజాదకుసింగార్లు అందరికంటే యెక్కువ ప్రశ్నల నడిగారు. ఇదివరకెన్నడు యీసభలో సభ్యులన్ని ప్రశ్నల నడిగియుండలేదు.

"ఇండియా బర్మాదేశాల ఇమిగ్రేషను నడుంబడికలో నిపుణులుకానివారు ఇండియానుంచి బర్మాకు వెళ్లగూడదన్న మరతు వక్కటి మాత్రమే యిపుడు అమలు జరుపబడుతూ వుండిగాని నిత్యక్రమరతు లేవి అమలులోకి రాలేదు. దీనినిగురించి ఇండియాలోను, బర్మాలోను భారతీయులు చేసిన ఆక్షేపణల నన్నిటిని ఇండియాదొరతనంవారు ఇండియామంత్రికి తెలియజేశారు. ఈ నడుంబడికలో అవసరమైన సవరణలు జరిగేవరకు దీని నామోదించగూడదని కూడా ఇండియా దొరతనంవారు వ్రాశారు" అని సభలో దేశాంతరశాఖకార్యదర్శి బోజమనుగారు చెప్పారు.

"యుద్ధపులో రష్యా జపాను దేశాలకు యుద్ధం ప్రారంభమయినప్పటినుంచీ ఇండియా రష్యా దేశాలకు వ్యాపారం చాలా అధికమయింది" అని సభలో సర్ అలహాయాడుగారు చెప్పారు. (ఆ. ప్రె.)

22వ ఆంధ్రమహాసభ

రాయలసీమ సోదరులకు హెచ్చరిక

ఆహ్వానసంఘ ప్రకటన

కార్యదర్శి ఇట్లుప్రకటించుచున్నారు:

రాయలసీమ సోదరులారా!

ఆంధ్రమహాసభకు కావలెనని మేము మీకు పలుమారితో పాటు ఆహ్వానములం పినామము; ప్రతినిధులుగా రాగోరినాము. జాబులువ్రాసినాము, మిన్నకున్న హెచ్చరికలు జేసినాము కాని, మీరు మానముద్ర మానలేదు. నీమనసులు కరగలేదు. కారణమేమి? విశ్వకళాపరిషత్తు అనంతపురమునకు రాక ఇక్కడకు వచ్చినదని విశాఖపట్టణము మీకు విరోధియని భావించుచున్నారో? వలదు. దానిచరిత్ర అందరకు తెలిసినదే. అది తన్నే యనుకొందము గత జల సేతుబంధనముతో లాభము రవంతయేని కలదా? ఇపుడు మన కర్తవ్యము నిర్ణయించుకొనవలె. మనప్రయత్నము ఫలింపజేసుకొనవలెను ఆర్థికశాస్త్రాభివృద్ధిముందురాష్ట్రము తర్వాత అని కదా మీలో కొందరు తెలుపుచున్నారు. సంతోషమే. మన ఆర్థికస్థితి-అనగా చెన్నరాష్ట్రములోని తెనుగు జిల్లాల అన్నిటి ఆర్థికస్థితి - ముఖ్యముగా బాగుచేసికొన ప్రయత్నించుటకొరకే 22-వ ఆంధ్రమహాసభి విశాఖపట్టణమున జరుపనిశ్చయింపవైనది. ఇది మీకు కావలసినదికాదా? ఉత్తరసర్కారులవారి కంటే హెచ్చుగాకూడ కావలసినదికాదా? కాన చక్కగ ఆలోచించుకొని ఆంధ్రజాతీయైక్యతకొరకు, ఆంధ్రుల సర్వతోముఖాభివృద్ధికొరకు దయచేసి మీరు — రాష్ట్రవిషయమున సుముఖులను విముఖులను — మీ అన్నదమ్ములను ॥ ఉత్తరాంధ్రులపై భ్రాతృప్రేమచూపి, మహాసభకు వచ్చి మన కందరకు పనికి వచ్చునట్లు కార్యక్రమము శ్లాఘనీయముగా జరిపి, ఆంధ్రుల ఐకమత్యమును లోకమునకు చాటవలసిన బాధ్యత మీ మీద ఉన్నదని వినయపూర్వకముగా హెచ్చరించుచున్నాను. మీ రాకవలన మమ్మానందింప జేసి మీ సహనబుద్ధిని దేశాభిమానమును వెల్లడించి, ఆంధ్ర మాతకు — మన కలికితట్టు తనపుత్రులుచే కన్నీరు మున్నీరుగా పొక్కుచున్న తెనుగుతల్లికి — సంతోషము సమకూర్చి ధన్యులనుదురుగాక — అని మిమ్మెంతయో వేడుచున్నాము — వ్యవధిలేదు. లెండు, రండు పేరు చెప్పుకొనుడు. మీ రాకకై ఎదురు చూచు మా సన్మానమును పొంది శ్లాఘాపాత్రులు కండు.

* * *

సన్మానసంఘంయేర్పాటు

ప్రతినిధుల వివరములు

(స్వకీయవిలేఖరి)

విశాఖపట్నం, నవంబర్ 16:—

ఈపట్టణమున యీనెల 22, 23 తేదీలను జరుగనున్న 22 వ ఆంధ్రమహాసభకు వివిధ ప్రాంతముల నుండి యీక్రిందిరీతిని ప్రతినిధులగ వచ్చుచున్నట్లు సన్మాన సంఘంవారు తెలుపుచున్నారు:—

జిల్లాలు	ప్రతినిధుల సంఖ్య.
ఉత్తర, దక్షిణ విశాఖపట్నంజిల్లాలు	250
తూర్పు గోదావరి	29
పశ్చిమ గోదావరి	51
క్రిష్ణా	75
గుంటూరు	71
నెల్లూరు	2
చిత్తూరు	3
రాష్ట్రేతరులు!—	
ఒరిస్సా	58
బీహారు	15
నాగపూరు	1
బొంబాయి	1
బంగాళాదేశము	1

నేటికి సన్మానసంఘములో రాజబోపకులుగ విజయనగరం మహారాణి గారును, శ్రీ కంచర్లరామబ్రహ్మం (విశాఖపట్నం) శ్రీ చిలకా సంజీవరావునాయుడు (విశాఖపట్నం) గార్లును చేరిరి.

పోషకులుగ 20 మంది, అభిమానులుగ 15 మంది సభ్యులుగ 61 మంది చేరిరి.

సన్మానసంఘంవారి యేర్పాట్లు

మహాసభకు విచ్చేయుయోయచు సుప్రసిద్ధులగు ఆంధ్రనాయకులు మున్నగువారికిసుమారు 200 మందికి ఆహ్వానములను పంపిరి.

ప్రతినిధులకు, పైనుండి వచ్చిన సన్మానసంఘ సభ్యులకు విడుదులకొరకు (బసలు) టర్నరు సత్రం, మిషన్ హైస్కూలు భవనము ఏర్పాటు చేసిరి.

మహాసభ మొదట టౌనుహాలులో జరుపనిశ్చయించినను, ప్రతినిధులసంఖ్యహెచ్చుటచేతను, ప్రేక్షకులకు చూచుట కవకాశము కలుగజేయుటకును ప్రత్యేకముగ టౌనుహాలు కుత్తరదిశను విశాలమైన పందిరి వేయించుచున్నారు. వంటకు, భోజనములకు టర్నరు సత్రములో పందిళ్లు వేయించుచున్నారు.

మహాసభాధ్యక్షుని విడిది

కలెక్టరుగారిచే ప్రాంతమున నున్న శ్రీ జయపురమహారాజావారి బంగాళాలో మహాసభాధ్యక్షులకు విడిది ఏర్పాటుచేసిరి.

పత్రికాసంపాదకులకు ఆహ్వానములు

ఇంతేకాక ఆంధ్రదేశమందలి పెక్కుమంది పత్రికాసంపాదకులకు కూడ ఆహ్వానములు పంపిరి

రాజకీయఖైదీలనందరిని వదలవలెను

మాంచెస్టరుగార్డియనుపత్రిక ప్రధానవ్యాసం

లండను, నవంబర్ 17:—

ఇండియాలో రాజకీయ ఖైదీలనందరిని వదలవలెననికోరుతూ మాంచెస్టరుగార్డియను పత్రిక యీవారాళ ప్రధానవ్యాసంలో తెలుపునాయింది. "1940 ఆగస్టులో రాజప్రతినిధి ప్రకటనచేసిన తరువాత ప్రజలను సంతృప్తిపరచడానికి దొరతనంవారు యేమీ చెయ్యలేదు. రాజకీయఖైదీలవారికి సమాధానం కుదిరేవరకు దొరతనంవారు మీ చెయ్యజాలరని అమెరికాగారిదే నరకు చెప్పారు. అమెరికాగారిప్పుడు తన అభిప్రాయమును మార్చుకుని భారతీయులలో ఆయికమత్యం కలగడానికి వారికి సహాయం చెయ్యవలెను. కాంగ్రెసువాయకులును, కాంగ్రెసు సభ్యులను చాలామందిని దొరతనంవారు జయిళ్ళలో బంధించారు. పండిత జవహరలాలుగారికికూడా శిక్షవేశారు. ఇండియాలో స్వపరిపాలనం యేర్పరచబడునని బ్రిటను దొరతనంవారు వాగ్దానంచేశారు. దొరతనంవారికీ కాంగ్రెసువారికీ సమాధాన

లండను మార్కెట్టు

(రూ. స్వా. కేబిల్)

లండను, నవంబరు 17 —

స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం తక్కువగా జరిగినప్పటికిని ధరల ధోరణి మాత్రం స్థిరంగా నుండెను. కాఫర్సుకు గిరాకియుండి పెరిగెను. వజ్రములవెల స్థిరంగా నుండెను. గిల్టుఎడ్జీలు ముగింపు సమయానికి హెచ్చెను. జపాను బ్రెజిల్ బాండ్లు స్వల్పంగా మందగించెను. వాల్ స్ట్రీటు వ్యాపారం అస్థిరంగా నుండెను.

విదేశ ధరలు

(రూటరు ప్రత్యేకసర్విస్)

లండను వెండి బంగారు

లండను, నవంబరు 17.

	కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	23-1/2	23-1/2
వాయిదా	23-1/2	23 1/2
కొన్సుబార్ బంగారు పా.	8-8-0	8-8-0

లండను స్టాక్ మారకము

లండను, నవంబరు 17:—

	కడపటిధర	నేటిధర
రూపాయిపత్రములు 3½% పా	69½	70/-
కాన్సోల్సు 2½%	82 1/4	82-1/4
కన్వర్షనులోను 3½%	106-5/8	106-5/8
యుద్ధపత్రములు 3½	104-5/8	104-11/16
ఫండింగులోన్ 4%	114-1/2	114-1/2
విక్టరీబాండ్లు 4%	113-15/16	113-15/16
చార్టర్డుబ్యా॥ ఐ. ఎ. & సి.	9-1/4	9-1/4
తీస్టరను బ్యాంకు పా	5/-	4-3/4
హాంగ్ కాంగ్ స్యాంగేబ్యాంకు	78/-	77½
నేమనల్ బ్యాంకుఆఫ్ఇండియా	36/-	36/

న్యూయార్కు డూది

న్యూయార్కు, నవంబరు 17

	శనివారము క్లోజింగు	సోమవారము క్లోజింగు
డిసంబరు	16.13/16.13	16.04/16.04
జనవరి 1942	16.15/16.15	16.06/16.06
మార్చి	16.27/16 23	16 26/16 27
మే	16.33/16.33	16.28/16 3
జూలై	16.30/16.30	16.24/16 24
అక్టోబరు	16.33/16.33	16.29/16 30
మధ్యరకము హాజరు	17.19	7.16
March (Highest)	16.30 at	11.33
,, (Lowest)	16.26 at	11.1-

న్యూయార్కు మారకం

న్యూయార్కు, నవంబరు 17

	వెనుకటి ముగింపు	నేటి ముగింపు
టి. టి న్యూయార్కు	లండన మీద 4.03¾	4.03¾

కలకత్తా మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, నవంబరు 17:—

స్టాక్ ఎక్స్ఛేంజిలో ధరలు మంగంగా ప్రారంభమై ముగింపువేళకు స్థిరపడెను. దూది బోర్డులు, తేయాకులు, పారిశ్రామిక వాటాలు నిలుకడతోనుండి వ్యాపారం కొంత బాగా జరిగెను. స్పెక్యులేటివు ఇంజనీరింగు వాటాలు వెలలు స్థిరంగానే యుండెను. గవర్నమెంటు సెక్యూరిటీలు కూడా స్థిరంగా నుండెను.

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, నవంబరు 17.

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపు వేళకు ధరలీ క్రిందివిధముగా ఉన్నవి:—

బ్రోచ్ (క్రొత్త ఎప్రిల్-మే 1942)		237.0 0
ఉమ్రా	(డిసంబరు-జనవరి)	199.8-0
,,	(మార్చి-1942)	191.0 0
బెంగాల్	(డిసంబరు-జనవరి)	144.8-0
,,	(మార్చి-1942)	148 0
,, ,,	అత్యధికధర	237.0.0
,, ,,	అత్యల్పధర	233 8-

దూదిధర ఎక్కువగా ప్రారంభమై మరింత పెరిగి తరువాత మందగించెను. మిల్లీ అభివృద్ధిగాంచి స్థిరంగా ముగిసెను.

బొంబాయి పంటలు

బొంబాయి, నవంబరు 17:—

గోధుమలు	(మే)	రూ 7-0-3
అవిశెగింజలు	(మే)	రూ 9-1 3
వేరుసెనగలు	(ఫిబ్ర)	రూ 43-13.0

(అ. ప్రె)

కొలంబో రబ్బరు

కొలంబో, నవంబరు 17:—

నేడు రబ్బరువెల చాప 56

క్రేప్ 57½ సెంట్లు.

శనివారంనాటి ముగింపు వెలలు అవే.

సింహళపు పంటలు

కొబ్బెర (బారువ 1-కి) రూ. 33/50

కొబ్బెరమూసె తెల్లది (యఫ్. ఓ. బి. టన్ను 1-కి) రూ. 32)/00 (నామకం)

(అ. ప్రె.)

బొంబాయి మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, నవంబరు 17:—

స్టాక్ ఎక్స్ఛేంజిలో యీవారం చివరం ఉత్సాహంగా జరిగి ధరలు అభివృద్ధిగాంచెను. తాతాడిఫర్డు వెల రూ 25 లతో హెచ్చెను. టెక్సుటైల్సు వెలకూడా బాగా నుండెను. బొంబాయి రంగులు రూ 1433-12-0 వరకు పెరిగెను. సింప్లెక్సుకు గిరాకియుండి రూ 214 లతో స్థిరంగా ముగిసెను. అసోసియేటెడు సిమెంట్సుధర రూ 3 హెచ్చెను. గవర్నమెంటు పేపరు నిలుకడతో నుండెను.

గవర్నమెంటు సెక్యూరిటీలు

2¾% 1948/52 98/2, 3% ఋణము 1941 100/-, 3% 1951/54 99/13, 3% 1963-65 95/-, 3½% వడ్డీ ప్రభుత్వపత్రములు 96/-, 3½% ఋణము 1947/50 103/4 4% 1943 103/12, 4% ఋణపత్రం 1960-70 110/15, 4½% 1955-60 114/13, 5% 1945-55 111/-, 3% 1946 102/-

మిల్లుల వాటాలు

అహమ్మదాబాదు అడ్వాన్సు 393/12, బొంబాయి కలంకారి 1433/12, సెంట్రల్ ఇండియా 459/8, సెంచరీ 93/0, కొలాబా 259/-, గోకాక్ 299/-, ఇండియన్ క్లీచింగ్ 187/-, కోహినూర్ 584/8, ఫోనిక్సు 490/-, పోలాపూరు 5100/-, సింప్లెక్సు 214/-, స్వదేశి 513/-, విష్ణుమిల్లు మూడి 1555/-,

మిశ్రమములు

అల్ కాక్ 635/-, బిలాపూర్ షుగర్ 259/8, బొంబాయి, బర్మా 565/- బొంబాయి బర్మా (కొత్తది) 186/4 బొంబాయి స్టీం 490/, బొంబాయి టెలిఫోన్ 85/-, బొంబాయిట్రామ్ 149/-, బ్రిటిష్ బర్మా పెట్రోల్ 3 7-9, సింధియా స్టీం 28/9, కిరకాడ్ పూరు 46-0-0, ఆంధ్రవల్లి 174/- తాతా పవర్ 1795/-, తాతా హైడ్రో 183/-, తాతా స్టీల్ (డిఫర్డు) 220/-, తాతా (ఆర్డినరి) 412/-, ప్రెమియర్ కన్స్ట్రక్షన్ 125/-, ఇండియన్ బరక్ అండ్ స్టీల్ 35/11, బర్మా కార్పొరేషన్ 4/9/ ఇండియన్ కాపర్ 2/4/0, ఎలెక్ట్రిక్ అజ్మీరు 12/14, బొంబాయిసుబర్బను 188/12

సిమెంటు

అసోసియేటెడ్ సిమెంటు కంపెని 170/- న్యూ ఇండియా ఇన్సురెన్సు 57/8, తాతా స్టీల్ 1-వ ఋణము 216/4

,, 2-వ ఋణము 154/8

బ్యాంకు

సెంట్రల్ బ్యాంకి 55/-, ఇంపీరియల్ పూర్తిగా చెల్లించినది 1625/-, సగము చెల్లించినది 402/8, బ్యాంకు ఆఫ్ ఇండియా 149/-, రిజర్వు బ్యాంకు 109/0

లోహపు మార్కెటు

మదరాసు, నవంబరు 18:—

జింకుమలామురేకులు:— డోరియా రేకులు 24 గేజి హండ్రెడు వెయిటు కట్ట 80-0-0

26 ,, ,, బండలు 48-0-0

సాదారేకులు:— 26 గేజి హండ్రెడ్ వెయిటు 24 గేజి రూ 40-0-0

,, 26 గేజి రూ 43-0-0

మెటల్ షీట్సు గుండ్రనివి యం.యస్. చదరమైనవి (హండ్రెడ్ వెయిట్)

పలం. యస్. గుండ్రనివి	3/16		33-0-0
1/4	28-0-0	5/16	27-0-0
3/8 టు 1	26-0-0	1/2" టు 1"	25-0-0

కడ్డీలు వివిధ సైజులవి హండ్రెడ్వెయిటుకు 26-0-0 రూపాయలనుండి 37-0-0 రూపాయల వరకు.

స్క్వేర్ కడ్డీలు ¼" టు ⅝" × 1" టు 3" 42-0-0

ఆక్సిల్ కడ్డీలు 1½" నుండి 2 28-0-0

(ఉక్కు రేకులు బారువెల)

(ధరలు నూటికి ప్రకారం)

4" × 2" × 2 రేకులు బా. 1-కి 32-0-0

3 రేకులు 33-0-0, 4 రేకులు 33.8-0

5 రేకులు 34-0-0, 6 రేకులు 35-0-0

7 రేకులు 35-0-0 8 ,, 33-0-0

9 రేకులు 33-8-0 10 ,, 35-0-0

11 35-8-0 12 రేకులు 36-8-0

13 రేకులు 37-8-0

యం. యస్. రేకులు (హండ్రెడ్ వెయిటు)

3/16" టు 3/8" 40-0-0

యం. యస్. పీపాకట్లు 1/16" × 1" టు 2" 32-0-0

,, ⅛ × 1 టు 1¾" 30-0-0

యం. యస్. కోణములు

,, ⅜" 34-0-0 3/16" 34-0-0

,, ¼" టు ½" 34-0-0

వర్షంవల్ల పాకీవాండ్రకు యిబ్బంది

కార్పొరేషను కమిషనరు సౌకర్యంచేయుట

మదరాసు, నవంబర్ 17:—

నవం 14 వ తేదీ రాత్రి ఎక్కువ వాన కురియుటవల్ల స్వర్టాంకు ప్రదేశంలో నీళ్లు నిండిపోయి అక్కడ గుడిసెలలో నివసించుచుండిన పాకీవాండ్రకు నివసించటానికి స్థలం లేకపోయెను. మదరాసు మేయరు కార్పొరేషను కమిషనరు అక్కడికి వెళ్లి మూసి యిండ్లులేని వారిని గంగాధరేశ్వరరు కోయిల వీధి యందలి కార్పొరేషను పిల్లల పాఠశాలలో తావిచ్చి రెండురోజులు వారలకు కమిషనరు ఉత్తరవుమీద కార్పొరేషనువారే భోజనం సప్లయిచేసిరి.

చెన్నపురి ధరలు

చెన్నపురి, నవంబరు 18:—

ఇండియాప్రభుత్వ ఋణపత్రములు 2¾% 1948-52 98/2/0 3% 1941 100/-, 3% 1951-54 99-13-0 3% డిఫన్సు ఋణము 1946 102-0-0 3% 1963-65 95 0-0 1½% జి. పి. 96-0-0 3½% 1947-50 103-4-0 4% 1948 103/12 4% 1960-70 110-15-0, 4½% 1955-60 114-13-0 5% 1945-55 111/0.

వేరుసెనగలు

చెన్నపురి, నవంబరు 18:—

(531 పా॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు మెషిన్ పప్పు ఆఫీసురకం 32-12-0 33-0-0

స్థానిక రకం

వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) వెల చెక్కురకం 66/- 66/8

ఎక్స్పెల్లర్ 72-8-0 73 0-0

బెంకాయనూనె కాండి పెనాంగ్ 500 పౌనులది వెల కొలంబో 76-8-0 77-0-0

అముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం 79-0-0.

చక్కెర ధరలు

ప్యారి		31-0-0
వాన్పూరు	29-4-9	31-0-0
ఉయ్యూరు		29-8-0
పామర్లకోట		29-8-0

రైళ్ల రాకపోకలు

(1-10-41 నుండి)

సెంట్రల్ యం.యస్. యం. రైల్వే.

బండ్లపేరు బయలుదేరువేళ వచ్చువేళ

కలకత్తా మెయిలు రా. 8 15 ఉ. 8 1

గ్రాండుట్రంకుఎక్స్ప్రెస్ ఉ.7 30 రా.6 55

పూరీ ప్యాసింజరు రా. 8 30 ఉ. 11 41

కావలి ప్యాసింజరు మ. 12 40 మ. 2 50

బొంబాయి మెయిలు రా. 8 50 ఉ. 6 1

,, ఎక్స్ప్రెస్ ఉ. 8 15 సా. 5 40

రాయచూరుప్యాసింజరు ఉ. 9 25 సా. 4 1

శేణిసుంట ప్యాసింజరు — ఉ. 9 45

డిటో — రా. 9 45

బెంగ్లూరు మెయిలు రా. 9 30 ఉ. 6 20

బెంగ్లూరు ఎక్స్ప్రెస్ మ. 12 50 మ. 2 30

బెంగ్లూరు ప్యాసింజరు ఉ. 6 20 రా. 8 20

బెంగ్లూరు ప్యాసింజరు రా. 9 40 ఉ. 5 40

జోలార్పేటప్యాసింజరు మ. 12 55 మ. 2 15

అరక్కోణం కాట్పాడి ప్యాసింజరు సా. 5 30 —

అరక్కోణం ప్యాసింజరు సా. 6 25 —

యస్. ఐ. రైల్వే సెంట్రల్

నీలగిరి ఎక్స్ప్రెస్ రా. 9 15 ఉ. 6 35

మలబార్ ఎక్స్ప్రెస్ రా. 8 0 ఉ. 7 15

ఎగ్మూరు

ఇండోసిలోను ఎక్స్ప్రెస్ రా. 8 45 ఉ. 6 35

షెనోయ్ టప్యాసింజరు ఉ. 7 25 రా. 7 5

తిరువేంద్రం ఫా॥ప్యా॥ రా. 9 15 ఉ. 6 20

కార్డులైను

తిరుచినాపల్లి ఎక్స్ప్రె రా. 10 0 ఉ. —

తిరుచినాపల్లి ఫా॥ప్యా॥ — — మ. 2 50

తిరువేంద్రం ఎక్స్ప్రెస్ రా. 7 55 ఉ. 7 0

ధనుష్కోటి ఫా॥ప్యా॥ ఉ. 11 20 మ. —

,, (నెం. 25) ,, — ఉ. 7 45

బీచి

కంజీవరం ప్యాసింజరు ఉ. 6 27 ఉ. 9 36

,, ,, మ. 1 33 సా, 5 42

,, ,, సా. 6 2 రా. 9 5

విల్లుపురం ప్యాసింజరు రా. 8 26 ఉ. 11 0

మదరాసు రేడియో

(20-11-1941)

మదరాసు స్టేషను

(ని. యు. యం. 211 మరియు 41-27 మీటర్లు) ఉదయం 7-30 గం. తెలుగులో వార్తలు. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. వర్తమానవిషయాల ప్రసంగం. లేదా సంగీతం. 8-0 గం. గ్రామఫోను రికార్డులు. 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. శ్రీమతి సుందరి రమణన్ (ఫిడేలు) 9-0 గం. ముగింపు.

2 వ ప్రసారం. మధ్యాహ్నం: 1-0 గం. శ్రీ యస్. శ్రీనివాసరావు (గాత్రం) 1-30గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. కళాశాలల కార్యక్రమం. 1-50 గం. ముత్తుస్వామిదీక్షితరు జీవితం. 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. తెలుగులో వార్తలు. 2-10 గం. శ్రీ యస్. శ్రీనివాసరావు (గాత్రం) 2-40 గం. ఫిలింపాటల రికార్డులు. 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు) సాయంకాలం: 4-0 గం. పిల్లలకై ప్రసారం. (తమిళం) 4-30 గం. యూరోపియనుసంగీతపు రికార్డులు. 5-0 గం. శ్రీమతి సుందరరమణన్ (ఫిడేలు) 5-45 గం ఇదివల గ్రామఫోను రికార్డులు. 6-0 ఆంగ్లమున వార్తలు. 6-5 గం. క్రొత్తలనుండి లేఖలు. 6-15 గం. "రామచంద్రుడు" తెలుగు నాటకం (రచయిత శ్రీ వి. వి. రామనాథం) 6-35 గం. శ్రీ టి. బలరామన్ (క్లారియనెట్) 7-0 గం. ప్రపంచసమీక్ష (తెలుగు) శ్రీ జి. వి. కృష్ణరావు 7-10 గం. జంత్రసమ్మేళనం. 7-25 గం. వాణిజ్య వార్తలు. 7-30 గం. తెలుగులో వార్తలు. 7-45 గం. తమిళమున వార్తలు. 8-0 గం. తిరుచినాపల్లిలోవలె. 9-0 గం. క్రికెటుగూర్చి ప్రిన్సు దులీప్‌సింగు ప్రసంగం. (రికార్డు) 9-15 గం. ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. యుద్ధవార్తల విమర్శ (బి. బి.సి. ప్రసారం) 10-0 గం. నుండి 87-34 మీటర్లలో వలె. 10-30 గం. ముగింపు.

(60.98 మీటర్లు.) సాయంకాలం: 4-0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్లలోవలె. 5-45 గం. విరామం.

(87-34 మీటర్లు.) 6-0 గం. నుండి 6-35 గం. వరకు 211 మీటర్లలోవలె 6-35 గం. మళయాళంలోవార్తలు. 6-45 గం. నుండి 7-45 గం. వరకు 211 మీటర్లలోవలె 7-45 గం. నాగయ్య రికార్డులు. 8-0 గం. నుండి 9-30 గం. వరకు 211 మీటర్లలోవలె. 9-30 గం. శ్రీ టి. బలరామన్ (క్లారియనెట్) 10-0 గం. హిందూస్థానీ రికార్డులు. 10-30 గం. ముగింపు.

* * *

తిరుచినాపల్లి స్టేషను

1 వ ప్రసారం. (336 మీటర్లు.) ఉదయం: 7-30 గం. గ్రామఫోను రికార్డులు. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీమతి శెంగమలవల్లి అమ్మాళ్ (గాత్రం) 8-15 గం. ఆంగ్లమునవార్తలు. 8 25 గం ఫిలింపాటల రికార్డులు. 9-0 గం. ముగింపు.

2-వ ప్రసారం. మధ్యాహ్నం: 1-0 గం. గ్రామఫోను రికార్డులు. 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీమతి శెంగమలవల్లి అమ్మాళ్ (గాత్రం) 2-0 గం. తమిళ మున వార్తలు. 2-5 గం. విద్యావిషయికప్రసారం. 2-30 గం. ముగింపు.

3-వ ప్రసారం. సాయంకాలం 5-0 గం. శ్రీ కే. యల్. రంగదాస్ (మురళి) 5-45 గం. సంగీతపాఠం. 6-0గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. గ్రామీయులకైప్రసారం 6-30 గం. శ్రీ కే. యల్. రంగదాస్ (మురళి) 7-0 గం. వర్తమాన విషయాలు. 7-15 గం. తమిళసంగీతంగూర్చి శ్రీ వేలూరు టి. ఏ. సంబంధమూర్తి ఆచారియార్ ప్రసంగం. 7-30 గం. ప్రకటనలు, అమృతమంథన్ రికార్డులు. 7-45 గం. తమిళమున వార్తలు 8-0 గం శ్రీ మారియప్పస్వామిగళ్ (గాత్రం) శ్రీ మాయవరం గోవిందరాజపిళ్లై (ఫిడేలు) శ్రీ కే. శివడిపేలు పిళ్లై (మృదంగం) 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం బి. బి. సి. వార్తలు. 9-45 గం. యుద్ధ వార్తల విమర్శ. (బి. బి. సి. ప్రసారం.) 10-0 గం. ముగింపు.

అఖిల భారత ఫార్వర్డు బ్లాకు తృతీయ సమావేశం

అఖిల భారత ఫార్వర్డుబ్లాకు తృతీయ సమావేశం యీనెల 29, 30 తేదీ లందు కలకత్తాలో జరుగును. జిల్లాకమిటీలు, మదరాసు ఫార్వర్డుబ్లాకు ఆఫీసుకు యీనెల 22 వ తేదీ లోగా ప్రతినిధుల పేర్లను అందజేయవలెను. అఖిల భారత సంఘానికి దభ్యుల నెన్నుకొనవలసిన తమిళనాడు ఫార్వర్డుబ్లాక సమావేశం మదరాసులో యీనెల 25 వ తేదీని జరుగునని మదరాసు ఫార్వర్డుబ్లాక కార్యదర్శి దలుపుచున్నాడు.



మీరు 'ఆస్పో' సీలుటైట్ ప్యాకెట్టును నీటిలో ముంచుడు

బిళ్లలుపొడి గానేడుండును! దీనిఅర్థమేమి

మామూలు మందుబిళ్లల లోని మందుగుణము కొద్ది రోజులలోనే నశించి పోవును. 'ఆస్పో' ఏండ్ల పర్యంతము తాజాగాను శుద్ధముగాను ఉండును.

సీల్‌టైట్ ప్యాకెట్టు ఆధునిక పరిశోధనల అత్యద్భుత ఫలితములలో నొకటి. ముఖ్యముగా అత్యుష్ణ దేశములలో, మందుబిళ్లలను ధ్రవముగా, నీరు, చెమ్మ, తడి తగులకుండునట్లు, గాలిదూరని అరలలో ప్యాకుచేయుటకు ఈ సీలుటైటు పద్ధతి అత్యుత్తమమైనది. మామూలుగా వదులు పొట్లములలో ఉంచిన ఆస్పిరిన్ బిళ్లలు మొదలయిన వాటిలోని ఔషధగుణము కొద్దిరోజులలోనే తగ్గిపోవుట ఎరిగి యున్న విషయమే. కాని, సీల్‌టైటు పద్ధతివలన మందుబిళ్లలు నిస్సారదేహముగా తాజాగా నుండును. 'సీల్‌టైటు' ప్యాకెట్టులోని ఆస్పోలో తడిచేరదు. పులిసి పాడయిపోదు. మీరు ఈ యథార్థమును తెలుసుకొనుటకు, 'సీల్‌టైటు' ప్యాకెట్టులో ఉన్న ఆస్పోను ఒకగ్లాసునీటిలో ముంచి పరీక్షించుడు!

ఆస్పో గుణములు

2 బిళ్లలు మలేరియాను నివారించును.
2 బిళ్లలు తలనొప్పిని 5 నిమిషములలో పోగొట్టును
2 బిళ్లలు జ్వరమును 10 నిమిషములలో కుదుర్చును.
2 బిళ్లలు నరముల నొప్పిని వెంటనే తొలగించును.
2 బిళ్లలు మంచి నిద్రను కలిగించును.
2 బిళ్లలు స్త్రీల బాధలను పోగొట్టును.
2 బిళ్లలు పుక్కిలించిన గొంతు రాచుకొనుట తగ్గును.
2-3 బిళ్లలు జలుబు, యిన్‌ఫ్లూయంజాలను పారద్రోలును.
2-4 బిళ్లలు కీళ్లవాతము కాళ్లవాపు మొదలైనవాటిని కుదుర్చును.

ASPRO REG TRADE MARK

'ఆస్పో' మలేరియా జ్వరమునకు అమోఘ జౌషధము



అన్నిచోట్ల అమ్ముబడును.

'ఆస్పో' గుండెమగాని కడుపుమగాని చెరుపు చేయదు.

3 బిళ్లలు 1 అణా
30 బిళ్లలు 10 అణాలు

డిస్ట్రిబ్యూటర్లు:
జె. ఎల్. మారిసన్, సన్ అండ్ జోన్స్ (ఇండియా) లిమిటెడ్
పో. బా. 1370, మద్రాసు. (ఫోను 3126); ద్రాంపీలు.

మద్రాసు హైకోర్టు:

హత్యానేరము

(న్యా॥ కింగ్, న్యా॥ హోవెల్)

చెన్నపురి, నవంబరు 17:—

కుమారస్వామిగౌండన్, భీమయ్యగౌండన్, పొన్నుస్వామిగౌండన్, పళనిగౌండన్, అనువారలు కోయంబత్తూరు అడీషనల్ సెషన్సుజడ్జిచే హత్యానేరమునకు ఉరిశిక్ష విధింపబడిన రిఫర్డుట్రయలుసందర్భమున న్యాయమూర్తులు తీర్పునిచ్చిరి.

మొదటి ముద్దాయి ఉంపుడుకత్తెతో ఎరిపాలయంవాస్తవ్యుడైన పళనిగౌండన్, సరసము లాడెనని ఇతర ముద్దాయిల సహాయముతో, అతడు ఒక తోటలో నిద్రపోవుచుండగ హత్యచేసెనని వారిపై నేరము మోపబడగా, సైవిధమున సెషన్సు జడ్జి శిక్ష విధించెను.

న్యాయమూర్తులు మొదటిముద్దాయి నేరస్థుడని ఉరిశిక్షను ఖాయపరచుచు, మిగిలి వారు నేరము, చేసినట్టుకు తగినసాక్ష్యము లేదనుమా నిర్దోషులని విడిచిపుచ్చిరి.

శ్రీమతి ఇంటె చొక్కమ్మాళ్ మొదటి ముద్దాయి తరపునను ఎస్. టి. రఘునాథన్ ఇతరుల తరపునను, పబ్లిప్రాసెక్యూటరు ప్రాస్‌క్యూషనుతరపునను వాదించిరి.

హత్యానేరమునకు కోయంబత్తూరు అడీషనల్ సెషన్సుజడ్జిచే ఉరిశిక్ష విధించబడిన భుజంగగౌండన్, అసంగగౌండన్, అను ముద్దాయిల రిఫర్డుట్రయలు సందర్భమున న్యాయమూర్తులు తీర్పు నిచ్చిరి.

ముద్దాయి లిరువురు 7-11-40 తేదీన పట్టకరనూరు గ్రామంలో స్త్రీసంబంధమైన కార్పణ్యమును పురస్కరించుకొని వెంకటాయిగౌండన్ అను వానిని ముద్దాయిలు హత్యచేసిరని ప్రాసిక్యూషను వారి కథనము. ముద్దాయిలు హత్యచేసి రెండురోజులు పోలీసులు వచ్చి శోధించువరకు శవమును దొరక నీయలేదనియు తెలుపబడెను.

న్యాయమూర్తులు అసంగ గౌండన్ నేరస్థుడని ఉరిశిక్షను ఖాయపరచుచు భుజంగగౌండన్‌కు మూడేండ్లు మాత్రమే శిక్షను అనుభవించవలెననియూ హత్యానేరమునకు వానికి ఉరిశిక్షను తొలగించిరి.

క్రౌన్ తరపున పబ్లిక్ ప్రాసెక్యూటరును, ముద్దాయిల తరపును ఎస్. సూర్యప్రకాశ వాదించిరి.

ఉత్కళంలో మిశ్రమ మంత్రివర్గం

కడకం, నవంబరు 17:—

ఉత్కళంలో మిశ్రమ మంత్రివర్గము

ఆయుర్వేద అధ్యాపకశిక్ష పరిషత్తు

పై పరిషత్తులో చక్కనబద్ధ వ్యాపారమగ్రంథంగా సంపుటీకరించుటకును, గ్రామవైద్యుల మాన్యులను తయారుచేయుటకును యీ క్రిందివారు సంపాదకీయవర్గంగా నవంబరు 13 వ తేదీని ఆనడిశాలో ఎన్నుకోబడిరి. (1) పండిత కే. పరమేశ్వరన్ బిళ్ల తిరువనంతపురం) (మళయాళం) (2) పండిత వి. నారాయణస్వామి (మదరాసు) (తమిళం) 3. పండిత ముక్కమూల వెంకట శాస్త్రి (కృష్ణాజిల్లా) (సంస్కృతం) 4 పండిత తేజోమూర్తుల గురునాథ (రామచంద్రాపురం) (తెలుగు) 5. కవిరాజ్ డి. యన్. రాయి (కలకత్తా) (బెంగాలి) 6 పండిత ఆర్. శెఫటక్ (బీహారు) (హిందీ) 7. డా॥ బెల్‌పి డెల్వే (నాగపూరు) (ఇంగ్లీషు) 8. పండిత బి. వి. గోడ్బోలే (సతారా) (మహారాష్ట్ర)) 9. పండిత తాగానాన్ (బల్లారి) (కన్నడం) 10. డా॥ ఎ. లక్ష్మీపతి (మదరాసు) (సమావేశకర్త)

అహమదాబాదులో సత్యాగ్రహ వార్షికదినము

అహమదాబాదు, నవంబరు 17:—

1940 నవంబరు 17 వ తేదిని వల్లభాయి పటేలుగారు సత్యాగ్రహం చేశారు. ఆనాడే గుజరాతులో సత్యాగ్రహంప్రారంభమయినందుకు యీనాళ రాష్ట్రమందంతటా సత్యాగ్రహ వార్షిక దినమును జరపవలెనని రాష్ట్రీయ కాంగ్రెసు సంఘంవారు తీర్మానించారు. అందువల్ల యిక్కడ అన్నిపేటలలోను జాతీయపతాకవందనాలు జరిగాయి కాంగ్రెసు హక్కు సుఅవధరణలో బొంబాయి మాజీ రెవిన్యూమంత్రి మురార్జీ దేశాయిగారు జాతీయపతాకమును లేవనెత్తారు. "దేవాలయాలకు వెళ్లేవారిలో చాలామంది నిరుత్సాహులుగానే వుంటాయి. జాతీయపతాకవందన సభలకు వచ్చేవారు నిరుత్సాహులుగా వుండగూడదు. ధీరులకుండదని అహింసను మీరు అలవాటు చేసుకోవలెను. అహింసాపద్ధతిని మీరు జాతీయపతాకమును కాపాడడానికి సిద్ధంగా వుండవలెను" అని దేశాయిగారన్నారు (అ. ప్రె.)

సీర్పూరచదమును గురించి మీ అభిప్రాయమును నిర్ధారణగా తెలుపవలెనని పర్లాకిమిడి మహారాజుగారు గవర్నరుకు వ్రాశారు. దీనినిగురించి తనతో మాట్లాడడానికి యీనెల 19 వ తేదీని ఉదయం 10 గంటలకు గవర్నమెంటుహౌసుకు రావలెనని గవర్నరు మహారాజుగారికిన్నీ గోదావరి మిశ్రగారికిన్నీ వ్రాశాడని తెలిసింది. (యు. ప్రె.)

గౌ॥ మేజస్ట్రేటుల సంఘం

21 వ వార్షికోత్సవం

మదరాసు, నవంబరు 18:—

మదరాసు గౌరవ మేజస్ట్రేటుల సంఘం 21 వార్షికోత్సవము నిన్న సాయంకాలం "వుడులంప్సులో" ఆడ్వైజరు జి. రుదరు ఫర్డుగారి అధ్యక్షతను జరిగెను.

అల్పాహారముల విందు జరిగిన తరువాత కార్యదర్శి ఎం. ఎస్. దామోదరంపిళ్లైగారు స్వాగత మొసంగుచు వార్షికనివేదిక చదివిరి. నగరంలో రక్షాలు తక్కువ చేయరాదనియు, ఎక్కువ మరుసుదొడ్లు కట్టించాలనియు తమ సంఘంవారు తీర్మానించిన విషయం చెప్పిరి.

రుదరుఫర్డుగారు ఉపన్యసించుచు, నిరుద్యోగం అధికమయినందున రిక్షాల సంఖ్య అధికమైనందున బండ్లరవాణాకు అడ్డంగా నున్నదనియు, వాటిసంఖ్య తగ్గించుట అవసరమగుచోట పోలీసు కమిషనరుకి అధికారమివ్వబడెననియు చెప్పిరి. వారు అవసరంగా రిక్షాలలైసెన్సులు తగ్గించినట్లైతే అపుడు తనచర్య గైకొనబడునని రి.

నగరంలో పబ్లికు మరుసు దొడ్ల సంఖ్య చాలదని పోలీసు కమిషనరుగారు కూడ అంగీకరించి యున్నారనియు, ఎక్కువ చేయవలెనని కార్పొరేషువారిని కోరియుంటినని యు, చెప్పిరి.

నేరస్థులకు జరిమానాలు శిక్షలు విధించుట గూర్చి ప్రభుత్వంవారి ఉత్తరువులను పరించి తెల్పుచు, చిన్న నేరాలను కనిపెట్టుటకు చాలశ్రమ ఖర్చు భరించవలసి వచ్చుచున్నదనియు, ఇంతా చేస్తే నేరస్థులు నాలుగణాలు అర్థరూపాయి జరిమానాతో విడచిపెట్ట బడుచున్నారనియు, తెలిపిరి.

దారులలోను రోడు ప్రక్కలను విక్రయించే వారి అల్లరి. చాల ఎక్కువగ నుందనియు, వారి నిర్లక్ష్యపు స్వభావంకల వారగుట చేత వారికి శిక్షలు చాల కున్నదనియు, అట్టివారి కుటుంబాలకు కష్టముగా నున్నవనియు పరికరిశిక్షలు వేసే, తిరిగి యింటికి వచ్చినాక యింటిరాబడి ఒత్తిడి ఎక్కువై తిరిగి నేరాలు చేయకుండా వుంటానియు రుదరుఫర్డుగారు చెప్పిరి. ఉక్కు కంట్రోలు తొలగిపోయిన తరువాత ఎగ్మూరు లాకపు చిన్న సబు జెయిలుగా మార్చబడ గలదనిరి. 10 తేదవరకు అందలి ఖైదీల సంఖ్య ఎక్కువగానుండి కష్టముగానే వుంటుందనియు చెప్పిరి.

మోనాహెంసుమను పతిగారు వందనము గావించుటతో సభ ముగించబడెను.

రాజకీయ ఖైదీల విడుదలకింకను
ప్రభుత్వాలోచన

ఆంధ్రపత్రిక

శ్రీ గనోక్వెల్ అన్నిచోట్ల దొరకును
అన్నిసెగలను అద్భుతముగ తగ్గించును.
ఈశ్వర ఫార్మసీ, పి.బి.127. మద్రాసు.

ప్రభుత్వమువారింకను జాగ్రత్తగా ఆలోచించవలసి యున్నదట!

రాజకీయఖైదీలవిడుదలగూర్చి భారతప్రభుత్వవైఖరి

అసెంబ్లీలో హోంమెంబరు ప్రకటన

జోషీగారి తీర్మానోపపాదన

న్యూఢిల్లీ, నవంబరు 18:—

నేడు ఉదయం అసెంబ్లీలో యస్. యం. జోషిగారు రాజకీయ ఖైదీల విడుదలను గురించి ఉపపాదించిన తీర్మానమునకు ప్రత్యుత్తర మిచ్చుచు హోంమెంబరు సర్ రెజినాల్డు మాక్సువెలుగారు యిట్లు చెప్పిరి:

"భారతప్రభుత్వము ప్రస్తుతము యీ విషయమున యేపద్ధతిని అనలంబించవలెనో యిదమిత్థమని తమ పక్షమునగాని, రాష్ట్రముల పక్షమునగాని చెప్పగల స్థితిలో లేదు. ఈ విషయమంతనుగూర్చి యింకను జాగ్రత్తగ ఆలోచింపవలసియున్నది."

రాష్ట్రప్రభుత్వబాధ్యత

హోంమెంబరుగారింకను ఇట్లు చెప్పిరి:-

"ఈ తీర్మానమునం దుపపాదించిన యంశము ముఖ్యముగా రాష్ట్రీయ ప్రభుత్వములకు సంబంధించినదై ఉన్నది. తీర్మానమునందే రాష్ట్రీయ ప్రభుత్వముల అంగీకారముతో యీప్రభుత్వము చర్చదీసుకోవలెనన్నందువల్ల ఆ అంశము నంగీకరించినట్లు స్పష్టమగుచున్నది. అన్నిరాష్ట్రములలోను పరిస్థితు లొకటిగాలేవు. ఆమాట అటుండగా యీ తీర్మానమునందు ప్రతిపాదించిన సర్వసాధారణాంగీకారము యేర్పడ వలెనన్న వివిధ రాష్ట్రములందుగల భిన్నభావములను గురించి యోచింపవలసి యున్నది. అట్టి అంగీకారము సమకూరే యెడల అందుకు కొంతకాలము పట్టును.

ఈ పరిస్థితులలో ప్రభుత్వమువారు యీ చర్చ ఫలితముగ వెంటనే యీ సమాలోచనల ఫలిత మెట్లుండునో యూహించుటకుగాని, యీసమయమున తాముగాని రాష్ట్రములుగాని ఒకపద్ధతి నిదమిత్థ మని యనుసరించునని గాని చెప్పుటకు వీలులేదు. ఈ విషయమునంతను యింకను జాగ్రత్తగ పరిశీలింపవలసియున్నది. ఈ పరిశీలన అవసరకాలయాపన లేపుండ జరుగ ననియు, సానుభూతి భావముతో జరుపబడు ననియు మాత్రము ప్రభుత్వపక్షమున నేను సభవారికి రూఢిగా చెప్పగలను. ఈహామీమీద జోషీగారు తమ తీర్మానమును చర్చించి ఓటుకు పెట్ట నవసరమని తలంచరనియే నేను నమ్మెదను."

శిక్షితుల సంఖ్యావివరణ

హోంమెంబరుగారు దమయుపన్యాసమున ముందిట్లు చెప్పిరి:—

"శత్రువొందిన వారి విషయమునగాని డిటెయను చేయబడిన వారివిషయమునగాని కేంద్రప్రభుత్వము యీతీర్మానమును తమ అధీనమునన్నున్న ఛీఫుకమిషనరు రాష్ట్రములందు మాత్రము ఆచరలో పెట్టగలరు. అచట నుండువారు బహుకొద్దిమందే. ఇండియా డిఫెన్సు చట్టమునిబంధనల నాచరణములో పెట్టుట యందుగాని, న్యాయశిక్షణచర్యలను దీసుకొనుటలోగాని భాగ్యతాయుత భారతప్రభుత్వము దేయని తలంచుట పొరబాటు ఇండియా డిఫెన్సుచట్టముతో ఇండియా ప్రభుత్వ నిర్మాణముగాని, కేంద్రరాష్ట్రీయ ప్రభుత్వముల అధికారవిభజన సూత్రములుగాని యేమాత్రమును మారలేదు. రాష్ట్రీయాంశములందు కేంద్రప్రభుత్వము శాసనము జేసెను న్యాయసమ్మతముగ అధికారములను నిర్ణయించిన పిదప రాష్ట్రములదే అధికారము. అందు మార్పుండదు. అంతట హోంమెంబరుగారు తీర్మానము క్రిందికివచ్చు వారి సంఖ్యను గురించి వివరించిరి. అక్టోబరు 1 కి శిక్ష పొందిన జెయిలులో రాజకీయ తదితర నేరముల క్రింద 7216 మంది ఇం. డి. చట్టం 26 నిబంధనక్రింద 1759 మంది డిటెన్షనులో నుంచబడిరి. రెండు సంవత్సరముల యుద్ధము జరుగగా 40 కోట్లమంది గల దేశములో ప్రభుత్వముతో శీకిథిలించినవారి సంఖ్యయిది యేమాత్రము యెక్కువ కాదని సభ వారంగీకరించెదరనే నమ్మెదను. ఈ తీర్మానమైనను పైదెల్పిన సంఖ్యలలో కొద్దిమందికే వర్తించును. ఇందులో శాసనోల్లంఘనంక్రింద శిక్షపొందినవారు 6148 మందే యుండిరి. ఇతరకారణాలచేత శిక్షింపబడ్డవారు 1300 మందికలరు. ఇంకను 950 మంది డిటెయిను చేయబడిరి. 366 మంది రాజకీయ కారణాలచేత కదలకుండా నిరోధింపబడిరి. ఇందులో ఈ తీర్మానాన్ని పూర్తిగా అంగీకరిస్తే కేంద్ర ప్రభుత్వము 2 వందలమందిని మాత్రం విడుదల చేయగల్గును.

వాక్స్వాతంత్ర్యము

హోంమెంబరు గారింకను యిట్లు చెప్పిరి:-

ఏవో కొన్ని అభిప్రాయాలను గల్గియున్నంత మాత్రాన యెవ్వరిని యెప్పుడును శిక్షించిగాని నిరోధించిగాని యుండలేదు. దానికి మించి ఏదో జరిగినందువల్లనే చర్యదీసుకొనబడెను. వాక్స్వాతంత్ర్యము శాంతి సమయములందుకన్న యుద్ధసమయములందు తగ్గియుండు టవసరము. దేశరక్షణార్థము వ్యక్తివాక్స్వాతంత్ర్యమును ప్రభుత్వమే నియమించు హక్కుకల్గియుండును. ఈసిద్ధాంతము ఒక్కవాక్స్వాతంత్ర్యమునకే గాక ఇతరవిషయములకునువర్తించును. చర్చిలుగారు యుద్ధసమయమున స్వాతంత్ర్యమెటుల తగ్గింపబడునో చెప్పిన యంశము లందరును యెరిగినదే. యుద్ధ సమయములో వ్యక్తిస్వాతంత్ర్యమును తప్పనిసరిగా యిచ్చుటకు లేకపోయినను తగ్గింపకతప్పదు.

హోంమెంబరుగారంతట కమ్యూనిస్టుపత్రముల భాగములను జదువ మొదలిడిరి. అందు కమ్యూనిస్టులు యుద్ధ మెప్పుడు వచ్చునాయని కనిపెట్టుకొని ఉన్నట్లును, సమ్మెదారులను సమ్మెచేయ ప్రోత్సహించినట్లును, యుద్ధములో చేరవద్దని ప్రోత్సహించినట్లును, యుద్ధప్రయత్నముల సహకారము చేయవద్దన్నట్లును సామ్రాజ్యతత్వముతో గూడిన యుద్ధమునకు తోడ్పాటుండరాదనియు గలదు.

ఒకరు:—ఈ ప్రకటనలు అందరకు అందుబాటులో నుండునా?

ఉ:—ఇవన్నీ ఆకాశరామన్న ప్రకటనలు. పేరులేదు. కమ్యూనిస్టులపారిశ్రామిక విభేదము పరిష్కరించుటకు గాక వాటిని పురికొల్పుటయే వారి యుద్దేశమని హోంమెంబరుగారనిరి. రష్యా మిత్రమండలితో జేరినపిదపగూడ కమ్యూనిస్టులధోరణి మారలేదు. ఇంపీరియలిస్టుప్రభుత్వమునుండి చైటపడుటకు జేయు యుద్ధములోనే భారతీయులు సహాయము చేయుదు రనుచుండిరి.

ఏమైనను అనుమానమున్న యెడల సుభాసుబోసు విషయములో ప్రకటించిన యంశములతో ప్రభుత్వమువారు ఈదేశమున ఫిఫ్తుకాలం ప్రచారము జగకుండ ప్రభుత్వము జాగ్రత్తపడవలసిన యవసరము కలదని తెలుసుకొనగలరు.

ఈ క్లిష్టకాలమున యే ప్రభుత్వముగాని యుద్ధ ప్రభుత్వముల నిరోధమును అక్రమ పరిస్థితులను ప్రోత్సహింపదు. రాష్ట్రీయప్రభుత్వములు తమ అధికారములను విచక్షణతో నుపయోగించెననియే నా నమ్మకము. కేంద్రప్రభుత్వములుగాని, రాష్ట్రీయప్రభుత్వములుగాని వ్యక్తిస్వాతంత్ర్యసిద్ధాంతమును యీ సభలో నున్నవారికన్న తక్కువ గౌరవముతో జూచెదరనుకొనవద్దు (పీ-పీ-అనుకేకలు) ఎవరినిగాని అవసరమైనదానికన్న యెక్కువ కాలము డిటెన్షనులో నుంచరు. ఈకేసులన్నింటిని మధ్య మధ్య పరిశీలించుటం అవసరము. రాష్ట్రీయప్రభుత్వముల విచక్షణకు కొంత వదలియవలెను. ప్రభుత్వమువారు ప్రతికేసు విషయములో నుయెందుకు డిటెన్షనులో ఉంచిరో తగిన కారణములున్నవో లేవో తప్పక విచారించుచుందురు.

మహాత్ముని ప్రకటన

అంతట హోంమెంబరు గాంధిమహాత్ముడు కోరిన వాక్స్వాతంత్ర్యమును గురించియు, అందుకు వైస్రాయి చెప్పిన ప్రత్యుత్తరమును గురించియు మాట్లాడుచు వాక్స్వాతంత్ర్యమీయకున్న శాసనోల్లంఘనము చేయునట్లు బెదరించుచుండగా ప్రభుత్వమువారు దానిని తీవ్రముగ ఆలోచింపవలసి యుండుననియు, కాంగ్రెసు యుద్ధప్రయత్నములకు అడ్డువచ్చేటట్టి స్వాతంత్ర్యము వచ్చువరకును ఆ ఉద్యమము అభివృద్ధి యగునట్లు ప్రభుత్వమువారు ఊరకుండజాలరనియు జెప్పిరి. ఉద్దేశములు రాజకీయములయినను యేమైనను దేశరక్షణకును, యుద్ధప్రయత్నములకుభంగములుగలుగచేయునపుడు, వాని స్వభావము ఆలోచనీయము.

ఈసేరములకు శిక్షించుటలో ప్రభుత్వమువారు కనిదీర్చుకొనుమార్గమున లేరని వారు గట్టిగా చెప్పిరి. తామును సరిగ్గా చు చున్న సిద్ధాంతమును మించిపోవుటలేదు. అంగుచేత నేనేడు యీ తీర్మానమును చర్చించుటకు దగిన వాతావరణ మేర్పడినది

రాష్ట్రములతో సంప్రతించి విడుదల విషయమై జాగ్రత్తగ నాలోచించెదమని హామీ ఇచ్చుచు హోంమెంబరుగారి రిట్లనిరి:—

"దేశమంతయును అస్వాభావికాంశములను విడనాడి యుద్ధమునందు సహాయముజేయవలెనని కోరుచున్నాను. ఎవరికివారు స్వతంత్రముగ నాలోచింపగలవారు ఈ దేశముపై శత్రువులు దండెత్తవలెనని కోరరు. ఏ ఉద్దేశముతోనైనను హిట్లరుకు సహాయము జేయు మార్గము ననుసరించువారియెడ సానుభూతి గల్గియుండజాలరు. యుద్ధరంగములందు పని జేయు భారతీయులు భారతదేశ ప్రఖ్యాతిని చాటుచున్నారు. వారే నిజముగా సహాయము చేయుచున్నారు. (హర్షము) వాక్స్వాతంత్ర్యమును గావలెనని ప్రభుత్వమును గోరుచున్నారు. ప్రజలకిపుడు గావలసినది స్వతంత్రాలోచన. (నవ్వు) దానిని స్వతంత్రముగ నుపయోగించవలెనని మాత్రము కోరుచున్నాను.

జోషీగారి తీర్మానోపసంహరణము

అసెంబ్లీ ముగింపు

న్యూఢిల్లీ, నవంబరు 18:—

సెంట్రలు అసెంబ్లీలో నేడు చర్చజరిగిన పిదప జోషీగారు తమ తీర్మానమునుపసంహరించుకొనిరి. హోంమెంబరుగారు కోరినట్లు ప్రభుత్వనిర్ణయమునకు కొంత వ్యవధియిచ్చుటయే కర్తవ్యమని వారు తలంచిరి. ప్రభుత్వమువారు సరియైన నిర్ణయమునకు వచ్చెదరని తలంచుచుంటి మనిరి.

అసెంబ్లీ సమావేశము యీసెషను అంతటితో ముగిసెను.

జోషీగారు

జోషీగారి తీర్మానమున నిట్లుగలదు—"రాష్ట్రీయ ప్రభుత్వముల అంగీకారముతో కారాగారములందు బంధింపబడిన ఖైదీలను వెంటనే యెట్టిమరతులుజేసికుండ విడుదలజేయుటకు దగిన ప్రయత్నము జేయవలెనని యీసభవారు భారత ప్రభుత్వమునకు సలహా నిచ్చుచున్నారు. కొందరు యుద్ధమునుగురించి వ్యతిరేకాభిప్రాయమును గల్గియున్నారనిగాని, అట్టివారిని ప్రకటించిరనిగాని నిరోధములు గల్పింపబడి డిటెన్షన్‌లోనుంచబడిరి. మరికొందరుపారిశ్రామికవివాదములందు పాల్గొనిరని నిర్బంధింపబడిరి. ఈ నిర్బంధము ఇండియా డిఫెన్సు చట్టముక్రిందగాని లేదా సామాన్య శాసనముక్రిందగాని విచారణలేక యీ విచారణానంతర మైనా జరిగియుండును. వారినందరను విడుదలచేయవలెను."

జోషీగారి రీతీర్మానము నుపపాదించుచు యిటుకు ప్రభుత్వమువారంగీకరించుట ముఖ్యమనియు దేశమునకు చాలమంచిదనియు జెప్పిరి. ఆయన తీర్మానమున విడుదల కాగోరినవారు మూడుతరగతులవారుండిరని చెప్పిరి. ఒకటి- రాజకీయఖైదీలు, రెండు- కమ్యూనిస్టులని, రెవల్యూషనరీలని అనుమానమున్నవారు, మూడు, కిసానుకార్మికోద్యమములందు పాల్గొన్నవారు. యుద్ధప్రతికూలముగ మాట్లాడి సత్యాగ్రహము చేసిన కాంగ్రెసువారిసంఖ్య నాలుగైదువే లుండవచ్చును.

విచారణలేకుండ నిర్బంధమున నుంచబడినవారి సంఖ్య 1300 పైగా ఉండవచ్చుననియు, రెండువేలమందికిపైగా నిరోధములు గల్పింపబడెననియు హోంమెంబరుగారు చెప్పిరి. కనుక ఈతీర్మానముక్రిందికి రాగలవారు చాలమంది యుందురు. ఈతీర్మానము నంగీకరింపవలెనని కోరుటకు కారణములను వారు వివరించుచు నిట్లు చెప్పిరి. మొదటి కారణము రాజకీయ ఖైదీలను విడుదలచేయుట ప్రధానముగా పౌరస్వాతంత్ర్యమును, న్యాయమును, ధర్మమును, మానవత్వమును ప్రకటించటానికి ముఖ్యం. రెండోది రాజకీయ పరిజ్ఞాన రక్షణానికిన్నీ యిది అవసరము.

సుభాషచంద్రబోసు జాడ

శత్రువులతో చేరినట్లు రేడియోవార్తలు

ఢిల్లీ, నవంబరు 17:—

సుభాషచంద్రబోసుగారు బ్రిటనుదొరతనంవారి శత్రువులతో చేరారన్న విషయమును ఇటలీ జపానురేడియోవార్తలుకూడా స్థిరపరిచాయని తెలిసింది.

బోసుగారు జర్మనీలో వున్నారనుట

"సుభాషచంద్రబోసుగారు జర్మనీలోనే వున్నారు. అని జర్మనీనుంచి ఇటలీకి రేడియోవార్త వచ్చింది. బోసుగారు రేడియోలో మాట్లాడవలెనని భారతీయులు అత్యధికంగా కోరుచున్నారు గనుక బోసుగారు రేడియోలో మాట్లాడుటకు జర్మనీవారు వెంటనే యేర్పాటు చేయవలెను." అని యీ నెల 12 వ తేదీని ఇటలీనుంచి హిందూస్థానీలో ఇండియాకు రేడియోవార్త పంపబడెను.

బోసుగారికి అభివందనతంతివార్త

"సుభాషచంద్రబోసుగారు ఇండియానుంచి బయలుదేరి సురక్షితంగా జర్మనీ చేరినందుకు సుభాషుగారిని అభినందిస్తూ జపానులోని ఇండియను ఇండిపెండెంటు లీగు అధ్యక్షుడు రాస్‌బెహారీబోసుగారు జర్మనీలోవున్న సుభాషుబోసుగారికి తంతివార్తను పంపారు. సుభాషుగారు 1941 జనవరిలో ఇండియానుంచి అదృశ్యుడైనాడు. బోసుగారిప్పుడు జర్మనీలో వున్నారు. భారతదేశములో స్వపరిపాలనమును యేర్పరచే నిమిత్తం జర్మనీవారు ఇండియాకు సేనను పంపించడం విషయంలో సుభాసుబోసుగారికి హిట్లరుకు ఒడంబడిక కూడా జరిగినట్లు యిప్పుడు తెలిసింది" అని యీనెల 12 వ తేదీనే జపాను నుంచికూడా హిందూస్థానీలో ఒక రేడియోవార్త ఇండియాకు పంపబడెను-అని ఢిల్లీలో తెలిసింది.

* * *

లండను, నవంబరు 16:—

"సుభాషచంద్రబోసుగారు ఫాసిస్టుగా మారి ఇండియానుంచి పారిపోయి జర్మనీ చేరారన్నవార్తవల్ల నాకు చాలాఆశ్చర్యం కలుగుతూవుంది. బోసుగారు వింతమనిషి, తప్పదారిని పడినవాడు, ఏవిషయంలోను శ్రద్ధగాపనిచేయడు, చాలాపోరిమికలవాడు. శత్రుపక్షంలో చేరినవారిని చాలా మందిని మనం చూసేవున్నాము గాని తల తిక్క భావాలు గలవారికి చివరకు మిక్కిలి సంతాపకరమైన స్థితి కలుగుతుందని నే నెరుగుదును గనుక యీ వార్త నిజ మనడానికి యింకా మంచిసాక్ష్యం లభించేవరకు నేను దీనిని నమ్మజాలను." అని కింగ్సులే మార్టిను గారు లండను డయిరీ అనే శీర్షికకింద వ్రాసిన లేఖ లండనులో న్యూ స్టేట్సుమను అండ్ నేషను పత్రికలో ప్రకటింపబడెను. మార్టినుగారు యిక్కడ భారత స్వపరిపాలనకోసం చాలా పట్టుదలతో పనిచేస్తున్నారు రాజకీయ ఖైదీల విడుదలకోసం మార్టిను గారిప్పుడు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. (యు. ప్రె.)

ఆఫ్రికా యుద్ధము

డర్బా విమానాశ్రయముపై ప్రచండమగుదాడి

కెయిరో, నవంబరు 18:—

మధ్యప్రాచ్య విమానశాఖవారి ప్రకటన మొకటి యిట్లున్నది:—

శనివారమురాత్రి బ్రిటిషు విమానములు డర్బా విమానాశ్రయముపై దాడిగావించెను, మంటలు, ప్రేలుళ్లు కనబడెను. పట్టణము నందలి లక్ష్యములపై గూడ బాంబులు వేయబడెను. బార్డియాలో ఆయుధసామగ్రి శాలలపై దాడి జరిగినందువలన మంటలు లేచెను.

ఆదివారమునాడు పట్టపగలు దక్షిణ ఆఫ్రికా విమానదళములోని విమానములు దక్షిణమునగా జాలా విమానాశ్రయముపై దాడిగావించెను. ఒక శత్రు విమానము తునలబడెను. మరియొకటి ఎసరబోవుచు క్రిందకూలెను. ఈ బ్రిటిషువిమానములు తరువాత క్రిందుగావెళ్లి డర్బాపై దాడులుగావించెను. భూమిమీద నుండిన 2 శత్రువిమానములు పాడుచేయబడెను.

డర్బాప్రాంతమున టిమ్మి విమానాశ్రయముపై గూడ దాడి జరిగెను. సరిహద్దు ప్రాంతమున మన విమానములు ఒక శత్రు విమానమును కూల్చెను. వాతావరణము బాగుగాలేకపోయినను మన విమానములు టిమ్మి విమానాశ్రయముపై మరల ఆదివారమురాత్రి దాడిగావించెను.

సిసిలీద్వీపఆగ్నేయమున గూడ శనివారం నాడు విమానదాడులుగావింపబడెను. నోటోయందలి ఒకగైలుపై సూటిగా బాంబు పడెను. ఈ యుద్ధకార్యములనుండి మన విమానములు మూడు తిరిగిరాలేదు.

బాపట్లతాలూకా రాజకీయ మహాసభ

శ్రీ మోతే నారాయణరావుగారి అధ్యక్షత

మహాత్మునియందు విశ్వాసప్రకటన

(స్వకీయవిలేఖరి)

బాపట్ల, నవంబరు 17:—

నిన్న నీపట్టణమున బాపట్ల తాలూకా రాజకీయమహాసభ శ్రీ మోతే నారాయణరావుగారి అధ్యక్షతను జరిగెను. శ్రీ కొండాలి ఆంజనేయులుగారు సభను ప్రారంభించిరి తాలూకాలోని గ్రామములనుండి ప్రతినిధులు సభకు విచ్చేసిరి. ఉదయమున శ్రీ మోతే నారాయణ రావుగారు పతాకోత్సవమును జరుపుచు దాని ప్రాముఖ్యమును గురించి ముచ్చటించిరి.

జిల్లా నిర్మాణ కార్యక్రమ కార్యదర్శి శ్రీ వేదాంతం వాసుదేవరావుగారు బాపట్ల తాలూకాలో నిర్మాణ కార్యక్రమ సంఘములను ప్రచారముకొరకు యేర్పాటుచేసిరి.

మధ్యాహ్నం 2-30 గంటలకు మహాసభ ప్రారంభమయ్యెను. ప్రార్థనానంతరము శ్రీ వేదాంతం వాసుదేవరావుగారు సభా స్వభావమును గురించి ముచ్చటించుచు ఆ విధులను సభవారి కెరుకపరచిరి.

శ్రీ కొండాలి ఆంజనేయులుగారు సభను ప్రారంభించుచు కాంగ్రెసు పదవీ స్వీకారముతో గ్రామసంపర్కము తగ్గెననియు, యిపుడు గ్రామములలో ప్రచారమున కవకాశము గల్గెననియు, యిపుడు మరల పదవీ స్వీకారముతో ప్రయోజన ముండదనియు జెప్పిరి.

అధ్యక్షులు శ్రీ మోతే నారాయణరావుగారుపన్యసించుచు గాంధిమహాత్ముడొక్కడే యేకైకనాయకు డనియు, లోకారాధ్యుడనియు, ఆయనకు తప్ప కాంగ్రెసు నడుపుశక్తి ఇంకొకరికి లేదనియు జెప్పిరి. పార్లమెంటరీ కార్యక్రమముకొరకు కొందరు కాంగ్రెసు నాయకులు సత్యమూర్తిప్రభృతులు ప్రాకులాడుట హాస్యాస్పద మనిరి. భారతదేశమునకు సంపూర్ణస్వరాజ్యము చేకూరువరకును కాంగ్రెసువారు పదవుల నపేక్షింపరాదని చెప్పిరి. అందరును నిర్మాణ కార్యక్రమము ననుసరింప గోరిరి.

పిమ్మట శ్రీ నేతి వెంకటాచలపతిరావు, యనమండ్ర వెంకటప్పయ్య మున్నగునాకు న్యాయసుల జేసిరి.

అంతట గాంధిమహాత్మునినాయకత్వమున విశ్వాసము ప్రకటించుచును ప్రజాసామాన్యమున కాంగ్రెసుకార్యక్రమమును ప్రచారము చేయవలెననియు, రాజకీయ ఖైదీలకు తరగతి భేదములేకుండా పుస్తకములను వ్రాతపరికరములను సరఫరాయి చేయవలె ననియు, దివోలీ యాదలి ఖైదీలను విడుదల చేయవలెననియు లేదా వారికి వసతులునుకల్పించవలెనని ప్రభుత్వమును గోరుచును, స్వాతంత్ర్యపోరాటము చేయుచున్న చైనారాష్ట్రములను అభినందించుచును మున్నగుతీర్మానముల జేసిరి. శ్రీ వేదాంతం వాసుదేవరావుగారి వందనములతో సభ ముగిసెను.

బహిరంగసభ

నిన్న గాంధిచౌకులో శ్రీ నేతి వేంకటాచలపతిగారి అధ్యక్షతను జరిగినబహిరంగసభలో శ్రీ మోతే నారాయణ రావుగారు, కొండాలి ఆంజనేయులుగారు, గొల్లపూడి సీతారామశాస్త్రిగారు నిర్మాణకార్యక్రమ రాజకీయ పరిస్థితులగూర్చి ముచ్చటించిరి.

శ్రీ పసుమర్తి వీరభద్రస్వామిగారు

విశాఖపట్నంలో ఇంకను చికిత్స పొందుచున్నారు

విశాఖపట్నం, నవంబర్ 17:—

శ్రీ పసుమర్తి వీరభద్రస్వామిగారు జైలు నుండి విడుదలయైన నిమ్మట గత నెల 8 వ తేదీన విజయనగరం చేరిరి. అంతకుపూర్వము చాలరోజులు మదరాసు జనరలు ఆస్పత్రి యందు చికిత్స పొందుతున్నను, వారివ్యాధి పూర్తిగ తగ్గలేదు. చెవిలో శబ్దమువలన నిద్ర పట్టకపోవుట భుజములో నొప్పివలన ఇంకను చాల బాధపడుచు విజయనగరమున చికిత్స చేయించిరి. కాని నెమ్మదిలేకపోవుటచే ఈ నెల 11 తేదీన విశాఖపట్నం వచ్చి, కింగ్ జార్జి ఆస్పత్రియందు చేరిరి. ఇచట ఇ. ఎన్. టి. స్పెషలిస్టు అగు డాక్టరు తిరుమలరావుగారు, డాక్టరు ఎం. వి. కృష్ణరావుగారు చికిత్సచేయుచు శ్రద్ధదీసుకొనుచున్నారు. ఇంకను నెలదినములపైగా చికిత్సపొందవలసి యుండునని వైద్యులు అభిప్రాయపడుచున్నారు. (ఒ. వి.)

సేవాగ్రామంలో

కాంగ్రెసునాయకుల సంభాషణలు

భారతకాంగ్రెసు సంఘసభను జరపవలెనని సత్యమూర్తిగారు కోరుట

వార్ధా, నవంబరు 17:—

"త్వరలోనే భారతకాంగ్రెసు సంఘసభను జరపవలెను" అని ఎస్. సత్యమూర్తిగారు గాంధిమహాత్మునకు వ్రాశారు. చాలామంది కాంగ్రెసువారినింకావదలలేదు. భారతకాంగ్రెసువారు కోరినమరతుల సారాంశమునుకూడా దొరతనంవారు ఆమోదించలేదు గనుక కాంగ్రెసు పద్ధతి నిమార్చవసరంలేదు. ప్రస్తుతం భారతకాంగ్రెసు సంఘసభను జరపడానికి కూడా వీలులేదు" అని యిక్కడినాయకులు అభిప్రాయపడుతున్నారు. దొరతనంవారు చేయదలచిన ప్రకటన అనుకూలంగావుంటే కాంగ్రెసుకు దొరతనానికి మళ్లీ రాయిబారాలు జరగడానికి వీలుకలుగవచ్చును" అని కొందరన్నారు.

రాష్ట్రాలలో కాంగ్రెసుమంత్రివర్గాలు

"కాంగ్రెసుపద్ధతిని మార్చవలెనని కోరేవారెన్ని ప్రయత్నాలుచేసినా కాంగ్రెసుతో గౌరవప్రదమైన సమాధానమును చేసుకోడానికి దొరతనంవారు కూడా అంగీకరిస్తే గాని అటువంటి సమాధానం జరగదని నాయకులు చెప్పారు.

కాంగ్రెసు పద్ధతిలో మార్పు కలుగవలెనుట

రాష్ట్రాలలో మళ్లీ కాంగ్రెసు మంత్రివర్గాల నేర్పరచడం గురించి మహాత్ముడు ప్రకాశంగారి నడిగాడు. ప్రస్తుతస్థితిలో రాష్ట్రాలలో కాంగ్రెసు మంత్రివర్గాల నేర్పరచవలెనని ఆంధ్రకాంగ్రెసునాయకులెవరూ కూడా కోరడంలేదు. ఈ విషయంలో ప్రకాశంగారు మహాత్మునితో యేకీభవించారు. మార్పు జరుగవలెనని కోరేవారు దాని ఆవశ్యకతను గురించి మహాత్మునకు నమ్మకమును కలిగించితే గాని కాంగ్రెసు పద్ధతిలో మార్పు కలగదు.

పట్టాభిగారు రాజగోపాలాచారిగారితో మాట్లాడుట

సి. రాజగోపాలాచారిగారు నిన్న సాయంకాలము వార్ధా వచ్చారు. డాక్టరు పట్టాభిగారు రాజగోపాలాచారిగారితో మాటలాడారు. భారత శాసనసభల కాంగ్రెసు పార్టీవారి అభిప్రాయములను మౌలానా ఆబులకలాంఆజాద్ గారు తనతో తెలిపిన సంగతులను, వుత్తరదేశ సంచారంలో తాను తెలుసుకొన్న విషయాలను రాజగోపాలాచారిగారు పట్టాభిగారితో చెప్పారు. రాజగోపాలాచారిగారు గాంధిమహాత్మునితో మాట్లాడేవరకు యేవిషయమును నిర్ధారణగా చెప్పడానికివీల్లేదు" అని పట్టాభిగారు విలేఖరులతో చెప్పారు. పట్టాభిగారింకా కొన్ని రోజులపాటు యిక్కడనే వుంటారు.

దేవాలిశిబిరంలో నిరాహారదీక్ష

దేవాలీ శిబిరంలో తక్కిన 46 మందిన్నీ యింకా నిరాహారదీక్షను వదలలేదు. తన భార్య శ్రీమతి ప్రభావతిగారి నిప్పుడు దేవాలీకి పంపవద్దని జయప్రకాశగారు మహాత్మునకు తంతివార్తను పంపినందున శ్రీమతి ప్రభావతిగారు సేవాగ్రామంనుంచి దేవాలీకి వెళ్ళడం మానుకున్నారు. "తాము కోరిన సౌకర్యాలను దొరతనంవారు చేయకపోవడంవల్లనే వీరందరూ నిరాహారదీక్షను పూనారు గాని రాజకీయములైన కారణాలవల్ల వీరు దీక్షను పూనలేదు. వీరికి ప్రాణపాయస్థితి కలిగేలోపునే దొరతనంవారు వీరి నందరిని వదలివేయవలెను. వారింకా వీరిని వదలక పోవడంవల్ల ప్రజలకు అధికమైన ఆందోళనం కలుగుతూవుంది" అని నాయకులు చెప్పారు

హాంకాంగులో కెనడా సైన్యములు

సకాలమున వచ్చెను

సింగపూరు రేడియోప్రకటన

సింగపూరు, నవంబరు 18:—

"చాల విషమస్థితి మేర్పడియున్నప్పుడు కెనడా సైనికులు హాంకాంగువచ్చిరి. మనమెప్పుడు ఆలస్యముచేయుదుమని విమర్శకులందరు కానిదూర ప్రాచ్యములోను మధ్య ప్రాచ్యములోను సకాలముననే మనసైనికులు వచ్చిదిరిరి" అని సింగపూరురేడియో నేడు ప్రకటించెను. మొదట ఆస్ట్రేలియనులు సింగపూరు వచ్చిరి. తరువాత బ్రిటిష్, ఇండియా సైన్యములు ఇరాకువచ్చెను. ఇప్పుడు కెనడావారు హాంకాంగువచ్చివేరిరి. ఇతరస్థలములలోని స్థితిగతులకును ఆసియాస్థితిగతులకును భేదముకలదు. సకాలమున యిచ్చటికి సైనికులువచ్చుచున్నారు అని రేడియో ప్రకటించెను.

బాల్టిమోర్, నవంబరు 18:—

పెసిఫిక్ సముద్రములో బ్రిటిషువారిచే నడుపబడుచున్న యంగోస్లావియా ఓడపై దాడిగావింపబడెను. ఇక్కడినుండి చిల్లీకి పోవుచున్నప్పుడు దక్షిణ అమెరికా తీరమున ఈ సంఘటన తటస్థించెనని అమెరికా వెళ్లుచున్న గ్రీసునౌక అత్యవసరమగు వార్త పంపెను. దాడి చేసినది బహుశః ఆక్షరాజ్యముల జలాంతర్గామియై యుండును. ఈ కారణముచేత పెనామాకెనాలు ప్రాంతములో కాపలాకాయవలసినదని అమెరికా నౌకాశాఖవారు తమ యుద్ధనావలకు ఉత్తరువు గావించిరి. ఈ ప్రాంతములో శత్రువావ యున్నయెడల అది త్వరలో పట్టివేయబడునని ఆప్రాంతపు నౌకాశాఖాధికారి చెప్పెను.

రాజేంద్రప్రసాదుగారికి మళ్లీ ఉబ్బసం కలుగుట

ప్రతిసంవత్సరం నవంబరు డిశంబరునెలలలో డాక్టరు రాజేంద్రప్రసాదుగారికి ఉబ్బసం అనగా దగ్గూ వగరుపు కలుగుతూవుంటుందనిన్నీ, కొద్దిగా దగ్గవచ్చింది. విశ్రాంతి పుచ్చుకోవలెనని డాక్టరులు చెప్పారు. వార్ధాలో కాలమాన స్థితి రాజేంద్రప్రసాదుగారికి అనుకూలంగానే వుంటుంది కనుక డిశంబరు నెలాఖరువరకు వారు వార్ధాలో వుంటారు.

నెల్లూరులో హిందూ ముస్లిము కొట్లాటలు

నెల్లూరులో జరిగిన కొట్లాటలలో నష్టపడినవారి పట్ల నేను సానుభూతిని చూపుతున్నాను. దరిమిలాను అక్కడ స్థితిగతులు యేలాగవున్నదీ నాకు తెలియలేదు. నేను ఔజవాడ వెళ్లినతరువాత తగిన యేర్పాటులను చేస్తాను.- అని పట్టాభిగారన్నారు.

శాసనసభలకు వెళ్లుటకు కొంతమంది కనుమతినిచ్చుట

ఆసాము అసెంబ్లీ కాంగ్రెసుపార్టీవారు అసెంబ్లీ సభల కన్నిటికి వెళ్లుటకు అనుమతి యియ్యబడెను. ప్రజలాలు బయానీగా కొకనాడు భారత స్టేటుకౌన్సిలు సభకు వెళ్లడానికి అనుమతి యియ్యబడెను.

భారత అసెంబ్లీలో ఆనీగారి స్థానానికి యెన్నికలు

భారత అసెంబ్లిలో ఆనీగారి స్థానానికి మధ్య రాష్ట్రాల కాంగ్రెసువారు వామనరావుగారిని నిలిపిరి. బేరారువోటరులు వీరినే యెన్నుకోవాలని రాష్ట్రీయకాంగ్రెసునాయకులు ప్రచారంచేస్తున్నారు. భారతకాంగ్రెసు ప్రధానకార్యదర్శి ఆచార్య కృపాలనీ గారుకూడా యీ ప్రచారంనిమిత్తం ఇప్పుడు బేరారులో వున్నారు. నిన్నను ఓటములలో జరిగిన బహిరంగసభలలో వీనినిగురించి పండిత ఝుక్లా పండిత మిశ్రాగార్లు ప్రచారం చేశారు. రేపే, వోటింగురోజు. వామనరావుగారికి పోటీగానిలిచిన పట్వర్ధనుగారు అభ్యర్థిత్వమును వదలుకొంటారనిన్నీ వామనరావుగారే ఎన్నుకోబడతారనిన్నీ తెలిసింది. (ప్ర. వి.)

గర్భిణి

గర్భవతులకు డాక్టర్లు "గర్భిణి" మాత్రమే నిర్ణయింతురు. ఏలననగా, గర్భధారణ కాలములో సహజముగా కలుగు బాధలన్నిటి బారినుండి గర్భవతులను కాపాడు టానిక్ యిదియొక్కటే నని వారికి తెలియును.

కెమిస్టులందరివద్దను దొరకును.

THE GARBHANI LABORATORIES, Perambur—Madras.

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press. 6 & 7 Thambu Chet